మన సమగ్ర ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 12.07.2026 | సంపుటి : 01 | సంచిక : 189 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 12.07.2026 | Volume : 01 | Issue : 189 | Pages : 12 | Cost : 2/- |



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి ఛానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా

విలేఖరులు కావలెను

(కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత)

Ph: 9440032006


## సెమీకండక్టర్ రంగంలో మరో కీలక ముందడుగు

**హైదరాబాద్‌లో తొలి సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ హబ్**

**టీ-వర్క్స్‌లో హబ్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు**




**హైదరాబాద్,జూలై 11 :** సెమీకండక్టర్ రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి సీఎంపీ కెమికల్ మెకానికల్ పాలిషింగ్ ప్యాడ్ టెక్నాలజీ హబ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. టీ–వర్క్స్‌లో ఏర్పాటు చేసిన ఈ హబ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు శనివారం

మిగతా2లో...

# కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడం కుదరదు

- మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచాలని ఎన్‌డిఎస్‌ఎ ఆదేశాలు
- గేట్లు మూస్తేనే నీరు ఎత్తి పోయడానికి అవకాశం
- గేట్లు మూస్తే ప్రాజెక్ట్ కొట్టుకు పోతుందని హెచ్చరిక
- ప్రజలను తప్పదోవ పట్టించేలా ఈటెల వ్యాఖ్యలు
- బిఆర్ఎస్ నేతల సూచనలతోనే మాట మార్చిన ఈటెల
- జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి అనుమతి తెస్తే అభ్యంతరం లేదు
- ఈటెల, బిఆర్ఎస్ నేతలకే నిర్వహణ బాధ్యత అప్పగిస్తా
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ



2లో



## వియత్నాంలో ఘోర ప్రమాదం

**పర్యాటక బోటు బోల్తా పడి 19మంది జలసమాధి**

**పలువురు పరిస్థితి విషమం..ఆస్పత్రిలో చికిత్స**

**విహార యాత్రకు వెళ్లిన తెలుగువాలో పలువురు మృతి**

**మృతుల్లో కడప, మచిలీపట్నంలకు చెందిన వారు**

**రంగంలోకి దిగిన భారత ఎంబసీ..హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు**

**హనోయ్,జూలై 11 :** వియత్నాంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఫు క్వాక్ ద్వీపం సమీపంలో భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు

మిగతా2లో...

## పోక్సో కేసు పెట్టారని ఆరుగురి దారుణ హత్య



**హైదరాబాద్,జూలై 11 :** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో శనివారం తెల్లవారుజామున దారుణం జరిగింది. మండల కేంద్రంలోని దైవాలగూడ గ్రామంలో రాజ్‌కుమార్ (28)

మిగతా2లో...

## ప్రముఖ సింగర్ జానకి కన్నుమూత



**హైదరాబాద్,జూలై 11 :** ప్రముఖ సింగర్ ఎస్. జానకి శనివారం కన్నుమూశారు. మైసురులోని తన నివాసంలో ఆమెకు కార్డియక్ అరెస్ట్ జరగడంతో ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె తుదిశ్వాస

మిగతా2లో...

## భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

**ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతమవుతుంది**

**ప్రవాస భారతీయులు కృషి ఇందుకు ప్రధాన కారణం**

**న్యూజిలాండ్ పర్యటనలో ప్రవాస భారతీయులతో మోడీ**



2లో

## బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా తెలంగాణ

- హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ కారిడార్
- దేశంలో 7 బుల్లెట్ ట్రైన్లకు మూడు తెలంగాణకే
- దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ
- ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తి
- వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర అంశంపై అశ్వినీ వైష్ణవ్




**హైదరాబాద్,జూలై 11 :** తెలంగాణకు రైల్వే బడ్జెట్‌ను కేంద్రం భారీగా పెంచిందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోందని అన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో వికసిత్ భారత్–2047.. సాంకేతికత పాత్ర' అనే అంశం నిర్వహించిన సదస్సులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు రానున్నాయని తెలిపారు. యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి ఇచ్చిన రైల్వే బడ్జెట్ రూ.880 కోట్లు మాత్రమే.. మోదీ సర్కార్ కేవలం తెలంగాణకే రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు చేపట్టామని వివరించారు. ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తయ్యిందని అశ్వినీ

మిగతా2లో...

## కాలం తెచ్చిన కారుకు కాదు... కాంగ్రెస్ కరువు

**- గోదావరిలో నీళ్లు ఉన్నా ఉపయోగించుకోని దరిద్రం**

**- కావాలనే నీటిని వృధాగా వదులుతున్నారు**

**- మీడియా సమావేశంలో మరోమారు కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్,జూలై 11 :** ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 2022 వరదల ఫోటోలు చూపి కన్నెపల్లి మునిగిందని అడ్డమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒకవైపు నీళు లేక రైతులు ఏడుస్తుంటే.. రేవంత్ రెడ్డి ఏమో మా మీద కోపంతో నీళ్లు ఉన్నా కూడా ఇవ్వడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఎక్కడా నీళ్లు లేకపోయినా కన్నెపల్లిలో మాత్రం నీళ్లు ఉన్నాయని.. మేడిగడ్డను ముట్టకుండా కన్నెపల్లి నుండి అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి, మిడ్ మానేరు అన్ని జలాశయాలు నింపొచ్చునని కేటీఆర్ వివరించారు. రిటైర్డ్ ఇంజనీర్ల నివేదిక చూసి అయినా సోయి తెచ్చుకో రేవంత్ రెడ్డి అని కేటీఆర్ హితవు పలికారు. మేడిగడ్డ గేట్లు మూసివేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీళ్లు లిఫ్ట్ చేయవచ్చు అని రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసింది. కన్నెపల్లి వద్ద ప్రస్తుతం 96.79 మీటర్ల నీళ్లు ప్రవహిస్తున్నాయి, కానీ 94 మీటర్లకే పంపులు

మిగతా2లో...



## సిఎం రేవంత్‌తో ఎమిరేట్స్ ప్రతినిధుల భేటీ

**విమాన సర్వీసులను పెంచాలని కోరిన సిఎం**

**హైదరాబాద్,జూలై 11 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎమిరైట్స్ వైమానిక సంస్థ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సార్ధన్ శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎంతో చర్చించారు. ఎమిరైట్స్ వైమానిక సంస్థ 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సీఎంను మర్యాదపూర్వకంగా ఎమిరైట్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కలిశారు. హైదరాబాద్‌లో ఎమిరైట్స్‌ఎ–38 సర్వీసులను ప్రారంభించేందుకు ఈ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సుముఖత వ్యక్తం చేశారు. ఎమిరైట్స్ విమాన సర్వీసులను మరిన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. తెలంగాణలో మరో రెండు కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు కాబోతున్న నేపథ్యంలో అక్కడ కూడా ఎమిరైట్స్ ఆపరేషన్స్

మిగతా2లో...

## కావాలనే కన్నెపల్లి పంపులు తెరవడం లేదు

**- మరోమారు ప్రభుత్వంపై హరీష్ రావు ఆరోపణలు**



**హైదరాబాద్,జూలై 11 :** ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నది కాలం తెచ్చిన కరువు కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కుటిల బుద్ధితో తెచ్చిన కరువు అని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. గోదావరి నదిలో కావలసినన్ని నీళ్లు ఉన్నప్పటికీ, కేసీఆర్‌కు ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న ఈర్ష్యతో కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లను ప్రభుత్వం కావాలనే ఆన్ చేయడం లేదని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం

మిగతా2లో...

# వియత్నాంలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కసారిగా తీవ్రమైన అలలకు బోల్తా పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 19 మంది తెలుగు పర్యాటకులు జలసమాధి అయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన సహాయ బృందాలు రక్షణ చర్యలు చేపట్టారు. స్థానిక అధికారులతో కలిసి నేవీ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఇందులో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమాన ప్రకారం ఉదయం 11: 30 గంటలకు బోటు ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. ఓ మొబైల్ కంపెనీ తరపున డీలర్స్ టూరిస్ట్లుగా వెళ్లారు. ఏపీ నుంచి 30, తెలంగాణ నుంచి 45 మంది వెళ్లారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ కూడా లైఫ్ జాకెట్లు వేసుకోలేదని తెలుస్తోంది. ఇక మృతుల వివరాల కోసం అధికారులు హెల్ప్లైన్లు ఏర్పాటు చేశారు. బాధిత కుటుంబాలు కంట్రోల్ రూమ్లను సంప్రదించవచ్చని, ఎలాంటి సహాయానికైనా, సందేహాలకైనా తాము అందుబాటులో ఉన్నామని భారత మిషన్ తెలిపింది. మొత్తం బోటులో 75 మంది భారతీయులు ఉండగా.. ఎక్కువగా తెలుగు రాష్ట్రాలకు చెందినవారు, తమిళనాడు వాసులు చనిపోయినట్లుగా తెలుస్తోంది. అయితే వారి పూర్తి వివరాలు, స్వస్థలాలు, కుటుంబ సభ్యుల సమాచారం సేకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. భారత రాయబార కార్యాలయం కూడా వియత్నాం అధికారులతో సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. బోటు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులా, సాంకేతిక లోపమా, లేక మరే ఇతర కారణమా అన్న కోణంలో అధికారులు విచారణ చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక దర్యాప్తు అనంతరం వెల్లడికానున్నాయి. ఈ విషాద ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తెలుగు రాష్ట్రాల్లోని బంధువులు, స్నేహితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం అధికారికంగా ధ్రువీకరించింది. ప్రస్తుతం స్థానిక అధికారులు ఘటనా స్థలంలో ముమ్మరంగా గాలింపు, సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన కచ్చితమైన వివరాలు, బోటులో మొత్తం ఎంతమంది పర్యాటకులు ఉన్నారు.. వారి ప్రస్తుత పరిస్థితి ఏమిటన్నది ఇంకా పూర్తిగా తెలియరాలేదు. ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం సామాజిక మాధ్యమం 'ఎక్స్ లో స్పందిస్తూ.. 'ఓ విషాదకరమైన ఘటనలో, కొన్ని గంటల క్రితం వియత్నాంలోని ఫు క్వాక్ ద్వీపం సమీపంలో పలువురు భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు బోల్తాపడింది. స్థానిక అధికారులు రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నాం' అని పేర్కొంది. ప్రమాదానికి గురైన పర్యాటకుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు, అవసరమైన సహాయం చేయడానికి భారత ప్రభుత్వం వియత్నాంలో కంట్రోల్ రూమ్లను ఏర్పాటుచేసింది. ప్రమాద సమయంలో బోటులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన సుమారు 18 మంది మరణించినట్లు సమాచారం. కృష్ణా జిల్లా మచిలీపట్నానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కిషోర్ కుటుంబం కూడా ఈ విహారయాత్రలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో కిషోర్ భార్య మరణించగా, అపస్మారక స్థితిలోకి వెళ్లిన కిషోర్ను స్థానిక ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. స్థానిక అధికారుల సహాయక చర్యలు పూర్తిగా ముగిసిన అనంతరం ఈ వివరాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కడప జిల్లాకు చెందిన డిస్ట్రిబ్యూటర్ శ్రీధర్, మచిలీపట్నంకు చెందిన జయశ్రీ మరణించారు. కడపకు చెందిన మరో డిస్ట్రిబ్యూటర్ నయీం ఒడ్డున ఉండటంతో ప్రాణాలు దక్కించుకున్నారు. ట్రిప్లో భాగంగా వీరు మూడు పడవల్లో సముద్రంలో విహార యాత్రకు వెళ్లారు. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో హాన్ మే రుట్ నుంచి అన్థోయ్ పోర్టుకు ఒక స్పీడ్ బోట్ బయల్దేరింది. అందులో 32 మంది భారతీయులు, నలుగురు సిబ్బంది ఉన్నారు. ఈ పడవ తీరానికి 400 మీటర్ల దూరంలో ఉండగా.. సముద్రంలో ఒక్కసారిగా బోల్తా పడింది. దీంతో ప్రయాణికులు నీటిలో మునిగి పోయారు. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన సమీపంలోని ఇతర పర్యాటక బోట్ల నిర్వాహకులు.. అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే, బోటు పూర్తిగా తలకిందులు కావడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. అటు అలల ఉధృతి కూడా తీవ్రంగా ఉండటంతో టూరిస్టులను కాపాడటం కష్టంగా మారింది. వీరిలో కొందరిని రెస్క్యూ సిబ్బంది రక్షించి ఆసుపత్రికి తరలించారు. మరికొందరు గల్లంతవ్వగా వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడం కుదరదు

**హైదరాబాద్,జూలై 11 :** కాళేశ్వరం విషయంలో తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలని బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మాజీమంత్రి హరీశ్రావు సూచనల మేరకే ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఎంపీ ఈటల అవాస్తవాలు చెప్పారని ధ్వజమెత్తారు. ఎంపీ ఈటల అంటే తమకు గౌరవమేనని తెలిపారు. ఆ వ్యాఖ్యలతో ఈటల తన గౌరవం పోగొట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకే తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. శనివారం మీడి యాతో సీఎం రేవంత్రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిఆర్ఎస్ నేతలు, ఎంపి ఈటెల చేస్తున్న ప్రకటనలు దారుణమని అన్నారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కూడా మీడి యా సమావేశంలో పాల్గొన్నారు. ఎన్డిఎస్ఎ ఇచ్చిన నివేదిక, ఆదేశాల మేరకు తాము నడుచుకుంటు న్నామని స్పష్టం చేశారు. కేంద్రంలో పలుకుబడి ఉన్న బిజెపి ఎంపిగా ఈటెల రాజేందర్ జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి, ఎన్డిఎస్ఎ ఆధ్వర్యంలో కాళేశ్వరం నీటిని ఎత్తి పోస్తే తమకు అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. ఎన్డిఎస్ను కలసి నీటిని ఎత్తి పోసేందుకు అనుమతి తెస్తే అందుకు ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం ఉండబోదన్నారు. ఎన్డిఎస్ఎ ఆదేశాల మేరకు మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచామని అన్నారు. మేడిగడ్డ గేట్లు మూస్తేనే కన్నెపల్లి వద్ద పంపులు నడపడానికి వీలుంటుంద న్నారు. అలా కాకుండా పారుతున్న నీటని ఎత్తిపోయడం సాధ్యం కాదన్నారు. ఇకపోతే పట్టిసీమ కోసం నీటిని వదులుతున్నామని చేస్తున్న ఆరోపణలపైనా సిఎం మండిపడ్డారు. పోలవరం పూర్తి చేసుకునే వరకు పట్టిసీమను కట్టుకు న్న విషయం ఆనాటి మంత్రి హరీష్ రావుకు తెలియదా అన్నారు. కావాలనే బురదజల్లే ప్రయత్నాలు చేయడంపై మండిపడ్డారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నీటిని ఎత్తి ప ఓయడం కుదరదని సిఎం తేల్చారు. ఒకవేళ గేట్టు మూస్తే భద్రాచలం వరకు ముంపు తప్ప దని ఎన్డిఎస్ఎ తెలిపిందని అన్నారు. కేసీఆర్ హయా ంలో 2019 జూన్ 21వ తేదీన కాళేశ్వరం ప్రారంభిం చాక, కేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ లోపాలు బయటపడ్డాయని సీఎం రేవంత్రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన 11 నెలల్లోనే లోపాలు బయటపడ్డాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని.. 2020 మే 18వ తేదీన ఈఈ రమణారెడ్డి కేసీఆర్ ప్రభుత్వానికి లేఖ రాశారని ప్రస్తావించారు. లోపాలు సవరించాలని అప్ప ట్లోనే ఇంజినీర్లు సూచించారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యంతో లోపాలు పెరిగి పెద్దవై బ్యారేజ్ కుప్పకూలిందన్నారు. 2022 జులై 14వ తేదీన వరదలకు కన్నెపల్లి పంప్హౌస్ దెబ్బతిందని చెప్పారు. ఇప్పటికీ కన్నెపల్లి పంప్హౌస్ వినియోగంలోకి రాలేదని తెలిపారు. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని ప్రస్తావించారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఎన్డీఎస్ఏ కమిటీ ఏర్పాటు చేసిందని సీఎం రేవంత్రెడ్డి గుర్తుచేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నీటి నిల్వకు అనుకూలం కావని ఎన్డీఎస్ఏ తేల్చిచెప్పిందని అన్నారు. ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం, నిర్వహణ లోపాలపై.. గతంలోనే ఎన్డీఎస్ఏ కమిటీ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. ప్రాథమిక, తుది నివేదికల్లో ఎన్డీఎస్ఏ అదే విషయం చెప్పిందని అన్నారు. లోపాలు సవరిం చాలని నిపుణులు చెప్పినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. మొదట్లోనే స్పందించకపోవడంతో ఈ సమస్య పెద్దది అయిందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీశ్రావు తమ ప్రభుత్వంపై పదేపదే అబద్దాలు ప్రచారం చేస్తున్నారని సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పోక్సో కేసు పెట్టారని ఆరుగురి దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి)

అనే వ్యక్తి కక్షతో రగిలిపోతూ ఏకంగా ఆరుగురిని అతి కిరాతకంగా హత్య చేశాడు. ఒకేసారి ఆరుగురు వ్యక్తులు నెత్తుటి మడుగులో శవాలుగా మారిన ఈ ఉదంతం స్థానికంగా తీవ్ర సంచలనం రేకెత్తించింది.పోలీసుల కథనం ప్రకారం.. గతంలో ఒక బాలికను వేధించాడనే ఆరోపణలపై బాధితురాలు, ఆమె తల్లి మే 16న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రాజ్కుమార్పై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఇటీవల బెయిల్పై జైలు నుండి బయటకు వచ్చిన రాజ్కుమార్.. తనపై కేసు పెట్టారన్న కక్షను పెంచుకున్నాడు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున నిద్రపోతున్న బాధితులపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి ఊచకోత కోశాడు. ఈ దాడిలో ఫిర్యాదు చేసిన బాధిత బాలిక, ఆమె తల్లి, నానమ్మ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అంతటితో ఆగని నిందితుడు.. తన భార్య సరిత, మూడేళ్ల కుమార్తె, రెండేళ్ల కుమారుడిని కూడా అత్యంత అమానుషంగా కడతేర్చాడు. ఆరుగురిని చంపిన అనంతరం రాజ్కుమార్ స్వయంగా ఈ విషయాన్ని తన తల్లిదండ్రులకు చెప్పాడు. కొడుకు చేసిన ఘాతుకాన్ని విని నిర్ఘాంతపోయిన తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అయితే, భార్యాపిల్లలను ఎందుకు హత్య చేశాడనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది.ఘటనా స్థలానికి చేరుకున్న సీపీ తరుణ్ జోషి, డీసీపీ యోగేష్ గౌతమ్ వివరాలు సేకరించారు. బాధిత బాలిక, బాలిక తల్లి, నానమ్మ, నిందితుడి భార్య సరిత, మూడేళ్ల కుమార్తె, రెండేళ్ల కుమారుడు హత్యకు గురైనట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కావాలనే కన్నెపల్లి పంపులు తెరవడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తిమ్మాయ్ పల్లి గ్రామంలో జరిగిన పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో హరీష్ రావు పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట జిల్లా పెద్దమ్మ తల్లి రేవంత్ రెడ్డికి సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుకున్నట్లు వెల్లడించారు. ఎంతటి కరవు వచ్చినా రైతాంగానికి నీరందించేలా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని, మోటార్లు ఆన్ చేస్తే రంగనాయక సాగర్ నిండి, సిద్దిపేట నియోజకవర్గంలోని దాదాపు 70 నుంచి 80 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు. కాళేశ్వరంతో ఒక్క ఎకరం కూడా పండలేదని వెల్లడించిన ముఖ్యమంత్రి తిమ్మాయిపల్లి గ్రామానికి వచ్చి ప్రజలతో మాట్లాడితే అర్ధమవుతుందని అన్నారు. తిమ్మాయిపల్లిలో తాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో ఎదురుచూసే పరిస్థితి ఉండేదని, కాళేశ్వరం జలాల రాకతో ఈ ప్రాంతం బంగారు పంటలతో కళకళలాడుతోందని సంతోషం వ్యక్తం చేశారు.ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు నర్మెట ఫ్యాక్టరీ ద్వారా అద్భుతమైన ఆదాయం లభిస్తోందని తెలిపారు.

# జానకమ్మ మరణం 'పాట'కు తీరని లోటు.. ఆమె గాత్రం అజరామరం..!



**హైదరాబాద్,జూలై 11 :** సంగీత దర్శకురాలు, అభిమానులంతా 'జానకమ్మ' అని ప్రేమతో పిలుచుకునే, సినీ నేపథ్య గాయని ఎస్.జానకి (శిష్ఠ శ్రీరామమూర్తి జానకి) మరణం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్ సంతాపం ప్రకటించారు. గాన కోకిలగా ప్రపంచవ్యాప్తంగా సంగీత ప్రియుల హృదయాలను గెలుచుకున్న జానకమ్మ గాత్రం అజరామరమని కేసీఆర్ అన్నారు.చిన్ననాటి నుండే సంగీతం, గానం పట్ల మక్కువతో సినీ నేపథ్యగాయనిగా తన ప్రస్థానాన్ని సాగించిన జానకమ్మ, 60 యేండ్ల సంగీత జీవితంలో దాదాపు 50 వేల పాటలు పాడి, భారత సంగీతవనంలో పాటల కుసుమాలను పూయించిన మహోన్నత గాయని అని కేసీఆర్ కొనియాడారు. సినీ నేపథ్యగాయనిగా, సంగీత దర్శకురాలిగా.. తెలుగు, తమిళ ,కన్నడ, మళయాళీ.. తదితర భారతీయ భాషల్లో పాటలు పాడుతూ సినీ సంగీత జగత్తుకు చేసిన కృషి దేశ సాంస్కృతిక రంగంలో జానకి సువర్ణాధ్యాయాన్ని లిఖించిందని కేసీఆర్ అన్నారు.

# ప్రముఖ సింగర్ జానకి కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

విడిచారు. అనారోగ్యం, వయోభారం కూడా ఆమె మృతికి కారణంగా తెలుస్తోంది. అన్ని భాషలలో కలిపి జానకి 48 వేలకు పైగా పాటలు పాడారు.

"నైటింగేల్ ఆఫ్ సౌత్ ఇండియా" అని ఆమెను పిలుస్తారు.

# భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

**ఆక్లాండ్,జూలై 11 :** భారత్-న్యూజిలాండ్ వాకా(బోటు) ఇప్పుడు నూతన ప్రయాణాన్ని ఆరంభిం చేందుకు సిద్ధంగా ఉందని, ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం కానుందని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రయాణం ముమ్ముందు మరింత విజయవంతమవుతుందనే పూర్తి నమ్మకం తనకుందన్న మోదీ.. అది తనవల్ల కాదని, అందుకు న్యూజిలాండ్లోని భారతీయులే కారణమన్నారు. న్యూజిలాండ్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండో రోజు పర్యటన కొనసాగింది. శనివారం ఆక్లాండ్లో ఆయన ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు స్నేహం, విశ్వాసం, విలువలు, బలమైన భవిష్యత్తు కోసం పరస్పర నిబద్ధతపై నిర్మితమయ్యా యని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు మోదీ. న్యూజిలాండ్ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగిన 'వాకా'ను గురించి ప్రస్తావిస్తూ.. 'అదో పడవ మాత్రమే కాదని, ఉమ్మడి ప్రయాణానికి చిహ్నం' అని పేర్కొన్నారు. ఆక్లాండ్ నుంచి వెల్లింగ్టన్ వరకు, క్రైస్ట్చర్చ్ నుంచి క్వీన్స్టౌన్ వరకు విస్తరించి ఉన్న భారతీయ సమాజమే ఈ స్వర్ణయుగ ప్రయాణానికి నిజమైన నావికులని కొనియాడారు. భారతీయుల ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించే అద్భుత దేశం న్యూజిలాండ్ అని అన్నారు. ఎయిర్ న్యూజిలాండ్ సీఈఓగా నిఖిల్ రవిశంకర్, గవర్నర్ జనరల్గా ఆనంద్ సత్యానంద్, క్రికెట్లో రచిన్ రవీంద్ర, ఇష్ సోధి, అజాజ్ పటేల్ వంటి భారత సంతతి వ్యక్తులు రాణించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. అలాగే ఆ దేశంలోని పలు ప్రాంతాలకు బాంబే హిల్స్, కోరమాండల్, కలకత్తా స్ట్రీట్, ఢిల్లీ క్రెసెంట్, అమృత్సర్ స్ట్రీట్ వంటి భారతీయ పేర్లుండటాన్ని ఇరు దేశాల మధ్య ఉన్న అనుబంధానికి సంకేతమని పేర్కొన్నారు. ఈ దేశంతో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తుచేసిన మోదీ.. రాజకీయాల్లోకి రాకముందే న్యూజిలాండ్ను సందర్శించే అవకాశం వచ్చిందని చెప్పారు. నాడు ఓ న్యూజిలాండ్ వాసి తనకు మఫ్లర్, టోపీ, గ్లౌజులు కానుకగా ఇచ్చిన విషయాన్ని స్మరించుకున్నారు. ఆ మఫ్లర్ను ఇప్పటికీ జాగ్రత్తగా భద్రపరుచుకున్నానని, అందులో న్యూజిలాండ్ దేశీయుల ప్రేమనూ అంతే ఆప్యాయంగా కాపాడుకుంటున్నట్టు చెప్పుకొచ్చారు.

# బుల్లెట్ ట్రైన్స్ హబ్గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

వైష్ణవ్ తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో 40 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు ఇచ్చామన్నారు. దేశంలో 7 బుల్లెట్ ట్రైన్స్ ప్రకటిస్తే.. అందులో తెలంగాణకు 3 దక్కాయని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కారణంగానే తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్స్ దక్కాయని వెల్లడించారు.ఇవి అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం 1 గంట 10 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి ముంబైకి 2 గంటల 20 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి చెన్నయ్కి రెండు గంటల్లో వెళ్లవచ్చని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ దేశంలో పెద్ద మార్పునకు శ్రీకారం చుట్టబోతోంది. కొంతమంది దీని క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రెడిట్ కేవలం నరేంద్ర మోదీకి మాత్రమే దక్కుతుందని అన్నారు. 'వికసిత్ భారత్-2047' లక్ష్య సాధనలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని అశ్విని వైష్ణవ్ అన్నారు.

# కాలం తెచ్చిన కారుకు కాదు...కాంగ్రెస్ కరువు

(మొదటి పేజీ తరువాయి)

ఆన్ చేయవచ్చు. మరో 100 రోజులు కన్నెపల్లి వద్ద ఇదే తరహా ప్రవాహం ఉంటుంది. 100 రోజుల్లో రోజుకి 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల లిఫ్ట్ చేస్తే, గోదావరి బేసిన్లో ఉన్న అన్ని రిజర్వాయర్లు నింపి సస్యశ్యామలం చేసే అవకాశం ఉందని ప్రభుత్వానికి రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. మా మీద కక్షతో రైతుల నోట్లో మట్టి కొట్టకు.. కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేసే కుట్రలో రైతులకు నీళ్లు ఇవ్వకుండా వాళ్లని ఆగం చేయకు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ కోరారు.గోదావరిలో కళ్ల ముందు లక్ష క్యూసెక్కుల నీళ్లు వరదలాగా కిందకి పోతుంటే అక్కడ ఎత్తిపోయడానికి నీళ్లు లేవు అన్నవాడు బుద్రతక్కువ వాడా..? లేదా రైతుల కోసం ఈ పని చేయమన్నోడు బుద్రతక్కువ వాడా..? అని కేటీఆర్ అన్నారు. కన్నెపల్లి వద్ద 93 మీటర్ల నుండే నీళు ఎత్తిపోసే అవకాశం ఉంటే.. రాజకీయ ద్వేషంతో కళ్లు మూసుకున్న రేవంత్ రెడ్డి బుద్రతక్కువ వాడివో కాదో చెప్పాలన్నారు. అలాగే మేడిగడ్డ వద్ద 97 మీటర్ల ఎత్తులో నీళ్లు పోతుంటే కళ్లు ఉండి చూడలేని నువ్వు బుద్రతక్కువ వాడివా.. లేదా వాస్తవాలు చూపించే మేము తెలివి లేనివాళ్లమో చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరం వల్ల మునిగే భద్రాచలాన్ని పట్టుకొని మేడిగడ్డ వల్ల మునిగి పోతుంది అంటున్న నీకు బుద్రలేదు.. అంటూ మండిపడ్డారు. రైతాంగం మొత్తం కన్నెపల్లి నుండి నీళ్లు ఇవ్వమంటే పట్టించుకోని వాడిని బుద్రతక్కువ వాడు అనాలా లుచ్చా అనాలా..? అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. గురువు కోసం నీళ్లు కిందకి వదులుతున్నావా..? అని రైతులు అడిగితే దానికి సమా ధానం చెప్పే దమ్ములేని దద్దమ్మఅనాలా,దరిద్రుడు అనాలా, ఏమనాలో చెప్పాలని కేటీఆర్ అడిగారు.

# సెమీకండక్టర్ రంగంలో మరో కీలక ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. జపాన్కు చెందిన తోహో కోకి సంస్థ సాంకేతిక సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రాన్ని దేశంలోని ప్రముఖ సెమీకండక్టర్ హబ్గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పుకొచ్చారు. జపాన్తో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ అత్యాధునిక సెమీకండక్టర్ టెక్నాలజీ అభివృద్ధికి ఈ హబ్ వేదికగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. చిప్ తయారీ పక్రియలో అత్యంత కీలకమైన సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ ఇకపై హైదరాబాద్లో అందుబాటులోకి రావడంతో దేశీయ సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతం లభించనుంది. ఈ హబ్ ద్వారా విద్యార్థులు, స్టార్టప్లు, పరిశోధకులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణతో పాటు పరిశోధన, ఉత్పత్తి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించనున్నారు. ఈ సందర్భంగా వచ్చే 18 నుంచి 24 నెలల్లో దేశీయంగా సీఎంపీ ప్యాడ్ల తయారీని ప్రారంభించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సెమీకండక్టర్ తయారీకి అవసరమైన కీలక సాంకేతికతలను తెలంగాణలోనే అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. పరిశోధన నుంచి నైపుణ్యాభివృద్ధి, ప్రోటోటైపింగ్, చిప్ తయారీ వరకు సమగ్ర సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ను నిర్మించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

# సిఎం రేవంత్తో ఎమిరేట్స్ ప్రతినిధుల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగించాలని సీఎం సూచించారు. విమాన సర్వీసులకు కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ యూనివర్సిటీలో క్రీడాకారులకు శిక్షణ అందించేందుకు స్పాన్సర్షిప్నకు ముందుకు రావాలని సీఎం కోరారు. ఈ విషయంపై ఎమిరైట్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సానుకూలంగా స్పందించారు.

# దశదిన కర్మ




**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి సతీమణి మంజుల దశదిన కర్మ చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో నేడు ఆదివారం రోజు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుచున్నాను.

మీ నారాయణ రెడ్డి చేగుంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు

# "ప్రజావాణి" వార్తకు స్పందన

- వీరాపూర్-రామాజీపేట రోడ్డుపై నిలిచిన నీరు తొలగింపు







**రాయికల్, జూలై 11(ప్రజావాణి):** రాయికల్ మండలంలోని వీరాపూర్ దొమ్మటివాడ నుండి రేణుక ఎల్లమ్మ దేవాలయం మీదుగా రామాజీపేట గ్రామానికి వెళ్లే రోడ్డుపై వర్షం నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం కలుగుతోందంటూ "ప్రజావాణి" దినపత్రికలో ప్రచురితమైన కథనానికి సర్పంచ్, గ్రామపంచాయతీ సిబ్బంది వెంటనే స్పందించారు. కథనం వెలువడిన వెంటనే గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. రోడ్డుపై నిలిచిన నీటిని తొలగించి వాహనాల రాకపోకలకు అనుకూలంగా మార్చారు. సమస్యను పరిష్కరించిన సర్పంచ్, గ్రామపంచాయతీ సిబ్బందికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని కాలనీవాసులు అభిప్రాయపడ్డారు.

# కోతుల బెడదకు వినూత్న పరిష్కారం

- పెద్దపులి వేషధారణతో భక్తులకు, ప్రసాదాలకు రక్షణ




**రాయికల్, జూలై 11(ప్రజావాణి):** రాయికల్ మండలంలోని భూపతిపూర్ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గత కొద్దిరోజులుగా కోతుల బెడదతో భక్తులు, ఆలయ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోతులు ప్రసాదాలను ఎత్తుకెళ్లడం, భక్తులను భయపెట్టడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా ఆలయ నిర్వాహకులు వినూత్నంగా పెద్దపులి వేషధారణతో కోతులను భయపెట్టే ప్రయత్నం చేశారు. ఆలూరు గ్రామానికి చెందిన లాల్వావులు పెద్ద రాజన్న గారు ఈ పెద్దపులి బొమ్మను ఆలయానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భగవత్ భక్తులు పాల్గొన్నారు. పెద్దపులి రూపం చూసిన కోతులు ఆలయ ప్రాంగణంలోకి రావడం తగ్గిందని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# నడిగడ్డలో శ్రీ వెంకటేశ్వర స్వామికి ఘనంగా శనివారం ప్రత్యేక పూజలు





**మన ప్రజావాణి సదుం: జూలై 11** అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుం మండలం నడిగడ్డ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి శనివారం నిర్వహించే విశేష సేవల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, సుందర అలంకరణ, అర్చనలు, నైవేద్యాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శానంగుల శంకర్--షర్మిల కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక సేవలు సమర్పించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి శనివారం స్వామివారికి విశేష అలంకరణ, అభిషేకాలు, నైవేద్యాలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో గ్రామ ప్రజలందరూ ఐక్యంగా పాల్గొని భక్తి భావంతో ఒక పండుగ వాతావరణంలో వేడుకలను జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు పొందారు.

# నవ చైతన్య యూత్ నూతన కార్యవర్గ ఎన్నిక







**రాయికల్, జూలై 11(ప్రజావాణి):** రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన నవ చైతన్య యూత్ నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం జరిగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా బొడ్డుపెల్లి జగన్, ఉపాధ్యక్షులుగా పిట్టల శ్రీనివాస్, కోశాధికారిగా గుండోజీ గంగాధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ గ్రామంలో సేవా కార్యక్రమాలలో ముందుండి సేవలు అందిస్తామని తెలిపారు. తమపై నమ్మకంతో నూతన బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ గెస్ట్ లెక్చరర్లకు న్యాయం ఎప్పుడు?



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 11, ప్రజావాణి:** తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభమైనా, గెస్ట్ లెక్చరర్ల కొనసాగింపు, నియామకాల విషయంలో మాత్రం అనిశ్చితి కొనసాగుతోంది. జూన్ నుంచే ద్వితీయ, తృతీయ సంవత్సరం తరగతులు ప్రారంభమై, ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు కూడా పూర్తయినప్పటికీ, గత విద్యా సంవత్సరంలో పనిచేసిన గెస్ట్ లెక్చరర్లను కొనసాగించే అంశంపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. దీనివల్ల విద్యార్థుల బోధన ఆలస్యమవడమే కాకుండా, అధ్యాపకులు కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో డాక్టరేట్, నెట్, సెట్, పీజీ వంటి ఉన్నత అర్హతలు కలిగిన సుమారు 1,940 మంది గెస్ట్ లెక్చరర్లు బోధనతో పాటు పరీక్షల నిర్వహణ, అడ్మిషన్ల ప్రచారం, ఎన్ఏఏసీ పనులు, ల్యాబ్ నిర్వహణ, అకాడమిక్ రికార్డులు, విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలు, వివిధ కమిటీల బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్నారు. రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా కళాశాల పని వేళల్లో విధులు నిర్వహిస్తున్నప్పటికీ, వారికి ఉద్యోగ భద్రత, ఆర్థిక భరోసా ఇప్పటికీ అందడం లేదు. గత 14 సంవత్సరాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో రెగ్యులర్ లెక్చరర్ల నియామకాలు లేకపోవడంతో గెస్ట్ లెక్చరర్ల సేవలు విద్యా వ్యవస్థకు అత్యంత కీలకంగా మారాయి. అయినప్పటికీ ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇచ్చి, త్రీ-మెన్ కమిటీ, డెమో పేరుతో మళ్లీ ఎంపిక ప్రక్రియ నిర్వహించడం అనవసర భారం. ఎన్నో సంవత్సరాలుగా సంతృప్తికరంగా సేవలందిస్తున్న అధ్యాపకులను నేరుగా పునరుద్ధరించడం విద్యార్థుల ప్రయోజనాలకు కూడా అనుకూలంగా ఉంటుంది. ప్రస్తుతం ఒక్కో పీరియడ్‌కు రూ.390 మాత్రమే చెల్లించబడుతుండగా, బోధన జరిగే రోజులకు మాత్రమే వేతనం లభిస్తోంది. పరీక్షలు, ప్రిపరేషన్ హాలిడేస్, దసరా, సంక్రాంతి, వేసవి సెలవులు వంటి కాలాల్లో ఎలాంటి వేతనం ఉండదు. ఫలితంగా ఏడాదిలో దాదాపు ఐదు నెలలు ఆదాయం లేకుండా గెస్ట్ లెక్చరర్లు కుటుంబ పోషణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అడ్మిషన్ల ప్రచారం కోసం అదనంగా పనిచేసినా ప్రత్యేక పారితోషికం లేకపోవడం కూడా బాధాకరం.

యూజీసీ--2018 మార్గదర్శకాలు, గత ప్రభుత్వం మరియు ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు నెలకు రూ.50,000 కన్సాలిడేటెడ్ వేతనం అమలు చేసి, మొత్తం అకాడమిక్ సంవత్సరానికి వేతనం చెల్లించాలని గెస్ట్ లెక్చరర్లు కోరుతున్నారు. "పాఠం చెప్పిన రోజుకే వేతనం" అనే విధానం విద్యారంగానికి తగినది కాదని వారు అభిప్రాయపడుతున్నారు. విద్యపై చేసే ఖర్చు వ్యయం కాదు, అది భవిష్యత్ తరాలపై పెట్టుబడి. అలాంటి విద్యా వ్యవస్థను నిలబెట్టే అధ్యాపకులకు కనీస ఉద్యోగ భద్రత, గౌరవప్రదమైన వేతనం కల్పించడం ప్రభుత్వ బాధ్యత. గెస్ట్ లెక్చరర్ల సమస్యలపై అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటికీ శాశ్వత పరిష్కారం కనిపించడం లేదు.

గెస్ట్ లెక్చరర్ల ప్రధాన డిమాండ్లు:

ప్రతి సంవత్సరం కొత్త నోటిఫికేషన్, త్రీ-మెన్ కమిటీ, డెమో విధానాన్ని రద్దు చేసి, అర్హత కలిగిన ప్రస్తుత గెస్ట్ లెక్చరర్లను నేరుగా రెన్యువల్ చేయాలి.

యూజీసీ నిబంధనలు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ప్రకారం నెలకు రూ.50,000 కన్సాలిడేటెడ్ వేతనం అమలు చేసి, మొత్తం అకాడమిక్ సంవత్సరానికి వేతనం చెల్లించాలి.

ఈ రెండు అంశాలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపితే, గెస్ట్ లెక్చరర్లు మరింత నిబద్ధతతో సేవలందించడంతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో నాణ్యమైన ఉన్నత విద్యను విద్యార్థులకు అందించేందుకు మరింత బలమైన పునాది ఏర్పడుతుంది.

# భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలి...!

- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి







**ఖమ్మం. బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై మంత్రి, శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, తిరస్కరణ లకు గల కారణాలను గుర్తించి పరిష్కరించా లని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందు కోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టినట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్లకు గడువిచ్చి, గడువులోగా చేరని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ సర్వేయర్లకు బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరిత గతిన జారీ చేయాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండవ విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్ లోపు పూర్తి చేయాలని, రెండవ విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి-2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో గుడిసెలను గుర్తించిన వాటిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతివిద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో భూ రీ-సర్వే చేపట్టామని, నాలుగు యంత్రాలను సీఎస్ఆర్ నిధుల ద్వారా కొనుగోలు చేశామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ ఎన్. శ్రీనివాస్, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

- వర్షాకాలంలో డెంగ్యూపై అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రపంచ జనాభా దినోత్సవం (11-07-2026) సందర్భంగా మరియు ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నేపథ్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు శనివారం ఖమ్మం పట్టణంలోని కొత్తూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, జనాభా నియంత్రణ, తల్లి-శిశు ఆరోగ్యం, సమతుల్య కుటుంబ వ్యవస్థ, బాలికల ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అర్హులైన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండాజోల్ మాత్రలు తీసుకోవాలని, దీనివల్ల నులిపురుగుల వల్ల కలిగే రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదలలో ఆటంకాలు వంటి సమస్యలను నివారించవచ్చని వివరించారు. వర్షాకాలం ప్రారంభమైనందున దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రత్యేక అప్రమత్తత అవసరమని తెలిపారు. ముఖ్యంగా డెంగ్యూ నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీటి నిల్వ పాత్రలను తరచూ శుభ్రపరచాలని, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, కూలర్లలో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే స్వీయ వైద్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాల వంటగదిని పరిశీలించి, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలు, వంట పాత్రల శుభ్రత, ఆహార నిల్వ విధానాలను తనిఖీ చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన, పోషకాహారం అందించేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా హెచ్‌పీవీ టీకా యొక్క ప్రాముఖ్యతను వివరించిన డాక్టర్ డి. రామారావు, అర్హులైన బాలికలు తప్పనిసరిగా హెచ్‌పీవీ టీకా తీసుకోవాలని, ఈ టీకా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా తమ కుమార్తెలకు టీకా వేయించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులను సబ్బుతో తరచుగా కడుక్కోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవరుచుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి, పి హెచ్ సి ఎం వి పాలెం నుంచి మరియు హెచ్ఈఓ బద్రు ఆశాలు పాల్గొన్నారు.

# అరుణోదయ సాంస్కృతిక ఉద్యమ నాయకుడు కామ్రేడ్ నాగన్నకు విప్లవ జోహార్లు !

పలాస ప్రజావాణి ప్రతినిధి : అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య,, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య,, రాయలసీమ కళా వేదిక,, కోయిలకుంట్ల తాలూకా యువ సమాఖ్య ఆధ్వర్యంలో,,, తెలంగాణ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు ,కామ్రేడ్ నాగన్న ఈనెల మూడో తారీఖున ఖమ్మంలో అనారోగ్యంతో మరణించడం జరిగినది. అందుకు శనివారము సంస్మరణ సభను కోయిల్కుంట్ల గాంధీ సెంటర్లోని జి వి కొండారెడ్డి గ్రంథాలయంలో నిర్వహించడం జరిగినది . ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి , అరుణోదయ కామ్రేడ్ నాగన్న కు విప్లవ జోహార్లు , ప్రజా కళలు వర్ధిల్లాలి , ఫాసిస్ట్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుదాం , అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వర్ధిల్లాలి , అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం అంటూ నినాదాలు చేయడం జరిగినది ..,. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల అరుణోదయ జిల్లా సెక్రటరీ అప్పపోగుచిన్న సుబ్బయ్య, సభ్యులు కాశీ పురం రాజు,, అలవకొండ రాజు,,, రాయలసీమ కళా వేదిక నాయకులు గుళ్ళదు



గంగన్న,, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య నాయకులు కరీం బాషా,, బాలయ్య,, యుసమాఖ్య నాయకులు సుబ్బా రెడ్డీ,, రాంపుయ్య,, కామ్రేడ్ జి. వి .కొండా రెడ్డీ స్మారక గ్రంథాలయం నిర్వాహకుడు జగన్,, వడ్డెర సంఘం నేత సుబ్బరాయుడు,, మరియూ మైనార్టీ నాయకులు మాసుశీ,,గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు...వక్తలు మాట్లాడుతూ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వ్యవస్థాపక సభ్యులుగా ఉంటూ గత 50 సంవత్సరాలుగా అరుణోదయ సాంస్కృతిక ఉద్యమం , విప్లవ ఉద్యమంలో కొనసాగుతూ పీడిత ప్రజల గొంతునై ప్రజల వానిని పాటల రూపంలో ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయడంలో ముందు వరుసలో ఉండేవారు. ఆయన ఎమర్జెన్సీ కాలంలో కూడా పార్టీలో పని చేయడం జరిగినది. ఆయన విప్లవ ఉద్యమంలో అనేక ఆటుపోట్లకు ఆర్థిక ఇబ్బందుల కు గురి అయిన ఎక్కడ రాజకీయంగా బలహీన పడకుండా రాజకీయ చైతన్యంతో పార్టీ సిద్ధాంతాన్ని ఆశయాలను మరణించేవరకు ఆచరించి కొనసాగడం జరిగినది . ఆయన మరణం అరుణోదయ సాంస్కృతిక ఉద్యమానికి , విప్లవ ఉద్యమానికి తీవ్ర నష్టం ఆయన ఆశయాలను మనం అందరం ముందుకు తీసుకెళ్లడం ద్వారానే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారము అవుతామని తెలపడం జరిగినది ..ఈ కార్యక్రమంలో స్థానిక అరుణోదయ సంస్కృతి సమాఖ్య కమిటీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు .

# యాదగిరిగుట్ట ట్రస్ట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

- పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 11 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) యాదగిరిగుట్ట ట్రస్ట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ట్రస్ట్ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో ట్రస్ట్ ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం తన మిత్రుడు యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులు మల్లయ్య ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# ఓటు హక్కు నమోదు, వివరాల సవరణకు ప్రజలు ముందుకు రావాలి: గౌడిచర్ల గ్రామ సర్పంచ్ జ్యోతి రవీందర్ గౌడ్

గౌడిచర్ల, జూలై 11: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (SIR-BLA)ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గౌడిచర్ల గ్రామ సర్పంచ్ జ్యోతి రవీందర్ గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యిందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు లేకపోయినా, పేరు లేదా ఇంటి చిరునామా, వయస్సు, కుటుంబ వివరాల్లో ఏవైనా పొరపాట్లు ఉన్నా వెంటనే సరిచేసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన SIR-BLAకార్యక్రమం ద్వారా ఓటర్లకు సంబంధించిన వివరాలను



సులభంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు గ్రామ ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులను సంప్రదించి తమ వివరాలను ధృవీకరించుకోవాలని సూచించారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రతి పౌరుని రాజ్యాంగబద్ధమైన హక్కు మాత్రమే కాకుండా బాధ్యత కూడా అని పేర్కొన్న ఆయన, ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే తమ వివరాలను సరిచేసుకోవాలని అన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబం ఓటరు జాబితాను పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు ఓటరు జాబితాలోని వివరాలను సక్రమంగా ఉంచడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని సర్పంచ్ జ్యోతి రవీందర్ గౌడ్ తెలిపారు.

## భారతి నగర్‌లో ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ల తనిఖీ.. ఓటు హక్కు పరిరక్షణకు ఎన్యూమరేషన్ పూర్తి చేయాలని సింధు ఆదర్శ్ రెడ్డి పిలుపు

భారతినగర్, జూలై 11(ప్రజావాణి): భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీ, మ్యాక్ సొసైటీ కాలనీల్లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు,బూత్ లెవల్ ఏజెంట్లు ఓటరు ఎన్యూమరేషన్ ఫారాలను నింపుతున్న తీరును పరిశీలించి, ప్రతి అర్హులైన ఓటరికి సరైన మార్గదర్శనం అందిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఫారాలను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు





అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత బీఎల్ఓకు అందించాలని, తద్వారా ఓటరు జాబితాలో తమ పేరు సక్రమంగా కొనసాగి ఓటు హక్కు పరిరక్షించబడుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని ఎన్నికల సంఘానికి సహకరించాలని ఆమె కోరారు.

# పలాస ఎమ్మెల్యే రెండేళ్ల పాలనపై మండిపడుతున్న న్యాయ వాది దువ్వాడ శ్రీధర్

పలాస ప్రజావాణి ప్రతినిధి :పలాస నియోజకవర్గం లో రెండేళ్ల పాలనలో పలాస ఎమ్మెల్యే సాధించిన అభివృద్ధి లేదని ,ప్రజలు సమస్యలు పరిష్కారం చేయడము. లో ఎమ్మెల్యే విఫల మయ్యారని ప్రముఖ న్యాయవాది దువ్వాడ శ్రీధర్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జంట పట్టణాల్లో అర్ధరాత్రి గ్రావెల్ అక్రమ రవాణా నేటికీ రెండేళ్లుగా కొనసాగుతూనే ఉంది. గ్రావెల్ అక్రమ రవాణాను చిత్రీకరిస్తున్న ఓ ఛానెల్ పలాస రిపోర్టర్ యవ్వారి తిరుమలపై దాడి జరిగిందనే ఆరోపణలు ప్రజాస్వామ్యాన్ని కలవరపెడుతున్నాయనీ పేర్కొన్నారు. పాత్రికేయులపై దాడులు మీడియా స్వేచ్ఛపై దాడితో సమానం. ముువ్వల నాగేష్ కుటుంబానికి 100 రోజుల్లో న్యాయం చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, సుమారు 760 రోజులు గడిచినా న్యాయం చేయలేకపోవడం.పై ఆయన మండి పడ్డారు. అలాగే జీడిపిక్కలు, జీడిపప్పుపై వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అమలు చేస్తున్న డబుల్ ఆన్‌లైన్ ఈ–ట్రాన్స్‌పోర్ట్ విధానం వల్ల పలాస జీడి పరిశ్రమ తీవ్ర నష్టాలను ఎదుర్కొంటోంది. పలాస జిల్లా ఏర్పాటుకు



వచ్చిన అవకాశాన్ని చివరి క్షణంలో కోల్పోయేలా చేశారనే ప్రజల ఆవేదన. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో ప్రతి సంవత్సరం 15% ఇంటి పన్ను పెరుగుదలతో ప్రజలపై అదనపు భారం మోపడం. మద్యం సిండికేట్‌ల కారణంగా గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు విస్తరించి, అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. పలాస నియోజకవర్గంలోని మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారనే ప్రజల ఫిర్యాదులు ఉన్నా, పలాస ఎమ్మెల్యే గారు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి వినియోగించాలి. అక్రమాలపై వస్తున్న ఆరోపణలు, పాత్రికేయుల భద్రతపై ఆందోళనలు, జీడి పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెరుగుతున్న పన్నుల భారం, నెరవేరని హామీలు---ఇవన్నీ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అంశాలు. తాను లేవనెత్తిన ఈ అంశాలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత పలాస ఎమ్మెల్యే గారిదేననిఅన్నారు.. రాజకీయ పరిణతి ఉంటే వ్యక్తిగత విమర్శలకు కాకుండా, అడిగిన ప్రశ్నలకు ప్రజల ముందుకు వచ్చి వాస్తవాలతో సమాధానం ఇవ్వాలను కోరారు. రాజకీయాలు శాశ్వతం కావు. కానీ ప్రజల విశ్వాసం, ప్రజా ప్రయోజనం, నిజం మాత్రం శాశ్వతమనీ అన్నారు ..

# వేములవాడ దగ్గర ఉంది! ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు...!



//వేములవాడ// జులై - 11 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిపారు. భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక అభిషేకం, అర్చనలు నిర్వహించారు స్వామివారికి ప్రీతిపాత్రమైన జోడీ కోడెల మొక్కు సమర్పించారు అన్నదాన కార్యక్రమం చేపట్టారు పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ “హిందూ జన సంరక్షకుడు, సనాతన ధర్మ పరిరక్షకుడు అయిన సంజయ్ అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి, రాష్ట్ర ప్రజలకు, పార్లమెంట్ పరిధి ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని” ఆకాంక్షించారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ సంజయ్ రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా బిజెపి ఎదుగుదలకు చేస్తున్న కృషిని కొనియాడారు. రాజేశ్వర, భీమేశ్వర స్వామి వారు సంజయ్ కి, వారి కుటుంబానికి ఆరోగ్యం, సంపదలు ఇచ్చి ప్రజా సేవ చేసే అవకాశం కల్పించాలని మొక్కుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర నాయకులు రేగుల రాజ్ కుమార్, జిల్లా నాయకులు రేగుల మల్లికార్జున్, కౌన్సిలర్లు కుమ్మరి శంకర్, కండ్లేపు ముత్యం, వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, మహిళా మోర్చ రాధిక, డాక్టర్ వెంకన్న, మాజీ ఎంపీపీ బండ మల్లేశం బిల్లా కృష్ణ తో పాటు పట్టణ కమిటీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలి

- తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.
- పాల్గొన్న మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి

మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 11 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) ఎన్యుమరేషన్ ఫారాలు పూరించడంలో ఓటర్లకు అవగాహన కల్పించడంతోపాటు ప్రత్యేక సమగ్ర సమరణ సర్ ప్రక్రియను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి పర్యవేక్షించారు. శనివారం మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ వార్డు కార్యాలయంలో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ బిఎల్ఓ లు ఫారాల పంపిణీ కార్యక్రమం సజావుగా జరుగుచున్నదా, ఓటర్లు నింపిన ఫారాలను తిరిగి తీసుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. ఫారాల ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫారాలను ఏ విధంగా డిజిటలైజ్ చేస్తున్నారని, డిజిటలైజేషన్ ప్రక్రియను ఆపరేటర్ల తో జాగ్రత్తగా చేయించాలన్నారు. బి ఎల్ వో లు ఓటర్ల నుండి తీసుకున్న ఫారాలను వెంటవెంటనే డిజిటలైజేషన్ చేయించాలని ఆదేశించారు. అదే ప్రాంతంలోని అపార్ట్మెంట్ల లో బిఎల్వోలు నిర్వహిస్తున్న ఫారాల అప్లోడింగ్, పూరించిన ఫారాలను తీసుకునే ప్రక్రియను సీఈవో పర్యవేక్షించారు. ఓటర్ల ఫారాలు పూరించడంలో వారికి అవగాహన కల్పిస్తూ అవసరమైన సహాయ సహకారాలను అందించాలని తెలిపారు. అందుబాటులో లేని









ఓటర్లను ఫోన్ల ద్వారా వివరాలు సేకరించి వారికి ఫారాలను అందించాలని ఆదేశించారు. బి ఎల్ వో లకు కేటాయించిన ప్రాంతాలలో అందుబాటులో లేని వారి వివరాలను సూపర్వైజర్లకు తెలియజేయాలని సూచించారు. 2002లో లేని వారి ఫారాలు ఏ విధంగా పూరించాలి అనే అంశంపై సీఈవో వివరించారు. అనంతరం కెపిహెచ్బి 6 ఫేస్ లోని అపార్ట్మెంట్లో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లతో సీఈవో నేరుగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ఇండో పోర్చున్ గ్రేటర్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ పరిశీలించి బిఎల్ఓ ల పనితీరును పర్యవేక్షించి అక్కడ ఉన్న ఓటర్లు అడిగిన సందేహాలకు సీఈవో సమాధానం ఇచ్చారు. ఈ పర్యటనలో కూకట్పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, కూకట్పల్లి ఎమ్మార్వో అశోక్ , డిసి ఆంజనేయులు సూపర్వైజర్లు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో బెల్ట్ షాపులను వెంటనే నిర్మూలించాలి

- అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక దాడులు నిర్వహించాలి: ఆదిత్య హాస్పిటల్ చిల్డ్రన్ చైర్మన్ మగ్గిడి తిరుపతి

ప్రజావాణి -- జన్నారంమంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని గ్రామాల్లో పాల ప్యాకెట్లు, పెరుగు ప్యాకెట్ల కంటే మద్యం సులభంగా లభిస్తోందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న అక్రమ బెల్ట్ షాపుల కారణంగా యువత మద్యం మత్తుకు బానిసలవుతోందని, దీనివల్ల కుటుంబాల్లో కలహాలు, గ్రామాల్లో గొడవలు, దాడులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలు పెరుగుతున్నాయని వారు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా ఆదిత్య హాస్పిటల్ చిల్డ్రన్ చైర్మన్ మగ్గిడి తిరుపతి మాట్లాడుతూ, గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న



బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ, పోలీసు శాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక దాడులు నిర్వహించి నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యువతను మద్యం, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు గ్రామస్థుల సహకారంతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించి గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అక్రమ మద్యం విక్రయాలను అరికట్టడంలో అధికారులు నిరంతర పర్యవేక్షణతో పాటు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని మగ్గిడి తిరుపతి కోరారు.

# వందలాది నిరాశ్రయులకు భోజనం పెట్టిన సాయిరూప ట్రస్ట్ సేవ...!



**//వేములవాడ// జులై - 11 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.** సమాజ సేవే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రాజన్న ఆలయ ఆవరణలో నిరాశ్రయులు, ఆకలితో అలమటిస్తున్న అన్నార్తులు, వీధి యాచకులకు అన్నప్రసాదం మరియు తాగునీటి బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు మాట్లాడుతూ, దాతల సహకారంతో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ప్రతి దాతకు కృతజ్ఞతలు తెలిపారు. తుపాకుల అనిరుద్ పుట్టినరోజు సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు తుపాకుల రాజేశ్వరి, సంతోష్ (సిద్దిపేట వాస్తవ్యులు) అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించి సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఏద్దండి రాజు దూలం భూమేష్ గౌడ్, మల్కాపురం ప్రశాంత్, రేగుల నిఖిల్ రాజా, మోత్కుపల్లి శ్రీనివాస్, వాసాల హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ పొనగంటి రాజు జాతీయస్థాయి అవార్డు

- ఫోటోగ్రఫీ పోటీల్లో అరుదైన ఘనతపొనగంటి రాజు
- జాతీయస్థాయి ఎఫ్ఐపీ పోటీల్లో ఒకే సర్క్యూట్‌లో 15 అవార్డులు







**జమ్మికుంట జులై 11 (ప్రజావాణి)** జమ్మికుంట మున్సిపాలిటీపట్టణంలోని మోత్కులగూడెంకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ పొనగంటి రాజు జాతీయస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ (ఎఫ్ఐపీ) నిర్వహించిన పోటీల్లో ఆయన ఒకే సర్క్యూట్‌లో 2 మెమోరియల్ ట్రోఫీ బెస్ట్ ఎంట్రెంట్ అవార్డులు, 8 బంగారు పతకాలు, 5 ఎఫ్ఐపీ రిబ్బన్లు సాధించి మొత్తం 15 అవార్డులు కైవసం చేసుకున్నారు. ఒకే సర్క్యూట్‌లో ఇన్ని అవార్డులు సాధించడం అరుదైన ఘనతగా ఫోటోగ్రఫీ వర్గాలు కొనియాడు తున్నాయి. ఈ విజయంతో జమ్మికుంటకు జాతీయస్థాయిలో మరోసారి గుర్తింపు లభించింది.

# ఎమ్మెల్యే నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన డి ఎమ్ ఎచ్ ఓ



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 11 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి (ప్రజావాణి )** మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీఎంహెచ్ఓ డా. ఆనంద్ సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని నూతన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా. ఆనంద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వ ఆరోగ్య సేవల విస్తరణ, ఉప్పల్ నియోజకవర్గంలో వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజారోగ్యానికి సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన డా. ఆనంద్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన విజయవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి యే తమ లక్ష్యం

- ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 11 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మంజూరైన అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుషాయిగూడ వార్డు–16 పరిధిలో రూ. 2.30 కోట్ల వ్యయంతో మంజూరు చేసిన బీటీ రోడ్ల బలోపేతం, దెబ్బతిన్న రోడ్ల రీకార్పెటింగ్ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మారుతి ఎన్‌క్లేవ్‌లోని రోడ్డు నంబర్–1 నుండి రోడ్డు నంబర్–13 వరకు, జీహెచ్ఎంసీ ఫ్రీడమ్ పార్క్ నుంచి పోచమ్మ దేవాలయం వరకు, అలాగే వైష్ణవి ఎన్‌క్లేవ్ అంతర్గత రోడ్ల అభివృద్ధి పనులపై స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే చర్చించారు. రోడ్ల పరిస్థితి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకొని, పనులు నాణ్యతతో, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం ద్వారా రాకపోకలు సులభతరం చేయడమే ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మహేష్ గౌడ్ , సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, డప్పు గిరి బాబు, బొడిగే రాజు, కడియాల బాబు, కొల నరేష్, వేణుగోపాల్ రెడ్డి, జైకృష్ణ, సంపత్, శేఖర్, బాలాజీ, కోటి రెడ్డి, సుభాష్, రెడ్డి నాయక్ కాలనీ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, కాలనీ వాసులు నవీన్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి శివ శంకేర్ గౌడ్, సంతోష్ రెడ్డి, నాగార్జున, జై పాల్ రెడ్డి, రాజేశ్వర్ గుప్త, వీరాబద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# ‘పేదల కన్నీళ్లు తుడవడమే ప్రభుత్వ లక్ష్యం’

- సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, పేదల కన్నీళ్లు తుడవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 129 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.35,91,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన మూడు కళ్యాణలక్ష్మి చెక్కులను శనివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని వేగంగా అందిస్తున్నామన్నారు. అలాగే ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# షాబాద్ బాధితులను పరామర్శించనివ్వకుండా అడ్డుకోవడం దారుణం

- హోంశాఖ వైఫల్యమే షాబాద్ ఘటనకు కారణం.
- ప్రతిపక్షాలను అడ్డుకోవడం కాదు.. నేరాలను అరికట్టాలి.
- బాధితులను పరామర్శించే హక్కు కూడా లేదా?
- షాబాద్ ఘటనపై ప్రభుత్వం కళ్లు తెరవాలి.
- కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టాలి.. ప్రతిపక్షాలపై కాదు
- షాబాద్ బాధితులకు న్యాయం చేయాలి.. నిందితులకు కఠిన శిక్షలు విధించాలి.
- పెరుగుతున్న నేరాలపై సీఎం సమీక్ష ఎందుకు చేయడం లేదు?
- నిరంకుశ పాలనకు షాబాద్ ఘటన నిదర్శనం.
- మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి..



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో జరిగిన దారుణ ఘటనలో బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డిని పోలీసులు అడ్డుకుని చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి విమర్శించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో మీడియాతో మాట్లాడు తూ.. షాబాద్ ఘటన రాష్ట్ర ప్రభుత్వంతో పాటు హోంశాఖ వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు. రాష్ట్రంలో నేరాల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం సమీక్షలు నిర్వహించడం లేదని, పోలీసులకు తగిన శిక్షణ కల్పించడంలో విఫలమైందని అన్నారు. షాబాద్ ఘటనలో నిందితుడు గతంలో పోక్సో కేసులో ఉన్నప్పటికీ స్టేషన్ బెయిల్ ఇవ్వడం, బాధిత కుటుంబ సభ్యులు ముందుగానే ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం హోంశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వద్దే హోంశాఖ ఉన్నప్పటికీ రాష్ట్రంలో పెరుగుతున్న నేరాలపై ఇప్పటివరకు ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పేందుకే వెళ్తుండగా తమను అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. బాధితులను పరామర్శించే హక్కు కూడా ప్రతిపక్షాలకు లేదా అని ప్రశ్నించారు. ఇది నిరంకుశ పాలనకు నిదర్శనమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలపై స్పందించడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి హోంశాఖ ను సమర్థుడైన మంత్రికి అప్పగించాలని లేదా ప్రత్యేకంగా హోంమంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం కాకుండా నేరాలను అరికట్టడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుని షాబాద్ బాధితులకు న్యాయం చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఇంటింటి సర్వే పూర్తి కాలేదు, “సర్” గడువు పొడిగించాలి: పొలాస నరేందర్...!

- ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా గడువు పొడిగించాలి.
- ‘సర్’ ప్రక్రియ గడువు పెంచాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి.
- ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా ప్రతి సంఘాలు శ్రమించాలి.



**//వేములవాడ// జులై - 11 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.** తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ సంపూర్ణంగా, పారదర్శకంగా సాగాలంటే ఓటర్ల నమోదు గడువును మరింత పెంచాలని ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇన్‌ఛార్జీ పొలాస నరేందర్ ఎన్నికల సంఘాన్ని కోరారు. గత నెల జూన్ 25న ప్రారంభమైన ఈ ప్రక్రియ ఈ నెల జూలై 24తో ముగియనుందని, అయితే క్షేత్రస్థాయిలో అనేక మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ పనుల నిమిత్తం, అలాగే వలస వెళ్లడం వల్ల చాలా ఇళ్లకు తాళాలు వేసి ఉంటున్నాయని ఆయన పేర్కొన్నారు. బీఎల్ఓలు, బీఎల్ఏలు ఇళ్లకు వచ్చే సమయంలో ప్రజలు అందుబాటులో లేకపోవడం వల్ల ఎన్యూమరేషన్ ఫారాలు అందడం లేదన్నారు. అట్టడుగు, బడుగు, బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లో అధికంగా నిరక్షరాస్యులు ఉన్నారని, వారికి ఫారాలు నింపడం తెలియక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఈ నేపథ్యంలో ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నిరక్షరాస్యులు, తాళం వేసి ఉన్న ఇళ్ల ఓటర్లను గుర్తించి, వారు ఓటు హక్కు పొందేలా అన్ని సంఘాలు, విద్యావంతులు, మేధావులు క్షేత్రస్థాయిలో శ్రమించాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు. ‘సర్’ ప్రక్రియను విజయవంతం చేసేందుకు గడువు పొడిగించక తప్పదని ఆయన స్పష్టం చేశారు.

# ఒక్క మొక్క...వందల ప్రాణాలకు ఆక్సిజన్

- పర్యావరణ పరిరక్షణలో తండ్రీ, కూతుళ్ల సేవలు అభినందనీయం.







**రామగిరి, మన సమగ్ర ప్రజావాణి 11** పన్నూర్ గ్రామ పంచాయతీ పదవ వార్డు సభ్యురాలు గౌడ వైష్ణవి ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని సెంటినరీకాలనీ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పన్నూర్ పదవ వార్డుతో పాటు సెంటినరీ కాలనీ మార్కెట్ క్వార్టర్స్ మధ్య ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పర్యావరణ ప్రేమికుడు గౌడ సత్యం ఎన్నో సంవత్సరాలుగా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో విశేష సేవలు అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఆయన సేవా స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు అదేవిధంగా వారి కూతురు పదవ వార్డు సభ్యురాలు గౌడ వైష్ణవి కూడా వారి బాటలో యువ ప్రజాప్రతినిధిగా హరితహారం కార్యక్రమాన్ని ముందుండి విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు .ప్రజల్లో పర్యావరణంపై చైతన్యం కల్పిస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆమెను ఇతర ప్రజాప్రతినిధులు ఆదర్శంగా తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మున్ని రఘుపతి, ప్రశాంత్ అరుణ, హేమలత, రమేష్, మమత, హారిక, నాగలక్ష్మి, వెంకట్, లక్ష్మి, రఘుపతి, ప్రశాంత్, దూస శ్రీనివాస్, మోసం రమేష్, రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొని మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కెసిఆర్ ని బదలాం చేయడం ముఖ్యమా! రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవడం ముఖ్యమా!

- ఎలమంచిలి శ్రీనివాస్ రావు.
- కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ముక్తా కంఠంతో ఖండిస్తున్నాం.
- మాజీ జడ్పీటీసీ నార్ల రత్నకుమార్.
- రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రరైతాంగం తగు గుణపాఠం చెప్పాలి.
- తేల్ల రవికుమార్.
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై కోటగిరిలో బీఆర్ఎస్ నాయకుల ప్రెస్ మీట్.



**కోటగిరి/ప్రజావాణి:**-కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీని బదలాం చేయడం, కెసిఆర్ పై అవినీతి ఆరోపణలు పురిగోల్పడం ముఖ్యమా!రాష్ట్ర రైతాంగాన్నీ ఆదుకోవడం ముఖ్యమా! అని రాష్ట్ర మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాస్ రావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ముక్తకంఠంతో ఖండిస్తున్నామని బాన్సువాడ మండల మాజీ జెడ్పిటిసి నార్ల రత్నకుమార్ పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర రైతులు తగినవిధంగా గుణపాఠం చెప్పాలని కోటగిరి మండల సీనియర్ నాయకులు తేల్ల రవికుమార్ పిలుపునిచ్చారు. శనివారం కోటగిరి మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగం విషయంలో వ్యవహరిస్తున్న తీరును ఎండగడుతూ ప్రెస్మీట్ ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎలమంచిలి శ్రీనివాస్ రావు,నార్ల రత్నకుమార్,తేల్ల రవికుమార్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా?ఉంటే ముఖ్యమంత్రి,మంత్రులు పని చేస్తున్నారా అని ప్రశ్నించారు.తెలంగాణ రైతులు వర్షాలు లేక అలమటిస్తున్న వేళ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కక్షపూరిత వ్యవహారం ముమ్మాటికి సబబు కాదన్నారు.గత 10 ఏండ్లలో పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభు త్వ హయాంలో వ్యవసాయ శాఖ మంత్రిగా,స్పీకర్గా పనిచేసి ఇక్కడి ప్రాంత రైతులకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవే ర్చలేదని ప్రశ్నించారు.పోచారం శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీని విడిచి కాంగ్రెస్ పార్టీలోకి ఎందుకు వెళ్లారో ఈ ప్రాంత ప్రజలకు బహిర్గతం చేయాలన్నారు.గతంలో సిద్దాపూర్ రిజర్వాయర్ ను 2023 ఎన్నికల వరకు కంప్లీట్ చేస్తానని చెప్పి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వెళ్లి ఈ ప్రాంత ప్రయోజనాల గురించి మీరు వ్యవహరిస్తున్న తీరును అందరు గమనిస్తున్నారని అన్నారు.గతంలో కేసీఆర్ మిమ్మల్ని వ్యవసాయ శాఖ మంత్రిగా చేస్తే మీరు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారులుగా పని చేస్తూ ఇక్కడి ప్రాంత 70,000 రైతు కుటుంబాలకు ఎలాంటి న్యాయం చేస్తున్నారని ప్రశ్నించారు.నేడు కరువు సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్న త్వరణంలో నిజాంసాగర్లో నాలుగు టీఎంసీల నీరు ఉంది.ఇక్కడి ప్రాంత రైతుల సంక్షేమం కోసం నిజాంసాగర్ ను నీటితో నింపడం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో మీరు ఏలాంటి చర్యలు చేపడుతున్నారనేది స్పష్టం చేయాలన్నారు.సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల ఆధారంగా మహబూబ్ నగర్,రంగారెడ్డి జిల్లాలు మినహాయించి మిగతా ఎనిమిది జిల్లాలు అటు సాగునీరు ఇటు తాగునీరు విషయంలో సస్యశ్యామలంగా ఉండాలనే సంకల్పంలో భాగంగా కోట్ల రూపాయలతో నిర్మించిన తెలంగాణ రాష్ట వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టు పై దుష్ప్రచారం చేయడం బాధాకరమని అన్నారు.కృష్ణా గోదావరి డెల్టాలను పరిశీలించినట్లయితే మరోవారం రోజుల్లో కృష్ణా డెల్టాకు నీరు చేరి ఆల్మట్టి నిండి నీళ్లు కిందికి వెళ్లే పరిస్థితి ఉందినీ.మరోపక్క గోదావరి డెల్టాలో కాళేశ్వరం ప్రాజెక్టును వాడుకొని కన్నేపల్లి పంప్ హౌస్ ద్వారా సుందిళ్ల,అన్నారం, ఎల్లంపల్లి వంటి పైనున్న అన్ని బ్యారేజ్లను నింపితే ఈ రాష్ట్రంలో కరువు జాడలు కనిపించవని ఉద్ఘాటించారు. భారతదేశం మొత్తంలో ఏకైక రాష్ట్రంలో కరువు పరిస్థితులలో కూడా నీరు ఇచ్చే పరిస్థితి ఒకటి ఉందంటే అది కెసిఆర్ నాయకత్వంలో ఏర్పాటు చేసిన కాళేశ్వరం తప్ప మరేది లేదన్నారు.ఏ రాష్ట్రంలో లేని ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను తెలంగాణ రాష్ట్రమంతటా నీళ్లను అందించే కాళేశ్వరాన్ని రేవంత్ రెడ్డి పక్కన పెడుతూ దానిపై దుష్ప్రచారాలు చేయడం సబబుకాదన్నారు. గతంలో నిజాంసాగర్ ఆయకట్టు నీటి విషయంలో అనేక మార్లు ఉద్యమాలు నిరసనలు జరిగాయని.గతంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి కాళేశ్వరం జలాలు నిజాంసాగర్కు వస్తున్నాయనే విషయాన్ని గుర్తుచేస్తూ పోచారం నేడు నిజాంసాగర్ నీటి విషయంపై పెదవి విరచాలని.లేనిపక్షంలో బాన్సువాడ నియోజకవర్గంలోని ఉమ్మడి నాలుగు మండలాల రైతాంగం ద్వారా పోచారంపై యుద్ధానికి సందిగ్గత అవుతామని హెచ్చరించారు.నిజాంసాగర్ ప్రాజెక్టు పరిధిలోని రైతులకు నీరు వచ్చే వరకు పెద్ద మొత్తంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.గతంలో 1972 లో కరువు సంభవించిన సమయంలో అప్పటి ప్రభుత్వం సింగూరు ప్రాజెక్టును రూపొందించిందనీ.అనంతరం సింగూరుకు నీరు రాక నీరు వదలక సందిగ్ధత నెలకొన్న సమయంలో అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రత్యామ్నాయంగా సంగీతం,కళ్యాణి ప్రాజెక్టులను రూపొందించింది.ఆ ప్రాజెక్టు విషయమై పోచారం పెదవి విప్పాలని అలాగే కాళేశ్వరం నీటిని నిజాంసాగర్లో పోసి ఈ ప్రాంత రైతులకు రెండు పంటలు పండించే విధంగా చేస్తానని చెప్పి ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి మేధావులు,రిటైర్డ్ ఇంజ నీర్ల సంఘం వారు చెప్పిన విషయాలకు అనుగుణంగా కాళే శ్వరం ప్రాజెక్టు వద్ద నీరు కిందికి వదలకుంటే ఇబ్బందులు సంక్రమించే అభిప్రాయం ఉన్నా కూడా కాళేశ్వరం ప్రాజెక్టు పైన నిర్మాణం చేసిన వాటిలో ఎఫ్ఆర్ఎల్ లెవెల్లో నీటిని తీసుకువచ్చి ఎల్లంపల్లి బ్యారేజీని నింపినట్లైతే ఈ రాష్ట్రంలో సుభిక్షమైన వాతావరణం నెలకొంటుందని ఈ ప్రాంత రైతులకు నీళ్లు పుష్కలంగా వస్తాయని చెబుతుంటే.ఇవేవీ పట్టనట్లు రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం అంటే కూళేశ్వరం అని కాళేశ్వర నిర్మాణంలో అవినీతి అక్రమాలు జరిగాయని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తంకుమార్ రెడ్డి చేస్తున్న దుష్ప్రచారం తప్పని.రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను పణంగా పెట్టొదని.కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ పార్టీపై కోపం ఉంటే కేసులు పెట్టాలనీ,శిక్షించాలనీ అంతేగానీ రాష్ట్ర రైతంగానికి మోసం చేయవద్దని నేడు కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు కోరుతున్న సందర్భాన్ని గుర్తు చేశారు.ఈ కాళేశ్వరం జలాలపై పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడకపోతే ఆయనను నియోజకవర్గంలో తిరగనివ్వకుండ పెద్ద మొత్తంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోరె సులోచన కిషన్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపిటిసి ఫారూక్,బీఆర్ఎస్ పార్టీ వర్డ్ మెంబర్స్ అంబటి సౌజన్య గంగా ప్రసాద్,మోస్రా లక్ష్మి,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూదం నవీన్,మారుతి పటేల్,తేల్ల చిన్న అరవింద్,అఫ్రోజ్ ఖాన్,విజయ్,ఇమ్రాన్,యోగి,జలాల్,సాగర్,సందీప్,మంజునాథ్,గ వాడుమియా,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను సందర్శించిన సెంట్రల్ ఫర సోషల్ స్టడీజి.ప్రభాకర్

- ఎంఈఓ మంథని హేమలత ఉపాధ్యాయ బృందం స్కూల్ చైర్మన్ తిప్పారపు తిరుమల



**జమ్మికుంట జులై 11 (ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు కు హైదరాబాదు నుంచి సెంట్రల్ ఫర సోషల్ స్టడీ నుంచి.జి.ప్రభాకర్ సందర్శించి విద్యార్థుల విద్యా విధానాన్ని టాయిలెట్స్ మరుగుదొడ్లు ఉపాధ్యాయుల విద్య బోధన గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకొనగా గత రెండు సంవత్సరాల క్రితం నలుగురు విద్యార్థులతో విద్య బోధించిన గ ఉపాధ్యాయులు ఈరోజు 32 మంది విద్యార్థుల సంఖ్య పెంపొందించినందుకు ఉపాధ్యాయ బృందాన్ని మండల్ విద్యాధికారి మంథని హేమలత ను అభినందించినట్లు సోషల్ ఆడిట్ అధికారి తెలిపినారుఈ కార్యక్రమంలో ఎంఈఓ మంథని హేమలత ఉపాధ్యాయ బృందం స్కూల్ చైర్మన్ తిప్పారపు తిరుమల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు ఉపాధ్యాయ బృందం స్కూల్ చైర్మన్ సంధ్య పేరెంట్స్ పాల్గొన్నారు

# ఘనంగా మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు జన్మదిన వేడుకలు



**నడి కూడా, జూలై 11 ప్రజావాణి:** మాదిగ మహాశక్తి వ్యవస్థాపకుడు, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు జన్మదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉమ్మడి వరంగల్ జిల్లా మాదిగ మహాశక్తి చైర్మన్ పెండ్యాల విక్రమార్క ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పెండ్యాల విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలోని మాదిగలను ఏకం చేయాలనే లక్ష్యంతో మాదిగ మహాశక్తి సంస్థ ఏర్పాటైందన్నారు. మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాలతో పాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలలో సముచిత అవకాశాలు, వాటా కల్పించాలని ప్రభుత్వాలను కోరారు.మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు మాదిగ సమాజానికి పెద్దన్నగా, మార్గదర్శిగా సేవలందిస్తున్నారని కొనియాడారు. ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శనిగరపు రాజేంద్రప్రసాద్, ఒంటేరు చక్రి, శనిగరపు మహేష్, పెండ్యాల రాజేష్, కన్నం అనిల్, కిరణ్ తల్వార్, సావటి నిరంజన్, పసుల విజయ్, ప్రణయ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు ఆగేదెప్పుడు..?

- తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించిన బీఆర్ఎస్వీ నేతలు..
- ప్రభుత్వ నిర్లక్ష్యమే విద్యార్థుల అస్వస్థతకు కారణమని విమర్శ.
- గురుకులాల్లో నాణ్యమైన ఆహారం అందించాలని రవి గౌడ్ డిమాండ్.



**ప్రజావాణి, రాజన్న సిరిసిల్ల** గురుకుల విద్యాసంస్థల్లో తరచూ చోటుచేసుకుంటున్న ఫుడ్ పాయిజ పై తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై ఫైర్ అయినా కంచర రవి గౌడ్ గురుకులాల్లో నాణ్యమైన ఆహారం అందించాలని తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ.. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం మున్ననూరు ప్రాజెక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గురుకులంలో కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురికావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో ఆహార నాణ్యతను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రతి గురుకులంలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే నిర్లక్ష్యాన్ని బీఆర్ఎస్వీ తీవ్రంగా ఖండిస్తోందని, గురుకుల విద్యార్థుల భద్రత విషయంలో ప్రభుత్వం ఇకనైనా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,. మట్టి శ్రీనివాస్. సబల శేఖర్. బల్యాల ప్రవీణ్. బక్కని వేణు గోపాల్ యాదవ్. ఎస్.కె జూనియర్. శివ. అనురాగ్. తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్టైకర్ చైర్మన్ బురగం శ్రీనివాసరావు గారని కలిసి వినత పత్రం ఇచ్చిన పోలవరం నిర్వాసితులు







**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం జూలై. 11**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజక వర్గం కూనవరం మండలం కొండ్రరాజుపేట పంచాయితీ పూసుగూడెం గ్రామస్తులు ఈరోజు రాష్ట్ర స్టైకర్ చైర్మన్ బురగం శ్రీనివాసరావు గారని ఈరోజు పోలవరం తన నివాసంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి కొండ్రారాజుపేట పంచాయితీ లో ఎస్టి పోలవరం నిర్వాసితులకు మినహాయింపు భూమికి భూమి ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ఆర్ రాజశేఖర్రెడ్డి ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఆ భూమి ఎక్కడ చుపియటం లేదు కనుక ఆ భూమికి భూమి ఇవ్వాలని అలాగే మా కూనవరం మండల ప్రజలకు స్టైకర్ లోను నుంచి వచ్చే వ్యవసాయ పనిముట్లు వాహనాలు ఇవ్వాలని ఈరోజు స్టైకర్ చైర్మన్ బురగం శ్రీనివాసరావు గారని కలిసి వినత పత్రం ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలోని తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు గడేసుల ప్రేమ్ చందు ఎస్టీ సెల్ అధ్యక్షులు కారక సర్వేశ్వరరావు మాజీ ఎంపీటీసీ కూర సింగయ్య సీనియర్ నాయకులు కారం రత్తయ్య గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# నవనాధపురం ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల సంక్షేమానికి అయ్యప్ప ఫౌండేషన్ చేయూత

- నవనాథపురం ప్రెస్ క్లబ్ సభ్యులకు ప్రమాద బీమా పత్రాల పంపిణీ.
- ముఖ్య అతిథులుగా ఆర్మూర్ జూనియర్ సివిల్ జడ్జి సరళారాణి, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి.
- సమాజంలో సానుకూల మార్పుకు జర్నలిస్టులు కృషి చేయాలి : జూనియర్ సివిల్ జడ్జి సరళారాణి.
- ప్రజల సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర కీలకం : ఏసీపీ
- జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం : అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్







**ఆర్మూర్ టౌన్, జూలై 11(మన సమగ్ర ప్రజావాణి):** ప్రజలకు మేలు చేసే సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, సమాజంలో సానుకూల మార్పు కోసం జర్నలిస్టులు కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జి సరళారాణి అన్నారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో శనివారం నవనాథపురం ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రమాద బీమా పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి గంగామోహన్ అధ్యక్షత వహించగా, జూనియర్ సివిల్ జడ్జి సరళారాణి, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సరళారాణి మాట్లాడుతూ..., ప్రజల కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ ప్రమాద బీమా కల్పించడం అభినందనీయమన్నారు. వార్తా సేకరణ కోసం నిరంతరం ప్రయాణాలు చేసే జర్నలిస్టులకు ప్రమాద బీమా ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ వినియోగం వల్ల రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. వృత్తితో పాటు ఆరోగ్యాన్ని కూడా సమానంగా కాపాడుకోవాలని, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో జర్నలిస్టులు ముందుండాలని పిలుపునిచ్చారు. ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...., సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజల సమస్యలను, సమాజంలో ఉన్న అవకతవకలను వెలికితీసి వాటి పరిష్కారానికి దోహదపడేలా జర్నలిస్టులు పనిచేయాలని సూచించారు. 24 గంటలు విధుల్లో ఉండే జర్నలిస్టులకు ప్రమాద బీమా కల్పించడం అభినందనీయమైన కార్యక్రమమని అన్నారు.అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ..., ఫౌండేషన్ ద్వారా పేదలకు తమ వంతు సహాయం అందిస్తున్నామని తెలిపారు. జర్నలిస్టుల అభ్యర్థన మేరకు వారికి ప్రమాద బీమా చేయించినట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని, జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి సరళారాణి, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ నవనాథపురం ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా పత్రాలను పంపిణీ చేశారు. అలాగే నవనాథపురం ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను ఫౌండేషన్ తరఫున మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు సాత్‌పుతే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు షికారి శ్రీనివాస్, కార్యదర్శి మ్యాకల దినేష్,కోశాధికారి తొగర్ల రాజేందర్, సంయుక్త కార్యదర్శి అర్గుల్ అజీమ్, సలహాదారులు మంచిర్యాల నరేందర్, బారడ్ గణేష్, సభ్యులు గోజూరు మహిపాల్, తమ్మె వినోద్, ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు చేపూర్ గణేష్, జర్నలిస్టులు విన్సెంట్, శ్రావణ్, మోహన్ రెడ్డి, గణేష్ గౌడ్, గటడి అశోక్, చరణ్ గౌడ్, సామ సురేష్,వెంకటేశ్వర్ గుప్తా,మహేష్, లిక్కి సావన్ కుమార్, మోహన్ బాబు, ముఖేష్, గటడి అరుణ్, ఘటడి రాజ్‌కుమార్, రాంపూర్ శ్రావణ్, చిరంజీవి, పోహార్ కిరణ్, నితీష్, విట్టల్, సంజీవ్, హనీఫ్, ఫౌండేషన్ సభ్యుడు ఒడ్డెన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్కుల పంపిణీ





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి 11**పెద్దపల్లి జిల్లా,రామగిరి మండలం కల్వచర్ల గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సికింద్రాబాద్ చిలుకలగూడలోని కట్ట మైసమ్మ,పోచమ్మ దేవాలయ ప్రధాన అర్చకుడు సౌమిత్రి తిరుమలాచార్యులు తమ తండ్రి,సోదరుల జ్ఞాపకార్థం వెయ్యి నోట్‌బుక్కులను పంపిణీ చేశారు.మారుతీనగర్,కల్వచర్లకు చెందిన సౌమిత్రి నారాయణాచార్యులు స్మారకార్థంగా ఆయన కుమారుడు సౌమిత్రి తిరుమలాచార్యులు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణాచార్యులు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా సేవలందించి పదవీ విరమణ పొందారు.ఆయన ప్రముఖ పంచాంగ,వాస్తు పండితులుగా కూడా గుర్తింపు పొందారు.సొంత గ్రామంపై ఉన్న మమకారంతో గ్రామానికి వచ్చిన తిరుమలాచార్యులు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి,అత్యధిక మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.మారుతీ నగర్‌కు చెందిన చావ సిద్ధూ,శ్రీనివాస్ ద్వారా విద్యార్థులకు నోట్‌బుక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 500 లాంగ్ నోట్‌బుక్కులు,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 500 క్రౌన్ సైజు నోట్‌బుక్కులు,మొత్తం 1000 నోట్‌బుక్కులు సుమారు రూ.40 వేల విలువైనవి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దేవళ్ళ వనజ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల శ్రీనివాస్,ఉపాధ్యాయులు కుంట వెంకటేశం,గుండేటి సత్యనారాయణ,రమాదేవి, సత్యవతి,మల్లారం శంకర్, ఆడెపు రవి,జి. దేవేందర్, పీఈటీ సతీష్, వేణుగోపాల్ పాల్గొన్నారు.ఫోన్ ద్వారా విద్యార్థులతో మాట్లాడిన తిరుమలాచార్యులు అందరూ శ్రద్ధగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సూచించారు.గత ఐదు సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తూ, ప్రతి ఏడాది నోట్‌బుక్కులతో పాటు ఇతర విద్యా సామగ్రిని కూడా అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు,ఉపాధ్యాయులు సౌమిత్రి తిరుమలాచార్యులకు ఫోన్ ద్వారా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# SIR సర్వేలో ఇబ్బందులు ఉంటే- బి ఎల్ ఓ ను సంపాదించాలి..



**వీర్నపల్లి జూలై 10 ప్రజావాణి:** మండలంలోని బాబాయిచెరువు తండా గ్రామంలో శనివారం రోజు SIR కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ మాలోత్ సుధాకర్ బి ఎల్ ఓ అజ్మీరా రాజు నాయక్ గ్రామంలో ఇళ్లను నేరుగా సందర్శించి వివరాలు సేకరించి నమోదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ సార్ (SIR ) ఫామ్స్ లో వివరాలు పూర్తి చేయని వారు, ఫారం పూర్తి చేసి ఇవ్వనివారు, ఫామ్స్ పూర్తి చేసే టప్పుడు ఏవైనా ఇబ్బందులు ఉంటే BLO వద్దకు వెళ్లి పూర్తిచేసి ఇవ్వాలని సర్పంచ్ గ్రామ ప్రజలను కోరారు

# బడంపల్లి స్కూల్ ను శాంక్షన్ చేయాలిని విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన

- పాఠశాలను పట్టించుకోని అధికారులు
- తరగతి గదులు లేక ఒక్క రూములో రొండు తరగతులు కొనసాగింపు.
- పాఠాలు అర్థము కాని విద్యార్థుల గందరగోళం





**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా జూలై 11:** ఒకే దగ్గర ప్రైమరీ పాఠశాల ఉన్నత పాఠశాల ఉండటం సరైనది కాదు ఎస్ఎఫ్ఐ అనిల్ మాట్లాడుతూ.దోమ మండలం బడంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల ఒకే దగ్గర గత 20సంవత్సరాల నుండి కొనసాగుతున్నది కాని వాటికీ సరిపడే బిల్డింగ్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారు అధికారులు ఎంత విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని ఆ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మండలానికి సంబంధిత అధికారులు వెంటనే స్పందించకపోతే,ఎస్ ఫ్ ఐ,ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నారు. వెంటనే ఈ సమస్యను పరిశీలించాలి.

# ఫీర్జాదిగూడ లో విఎన్ఆర్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవం

- ప్రారంభించిన మాజీకార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 11 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్ష మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ ప్రధాన రహదారి పీర్జాదిగూడలో వీఎన్ఆర్ హెల్త్, ఫిజియోథెరపీ సెంటర్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి హెల్త్ సెంటర్ ప్రారంభించారు. అనంతరం డాక్టర్లు జి జ్యోతి, టి గోపీచంద్, ఫిజియోథెరపిస్ట్ వనపర్తి నాగరాజు ఆధ్వర్యంలో ప్రారంభించిన విఎన్ఆర్ హెల్త్ సెంటర్ పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ఫీజులలతో మెరుగైన వైద్య సేవలు అందించాలని సింగిరెడ్డి పద్మారెడ్డి ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గుర్రప్పనిగుట్టలో శ్రీ గురునాథ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం



**మన ప్రజావాణి వీరప్పల్లి, జూలై 11** గ్రామ దేవుడిగా భక్తుల ఆరాధనలు అందుకుంటున్న గుర్రప్పనిగుట్టలో వెలసిన శ్రీ గురునాథ స్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి ఆదివారం ఘనంగా శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన దాతలు కొత్త వీరప్పల్లి పురుషోత్తం రాజు, రిటైర్డ్ ఎంఆర్ఓ రెడ్డెప్ప రాజు, శంకర్ రాజు, గోవిందరాజు సహకారంతో పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వీరప్పల్లి గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ఆలయానికి చెందిన మూడు కుటుంబాల పూజా కర్తలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తి కావాలని స్వామివారిని ప్రార్థించారు.ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదిన సందర్భంగా గురునాథ స్వామికి గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా ఉత్సవాలు నిర్వహించి ప్రత్యేక పూజలు సమర్పిస్తుంటారు. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ ఆలయాన్ని పునర్నిర్మించేందుకు ముందుకు వచ్చిన దాతల సేవాభావాన్ని గ్రామస్తులు ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణానికి సహకరిస్తున్న కొత్త వీరప్పల్లి పురుషోత్తం రాజు కుటుంబ సభ్యులు, రిటైర్డ్ ఎంఆర్ఓ రెడ్డెప్ప రాజు కుటుంబ సభ్యులు, శంకర్ రాజు, గోవిందరాజు తదితర దాతలకు గ్రామస్తులు, ఆలయ పూజా కర్తలు కృతజ్ఞతలు తెలియజేస్తూ, నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తై భక్తులకు మరింత సౌకర్యవంతమైన ఆలయం అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు

# కోనరావుపేటలో ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

- ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ.. పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



**ప్రజావాణి వేములవాడ టౌన్ 11 జులై 2026** భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండల శాఖ అధ్యక్షుడు మిర్యాల బాలాజీ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు పండ్లు అందజేసి వారి సేవలను అభినందించారు. అనంతరం బీజేపీ కార్యకర్తలు టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకుంటూ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల పదాధికారులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బండి సంజయ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని నాయకులు ఆకాంక్షించారు.

# ఎన్యుమరేషన్ పారాలు పూరించడం లో ఓటర్లకు అవగాహన కల్పించాలి

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్
- డి విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 11 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు పూరించడంలో ఓటర్లకు అవగాహన కల్పించడం బిఎల్ఓ ల బాధ్యతని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.శనివారం ఘట్కేసర్ మండలంలోని ఎదులాబాద్ ఎన్ఎస్సీ నగర్ లో ఏర్పాటుచేసిన ఎన్యూమేరషన్స్ సెంటర్లలో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను కీసర ఆర్డీవో వెంకటరెడ్డి తో కలిసి అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫారాల ప్రక్రియను వేగవంతం చేయాలని, స్వీకరించిన ఫారాలను వెంటవెంటనే డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. ఫారాలు పూరించడంలో



ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత బి ఎల్ వో లదేనని స్పష్టం చేశారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేయాలని



తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలను పూరించడంలో బి ఎల్ వో లు ఓటర్లకు సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ ఎమ్మార్వో చంద్రశేఖర్, ఏఈఆర్వోలు, బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

- కొత్తపల్లి హనుమాన్ దేవాలయంలో బండి సంజయ్ పేరు మీద అర్చన ప్రత్యేక పూజలు
- పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో

**జమ్మికుంట జులై 11 ( ప్రజావాణి)** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా బిజెపి పార్టీ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి హనుమాన్ దేవాలయంలో బండి సంజయ్ పేరు మీద అర్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు గాంధీ చౌరస్తాలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు ఓబిసి మోర్చ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు యువ మోర్చ అధ్యక్షులు తుర్పాటి శంకర్ ఆధ్వర్యంలో 20 మంది యువకులు రక్తదానం చేశారు ఆబాది జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలో కైలాసకొటి గణేష్ పంజాల అనిల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఓబిసి జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్ కొలకాని రాజకుమారి గణపతి మాట్లాడుతూ బండి సంజయ్



సాధారణ కుటుంబంలో జన్మించిన చిన్నప్పటినుండె ఆర్ఎస్ఎస్.బిజెపి పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేటర్ గా ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ ఎన్నో సార్లు జైలుకు వెళ్ళి ప్రజాభిమానం పొందారని రెండు సార్లు ఎంపీ గా గెలిచి కేంద్ర మంత్రి గా ఎదిగారని ఇంకా రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి బండి సంజయ్ కి కొండగట్టు ఆంజనేయస్వామి అమ్మవార్లు శక్తిని ప్రసాదించాలని మొక్కులు చెల్లించి కేక్ కట్ చేసి కార్యకర్తలకు ప్రజలకు పంపిణీ చేశారు



ఈకార్యక్రమంలో కౌన్సిలర్ గుర్రం కావ్య పరుశురాం బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కైలాసకొటి గణేష్ రాజేష్ ఠాకుర్ అడువాల కుమార్ కేస స్వరూప నిరూపరాణి ఆకుల తిరుపతి పోచయ్య వొల్లాల సతీష్ రాకేష్ ఠాకూర్ రాయబారపు సురేష్ కొండ్లె నగేష్ అప్పం మధు శ్రీవర్తి ప్రవీణ్ గట్టు సాయిరాం బోనగిరి ప్రణిత్ ఉడుగుల మహేందర్ పొనగంటి రవి అప్పాల రవిందర్ ముకుందా సుధాకర్ సిరియాల విజయ్ యాంసాని సమ్మయ్య ఇటుకాల స్వరూప కనుమల్ల లక్ష్మి పనికారి రమేష్ తాటికంటి మల్లేష్ పాల్గొన్నారు

# వేములవాడ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

- అగ్రహారం శ్రీ జోడు ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ నేతలు

**ప్రజావాణి వేములవాడ టౌన్ 11 జులై 2026** వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అగ్రహారం ఆంజనేయ స్వామి దేవాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి, వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, కరీంనగర్, తెలంగాణతో పాటు దేశ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాలు కలగాలని,



రాజకీయాల్లో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రార్థించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు పండ్లను పంపిణీ చేశారు.అనంతరం వేములవాడ పట్టణంలోని నంది కమాన్ చౌరస్తాలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బండి సంజయ్ ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతపల్లి వెంకటేశ్వర రావు, నాయకులు జింక అనిల్, చంద్రగిరి ప్రశాంత్, గుండెకార్ల లక్ష్మణ్, ఎరుగోకుల రమేష్, చల్ల నరసయ్య, పేరంగాని మల్లేశం, కంసాని రాము, సంజీవరెడ్డి, పడగేల బాబు, నాంపల్లి తిరుపతి, రెడ్డవేని రాజు, పోచంపల్లి భాను, ఎడ్ల హరీష్, చర్ల దేవరాజ్, జింక శేఖర్, లింగంపల్లి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

- ఎరువులు సకాలంలలో అందించి రైతుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం :
- ఎమ్మెల్యే గౌతు శిరీష

**పలాస ప్రజావాణి ప్రతినిధి** రైతుల కోసం నిత్యం కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు నియోజకవర్గం మందస మండలం బాలిగాం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఎరువుల పంపిణీ కార్యక్రమంలో పలాస శాసన సభ్యులు గౌతు శిరీష పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులకు ఎరువులను పంపిణీ చేసి, రైతుల సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నిరంతరం సాంకేతిక సూచనలు అందించాలని సూచించారు. సహకార సంఘాల ద్వారా రైతులకు అందించే సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే గారు తెలిపారు.

మీ భూమి మీ హక్కులో భాగంగా రాజముద్ర తో కూడిన పట్టాదార్ పాసుబుక్కులు పంపిణీ,అన్నదాత సుఖీభవ పథకం



కింద సకాలంలో రైతులు ఖాతాలో డబ్బులు, అలాగే మందస మండలానికి ఈ విడతగా 500 టన్నులు విత్తనాలు రైతులకు అందిస్తున్నందుకు స్థానిక రైతులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. అలాగే శాసనసభ్యులు కు కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్ల శ్రీనివాస్ , గ్రంథాలయ చైర్మన్ పీరికట్ల విఠల్ , మందస మండలం అధ్యక్షులు భావన దుర్యోధన తామాడ మందస సహకార సంఘం అధ్యక్షులు లబ్బ రుద్రయ్య ,తమరియా భాస్కర్ ,ఎంపీడీవో ఎమ్మార్వో ,అగ్రికల్చర్ ఏడి మందస మండల కూటమి ముఖ్య నాయకులు వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘం సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధు లు, మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.





# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి-బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**వీర్నపల్లి జూలై 10 ప్రజావాణి:** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో శనివారం రోజు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు వీర్నపల్లి మండల శాఖ అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది భారతీయ జనతా పార్టీ మండల నాయకులు కార్యకర్తల సమక్షంలో కే క్ కట్ చేసి టపాసులు బాణాసంచాలు పేల్చి జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ మాట్లాడుతూ బండి సంజయన్న ఆయురారోగ్యాలతో ఉంటు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు ఇట్టి వేడుకలకు మండల భారతీయ జనతా పార్టీ అన్ని శాఖల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



ఆదివారం, జూలై 12, 2026
ప్రజావాణి
తెలుగు డైలీ
8

# విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాల వికాసానికి 'సూపర్ ఏఐ' కార్యక్రమం విజయవంతం

**నేరేడుచర్ల (ప్రజావాణి):** పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నేరేడుచర్లలో జూలై 6 నుంచి 11 వరకు నిర్వహించిన సూపర్ ఏఐ (Super AI) శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, కంప్యూటర్ అవగాహనతో పాటు కృత్రిమ మేధస్సు (AI)పై ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణలో భాగంగా విద్యార్థులకు కంప్యూటర్ ప్రాథమిక అంశాలు, కృత్రిమ మేధస్సు (AI) ఉపయోగాలు, ChatGPT, Scratch వంటి ఆధునిక ాూ×, కోడింగ్ సాధనాలపై ప్రాయోగిక అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కొత్త సాంకేతిక అంశాలను ఆసక్తిగా నేర్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. నేటి డిజిటల్ యుగంలో AI పరిజ్ఞానం ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా T-Fiber ఆధ్వర్యంలో అందించిన సూపర్ ఏఐ సర్టిఫికెట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, స్థానిక



మున్సిపల్ కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్, AAPC చైర్మన్ ఇంజమూరి శ్రావణి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో T-Fiber ప్రతినిధి రాహుల్, సూపర్ టీచర్ టీమ్ సభ్యుడు ధీరజ్, ట్రైనర్లు నానిబాబు, రవితేజ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సూపర్ ఏఐ కార్యక్రమం ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని



నేర్చుకునే అవకాశం కల్పించినందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, అతిథులు, సిబ్బంది, విద్యార్థులకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# ఉప్పల్ భగాయత్ కాలభైరవ స్వామి దేవాలయ నిర్మాణంపై ప్రణాళికలు

● దేవాదాయ శాఖ స్థపతితో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్చలు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 11 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ బాగా యత్ లోని శ్రీ కాలభైరవ స్వామి దేవాలయ నిర్మాణానికి సంబంధించి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దేవాదాయ శాఖ స్థపతి వల్లినాయర్ స్థపతి ని కలిసి ఆలయ నిర్మాణ ప్రణాళికలు, శిల్పకళా నమూనాలు, వాస్తు అంశాలు, నిర్మాణ విధానం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. కాలభైరవ స్వామి ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా, సాంప్రదాయ దేవాలయ నిర్మాణ శైలికి ప్రతీకగా నిలిచేలా అత్యున్నత ప్రమాణాలతో నిర్మించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ నిర్మాణ పనులు వేగంగా ప్రారంభించి, భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం





**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి జూలై 11.** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆదివాహ స్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని కరీంనగర్ శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆదివార స్వామిని ఆయన దర్శించుకోగా వేద పండితులు మంత్రోత్సవాలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి వద్ద అభిషేకం చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అలాగే ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఆలయ కార్య నిర్వహణాధికారి కొసన కాంత రెడ్డి ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డిని శాలువతో సత్కరించి స్వామివారి ఫోటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తీగల రాజయ్య,చాట్ల రాయమల్లు, కొంతం శ్రీనివాస్,బర్ల సది, బొజ్జ సతీష్,ఆలయ అర్చకులు రామానుజన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కమిటీలో ఎన్నికైన పటాన్‌చెరు జర్నలిస్టులకు ఘన సన్మానం

● జర్నలిస్టు ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో అభినందన సభ

**రామచంద్రపురం, జూలై 11(ప్రజావాణి):** సంగారెడ్డి జిల్లా నూతన కమిటీలో ఎన్నికైన పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులకు రామచంద్రపురంలోని బాలాజీ గార్డెన్స్ లో శనివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టు ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కమిటీ సభ్యుడు అబ్దుల్ బాసిత్ హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. సంఘం బలోపేతానికి అంకితభావంతో పనిచేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా జనరల్ సెక్రటరీ అనిల్, జిల్లా ఉపాధ్యక్షుడు పర్చ శ్రీనాథ్, జిల్లా సంయుక్త కార్యదర్శి కె. శ్రీనివాస్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా జనరల్ సెక్రటరీ భశ్వేశ్వర్, జిల్లా సంయుక్త కార్యదర్శి భూపాల్ రెడ్డి, ఈసీ సభ్యుడు మజీద్ అలీలను శాలువాలు కప్పి,



పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వంతో పాటు సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం, వృత్తి హక్కుల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తామని చెప్పారు. ప్రతి జర్నలిస్టుకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సభ్యుల



సహకారంతో సంగారెడ్డి జిల్లా కమిటీని రాష్ట్రంలోనే ఆదర్శ కమిటీగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ప్రభాకర్ యాదవ్‌కు, ముఖ్య అతిథిగా హాజరైన అబ్దుల్ బాసిత్‌కు, కార్యక్రమానికి హాజరైన జర్నలిస్టులు, సంఘ సభ్యులందరికీ సన్మానితులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు, సభ్యులు, స్థానిక జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# పలాస కోర్టులో జాతీయ లోక్ అదాలత్ లో 1494 కేసులు రాజీ అయ్యాయి..

● రాజీ పద్ధతుల్లో కేసులు పరిష్కారము చేసుకోవాలి

● పలాస కోర్టు జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి.



**పలాస ప్రజావాణి ప్రతినిధి** జాతీయ లోక్ ఆదాలత్ లో భాగంగా శనివారము పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 1494 కేసులు రాజీ అయినట్లు పలాస జూనియర్ సివిల్ జడ్జి యూ. మాధురి తెలియజేసారు. ఈ సందర్భంగా పురస్కరించుకొని జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ సివిల్ దావాలు 11, ఎక్సైజ్ కేసులు51, మనోవర్తి కేసు1, గృహహింస కేసులు2, చెక్ బౌన్స్ కేసులు10, పెట్టీ కేసులు 1334, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు30, క్రిమినల్ కేసులో జరినామా విధించిన కేసులు 55, అని జూనియర్ జడ్జి తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీపీ రమేష్, కాశీబుగ్గ సీఐ రామకృష్ణ, కాశిబుగ్గ రూరల్ సీఐ, ఎక్సైజ్ సీఐ, న్యాయవాదులు పెద్ద ఎత్తున కక్షిదారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కక్షిదారులందరకు ఉచితంగా పులిహోర పంపిణీ చేశారు.

# గుమ్మలదొడ్డి అస్సాగో ఇథనాల్ పరిశ్రమ విస్తరణకు అనుమతులు ఇవ్వవద్దు

● అనుమతులపై ఈ నెల 14 న ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమం ఉంటుంది..

● ఉద్యమ నేత కర్నాకుల వీరాంజనేయులు.

**పలాస ప్రజావాణి ప్రతినిధి** తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం, గుమ్మలదొడ్డి గ్రామ పరిధిలో ఉన్న అస్సాగో ఇథనాల్ పరిశ్రమ లో రెండు నుండి మూడు లక్షల లీటర్ల ఆల్కహాల్ సామర్థ్యానికి పెంచే అనుమతుల విషయంలో ఈనెల 14న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నేపథ్యంలో అస్సాగో విస్తరణకు అనుమతించవద్దని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం గోకవరం మండలం, రంప ఎర్రంపాలెంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. అసాగో ఇథనాల్ పరిశ్రమ విస్తరణకు అనుమతులు ఇవ్వవద్దు అంటూ ప్రజలు నినదించారు. ఈ ధర్నాను ఉద్దేశించి వీరాంజనేయులు మాట్లాడుతూ గతంలో గోకవరం మండలం గుమ్మల దొడ్డి గ్రామపంచాయతీ పరిధిలో పర్యావరణాన్ని నాశనం చేసే,అసాగో ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజలపై, ఉద్యమ కారులపై కేసులు పెట్టి అణిచివేసి, ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా పరిశ్రమ నిర్మించారని గుర్తు చేశారు. ఇప్పటికే భూగర్భ జలాలు



అంతరించిపోతుంటే, కాలుష్యం పెరిగిపోతావుంటుంటే, ఇప్పుడు కొత్తగా రెండు లక్షల లీటర్ల ఆల్కహాల్ సామర్థ్యం నుండి మూడు లక్షల లీటర్ల సామర్థ్యం వరకు పెంచడానికి అనుమతులు కోరుతున్న నేపథ్యంలో పరిశ్రమ విస్తరణకు అనుమతులు ఇవ్వవద్దని డిమాండ్ చేశారు. పైగా ప్రజాభిప్రాయ సేకరణను ఫ్యాక్టరీ ప్రాంగణంలో పెడతామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలోనూ పోలీసుల నిర్బంధంతో ప్రజాభిప్రాయ సేకరణ జరిగిందని, ఇప్పుడు కూడా అదే జరిగే అవకాశాలు ఉన్నాయని విమర్శించారు. ప్రజాభిప్రాయ సేకరణను స్వేచ్ఛగా ఎటువంటి పోలీసుల నిర్బంధం లేకుండా గ్రామంలోనే నిర్వహించాలన్నారు. ఈ ఫ్యాక్టరీ వల్ల చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 3లక్షల లీటర్ల ఆల్కహాల్




సామర్థ్యం పెంచితే భూగర్భ జలాలు అడుగంటి సంక్షోభం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమ విస్తరణకు అనుమతులు ఇవ్వకపోవడం కాకుండా ఉన్న పరిశ్రమను కూడా రద్దు చేయాలని ప్రజల కోరుకుంటున్నారని అన్నారు. ప్రజాభిష్టంమేరకు అస్సాగో ఇథనాల్ పరిశ్రమ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు, పిడిఎస్యు (విజృంభణ) రాష్ట్ర కన్వీనర్ కడితి సతీష్,ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి)జిల్లా కన్వీనర్ రెడ్డి దుర్గాదేవి, గ్రామ నాయకులు గోలి ముసలయ్య, చింతపల్లి ముసలయ్య, నక్క రాఘవ, నరసమ్మ, వీర పండు, అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి మండలం బేగంపేటలో వరుస దొంగతనాలు

● వ్యవసాయ విద్యుత్ స్టార్టర్లు, కేబుళ్లపై దొంగల కన్ను.

● తీవ్ర ఆందోళనలో రైతన్నలు.





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూలై 11** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామంలో వరుస దొంగతనాలు చోటుచేసుకోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా వ్యవసాయ బోర్‌వెల్‌లకు ఏర్పాటు చేసిన విద్యుత్ స్టార్టర్లు,ఫ్యూజ్ క్యారియర్లు, విద్యుత్ పరికరాలను లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనాలకు పాల్పడుతున్నారు. తాజాగా గ్రామ శివారులోని అట్లకుంట మామిండ్ల వద్ద పలు వ్యవసాయ బోర్‌వెల్‌ల వద్ద అమర్చిన విద్యుత్ స్టార్టర్ బాక్సులను ధ్వంసం చేసి, అందులోని విలువైన పరికరాలను దుండగులు ఎత్తుకెళ్లారు. దీంతో రైతులు సాగునీటిని అందించలేక ఇబ్బందులు పడుతున్నారు. దొంగతనం జరిగిన ఆనవాళ్లు అక్కడ స్పష్టంగా కనిపిస్తున్నాయి. వ్యవసాయ పనులు కీలక దశలో ఉన్న సమయంలో ఈ ఘటనలు చోటుచేసుకోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరిగిన సాగు ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమపై దొంగతనాలు మరింత ఆర్థిక భారం మోపుతున్నాయని వారు వాపోతున్నారు. బేగంపేట గ్రామ పరిసర ప్రాంతాల్లో ఇటీవల తరచూ దొంగతనాలు జరుగుతున్నప్పటికీ, నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో పోలీసు గస్తీని పెంచడంతో పాటు వ్యవసాయ క్షేత్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. దొంగలను వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత రైతులకు జరిగిన నష్టంపై ప్రభుత్వం తగిన సహాయం అందించాలని గ్రామ రైతులు విజ్ఞప్తి చేశారు. వరుస దొంగతనాల నేపథ్యంలో బేగంపేట గ్రామంలో భయాందోళన వాతావరణం నెలకొంది.

# వేములవాడ రూరల్ మండలంలో బండి సంజయ్ జన్మదిన వేడుకలు

● ప్రభుత్వ ?హాస్పిటల్‌లో రోగులకు పండ్ల పంపిణీ

**ప్రజావాణి వేములవాడ టౌన్ 11 జులై 2026** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను వేములవాడ రూరల్ మండల బీజేపీ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన బండి సంజయ్ కుమార్.. కార్పొరేటర్, జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీగా, ప్రస్తుతం కేంద్ర మంత్రిగా అంచెలంచెలుగా ఎదిగారని కొనియాడారు. ఎంత ఉన్నత పదవులు చేపట్టినా ప్రజల పట్ల అంకితభావంతో పనిచేసే తత్వం ఆయనదన్నారు. పార్లమెంట్ పరిధిలోని ప్రజల సమస్యల



పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న బండి సంజయ్ కుమార్

ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని, రాజరాజేశ్వర స్వామి వారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఆయనపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య, పల్లికొండ నారాయణ, కార్యదర్శులు మందా రాజేందర్, గుమ్మడి శ్రీనివాస్, చిందం కుమార్, హనుమాజీపేట సర్పంచ్ జంకె మధు, బొల్లారం సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్, ఫాజుల్నగర్ ఉపసర్పంచ్ పోగుల రాకేష్, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌ఛార్జీలు, పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఉపాధి కోసం వెళ్లి తిరిగి వచ్చి..

● మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, వెల్గటూర్ జులై 11(ప్రజావాణి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని మొక్కట్రావుపేట గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్లిన యువకుడు, పని దొరక్కపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెల్గాటూర్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.... మొక్కట్రావుపేట గ్రామానికి చెందిన మేకల గణేష్ (25) తన భార్యతో కలిసి వారం రోజుల క్రితం ఉపాధి కోసం హైదరాబాద్ నగరానికి వెళ్లారు. అక్కడ పని దొరక్కపోవడంతో ఇద్దరూ తిరిగి స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో ఇంటికి చేరుకున్న గణేష్, ఉదయం 6 గంటల ప్రాంతంలో తన భార్యతో గొడవపడి, ఆమెను పుట్టింటికి పంపించివేశాడు. ఆ తర్వాత, మృతుడి తల్లి మేకల శాంతవ్వ పనుల నిమిత్తం బయటకు వెళ్లారు. మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి వచ్చి చూడగా, తన కుమారుడు గణేష్ ఇంట్లో ఉరి వేసుకుని విగతజీవిగా కనిపించాడు. పని దొరకలేదనే బాధతోనే తన కొడుకు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని తల్లి శాంతవ్వ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు వెల్గటూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ ఎస్సై రవీందర్ కుమార్ తెలిపారు.

# జీవితంపై విరక్తితో మహిళ ఆత్మహత్య

● రాపల్లిలో విషాదం

**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, గొల్లపల్లి జూలై 11 (ప్రజావాణి):** భర్త మరణాన్ని తట్టుకోలేక, ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురైన ఓ మహిళ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషాద సంఘటన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రాపల్లి గ్రామానికి చెందిన కల్లేపల్లి గౌతమి (32) కూలి పని చేస్తూ జీవనం సాగిస్తోంది. దాదాపు తొమ్మిది నెలల క్రితం ఆమె భర్త మహేష్ (హరీష్) ఆర్థిక ఇబ్బందులు భరించలేక గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. నాటి నుండి గౌతమి, భర్త మరణాన్ని తట్టుకోలేక తీవ్ర మానసిక వేదనకు గురవుతోంది. దీనికి తోడు ఆర్థిక ఇబ్బందులు కూడా తోడవడంతో జీవితంపై విరక్తి చెంది శనివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో రాపల్లిలోని తన నివాసంలో దూలానికి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి మారంపెల్లి రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## పాము కాటుకి మృతి చెందిన కుటుంబానికి సహాయం అందించిన కూనవరం తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు హెచ్ రవి



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం జూలై 11.** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం కూటూరు గట్టు కార్మెన్ కొండ గ్రామస్తులు నివసిస్తున్న కొండ రెడ్డి చెందిన సూట్రు సమ్మక్క ప్రియా 18. సంవత్సరాల అమ్మాయి ఇటీవల పాము కాటికి గురై మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కూనవరం తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎచ్చు రవి తన వంతు సహాయంగా ఆ కుటుంబానికి తన వంతు సహాయం తన వ్యక్తిగతంగా 5000 తమ కుటుంబానికి ఆర్థిక సహాయంగా వారి స్వగృహం కార్మెన్ కొండ స్వయంగా వెళ్లి వారి నివాసం దగ్గర బీములమ్మ లక్ష్మారెడ్డి తల్లిదండ్రులకు ఆర్థిక సహాయాన్ని ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో మీకు ఏ ఇబ్బంది ఉన్నా మా వంతు సహాయం తప్పకుండా చేస్తాము ఆమీ ఇవ్వడం జరిగింది చేరుకుని పిల్లలకు బిస్కెట్స్ ఫ్రూట్స్ని ఇవ్వడం జరిగింది

# ఎస్.ఐ.ఆర్. వేగవంతం చేయండి: ఆర్డీవో రవీందర్ రెడ్డి



**బీర్కూర్, జూలై 11 (ప్రజావాణి ప్రతినిధి):** బీర్కూర్ మండల కేంద్రంలో శనివారం ఆర్డీవో రవీందర్ రెడ్డి పర్యటించి గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితాను పారదర్శకంగా, తప్పులులేకుండా రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకుని, అవసరమైన పత్రాలను సమర్పించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమాన్ని వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో సవాయి సింగ్, గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, గిర్దావర్ శ్రీనివాస్ రెడ్డి, దుంపల రాజు, మండల రెవెన్యూ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదులో స్వయంగా పాల్గొన్న సర్పంచ్

● ఇంటింటికీ తిరిగి ఓటరు నమోదు ప్రక్రియను పర్యవేక్షించిన ముస్కుల నరేందర్ రెడ్డి.



**రామగిరి, మన సమగ్ర ప్రజావాణి జూలై 11** ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే మూలస్తంభమని పేర్కొంటూ, సుందిల్ల గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి స్వయంగా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని పలు వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ దేవాలయ కమిటీ చైర్మన్ కోర కొప్పుల సత్యనారాయణ గౌడ్, మాటూరి లక్ష్మణ్, శంకర్ లు కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు సహకరించారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతతో పాటు పేరు నమోదు చేయించుకోని అర్హులైన వారందరూ వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు సిబ్బందితో కలిసి దరఖాస్తుల పరిశీలన, వివరాల నమోదు ప్రక్రియను సర్పంచ్ నేరుగా పర్యవేక్షించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, అర్హులైన ఒక్కరూ కూడా ఈ అవకాశాన్ని కోల్పోవద్దని ఆయన పిలుపునిచ్చారు. గ్రామస్థులు సర్పంచ్ స్వయంగా కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించడం అభినంద నీయమని పేర్కొన్నారు. దీంతో గ్రామంలో ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రత్యేక చొరవ

● మున్సిపల్ ఛైర్మెన్ బిరుదు కృష్ణ

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 11,** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు -- విద్యార్థులకు అవగాహన, వార్డుల వారీగా నియామకం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆయన ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 15 వార్డుల్లో ఎస్ఐఆర్ ప్రక్రియపై విస్తృత అవగాహన కల్పించేందుకు విద్యార్థులను క్షేత్రస్థాయిలో వినియోగించేందుకు చర్యలు చేపట్టారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటరు నమోదు ఫారాల నింపడం, ప్రజలకు అవసరమైన సూచనలు అందించడం వంటి అంశాలపై వారికి వివరించారు. మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు వార్డుకు ఇద్దరు చొప్పున విద్యార్థులను నియమించారు. వీరు శనివారం నుంచే ఆయా వార్డుల్లో పర్యటిస్తూ ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు, ఓటరు





నమోదు దరఖాస్తుల నింపడంలో సహకరించనున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ఈ నెల 24తో ముగియనున్న నేపథ్యంలో, ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, కమిషనర్ తిప్పరాజు రమేష్ తెలిపారు. క్షేత్రస్థాయిలో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా బీఎల్ఓలపై పని భారం తగ్గడంతో పాటు ప్రజలకు కూడా మెరుగైన సేవలు అందనున్నాయని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత బీఎల్ఓలను లేదా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని సూచించారు. అవసరమైతే ఫోన్ ద్వారా సమాచారం అందించినా వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, 7వ వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్, 6వ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కౌన్సిలర్లు సిద్ధ తిరుపతి, కల్వల శంకరమ్మ ఓదెలు తదితరులు ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం:

● రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 11** భూ భారతి విజయవంతమైన అమలుకు భూ రీ-సర్వే కీలకం మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలి రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.60 చెల్లింపు సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలి ఆగస్టు 15 నాటికి ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందించాలి భూ రీ-సర్వే, సాదాబైనామా దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై శనివారం ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ పాల్గొన్నారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు అనుగుణంగా ఇంకా పూర్తిస్థాయిలో ఫలితాలు సాధించాల్సి ఉందన్నారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి భూ భారతిలో అవకాశం కల్పించినప్పటికీ, అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతి సమర్థవంతమైన అమలుకు భూ రీ-సర్వే తప్పనిసరి అని నిపుణులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలనువినియోగించుకోవాలని,







రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు. రీ-సర్వేకు అవసరమైన అత్యాధునిక పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేసి అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రతి నెల పురోగతిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తూ మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం రూ.10 కలిపి మొత్తం రూ.60 చెల్లిస్తామని తెలిపారు. చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జూలై 28లోపు విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులను రద్దు చేయాలని ఆదేశించారు. వారికి బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా చేపడతామని వెల్లడించారు. ప్రభుత్వ అవసరాలకు కొంత భూమి మాత్రమే సేకరించినప్పటికీ మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించి నోటీసులు జారీ చేయాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి తెలిపారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి మిగిలిన పనులకు అనంతరం నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనప్పటికీ పనులు ప్రారంభించని చోట్ల బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను త్వరగా పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హులను కూడా రెండో విడతలో చేర్చాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ, తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో రీ-సర్వేను నవంబర్‌లోపు, రెండో విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి-2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో సుమారు 41 వేల గుడిసెలను గుర్తించామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలని సూచించారు. సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలను స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్లతో కుట్టిస్తున్నామని తెలిపారు. జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు పంపిణీ చేసి, ఆగస్టు 15 నాటికి ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, రెవెన్యూ డివిజనల్ అధికారులు బి. గంగయ్య, సురేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇమామ్‌నగర్‌లో భక్తిశ్రద్ధలతో ముత్యాల పోచమ్మ విగ్రహా ప్రతిష్ఠ

● ఆలయ అభివృద్ధికి రూ.50 వేల విరాళం అందజేసిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

● కౌన్సిలర్ పావని పరమేష్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం

**జిన్నారం, జూలై 11(ప్రజావాణి):** సంగారెడ్డి జిల్లా జిన్నారం పురపాలక పరిధిలోని ఇమామ్‌నగర్ గ్రామంలో శ్రీ ముత్యాల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ.50 వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం స్థానిక కౌన్సిలర్ పావని పరమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని



ప్రారంభించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక చైతన్యం, సామాజిక ఐక్యత పెంపొందించడంలో దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. భవిష్యత్తులోనూ ఆలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, బీజేపీ మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మహేష్ యాదవ్, పూజారి రాజు, సురభి కుమార్ గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, హుస్సేన్, కత్తుల రమేష్, ఖదీర్, ఆదిరామకృష్ణ, శాంత వర్మ రెడ్డి, కృష్ణ గౌడ్, నరేందర్, నాగరాజు యాదవ్, రాములు, మంద రమేష్, విష్ణు, రాకేష్, సత్యనారాయణ, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, భీమ్‌రావు, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, నవీన్, శ్రీశైలం, భాస్కర్‌తో పాటు ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన ను తెలంగాణ లో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా మారుస్తాం...!

- డాక్టర్ గడల శ్రీనివాసరావు





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రారంభించినట్లు మాజీ హెల్త్ డైరెక్టర్, జనసేన రాష్ట్ర నాయకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు తెలిపారు. ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ఉద్యమాలకు, ప్రజా పోరాటాలకు, సామాజిక చైతన్యానికి చిరునామా అని పేర్కొన్న ఆయన, గోదావరి జలాలు, సింగరేణి బొగ్గు గనులు, అటవీ సంపద, ఖనిజ వనరులు, సారవంతమైన వ్యవసాయ భూములు వంటి అపార సహజ సంపద ఉన్నప్పటికీ జిల్లా అభివృద్ధిలో వెనుకబడటం పాలకుల రాజకీయ వైఫల్యానికి నిదర్శనమన్నారు. సహజ వనరులు ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల్సిన చోట, నిరుద్యోగం, సాగునీటి సమస్యలు, పారిశ్రామిక అభివృద్ధి లోపం, రైతుల ఇబ్బందులు, గిరిజన ప్రాంతాల నిర్లక్ష్యం ఇప్పటికీ కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, యువతకు ఉపాధి, రైతులకు భరోసా, మహిళలకు ఆర్థిక భద్రత వంటి హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు.హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాటిని వెంటనే అమలు చేసి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.జిల్లాలో గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగించే ప్రాజెక్టులు, సింగరేణి కార్మికుల సంక్షేమం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు గిట్టుబాటు ధర, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మెరుగైన వైద్య, విద్యా సదుపాయాలు వంటి అంశాలపై జనసేన నిరంతరం ప్రజల తరఫున పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.జనసేన పార్టీ కేవలం ఎన్నికల కోసం పనిచేసే పార్టీ కాదని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమాలు, ఆందోళనలు, ప్రజా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ప్రతి మండలం, ప్రతి గ్రామంలో పార్టీ కమిటీలను బలోపేతం చేసి యువత, మహిళలు, రైతులు, కార్మికులు, విద్యార్థులను జనసేనతో అనుసంధానం చేస్తామని వెల్లడించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సహకార సంఘాల ఎన్నికలు, తదుపరి అన్ని ప్రజాప్రతినిధుల ఎన్నికల్లో జనసేన పార్టీ సమర్థవంతంగా పోటీ చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలను ప్రజలు చూశారని, ఇప్పుడు నిజాయితీ, పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన రాజకీయాలకు అవకాశం ఇవ్వాల్సిన సమయం వచ్చిందన్నారు.నేడు కొత్తగూడెంలో నిర్వహించే ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా ఉద్యమాలపై రాష్ట్ర నాయకులు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు.ఈ సమావేశం ద్వారా జిల్లాలో జనసేనను మరింత బలోపేతం చేసే కార్యాచరణకు శ్రీకారం చుడతామని పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో ఖమ్మం అసెంబ్లీ ఇన్‌చార్జి మిరియాలు రామకృష్ణతో పాటు తుడుం ఉత్తమ్ రాజ్, భానోత్ దేవేందర్, సచ్చు శ్రవంత్ కన్నా, జగన్ మోహన్, తుమలపూడి గంగాధర్, శివరాత్రి రమణ కుమార్, కొమ్ము ఆచూత్, మైలవరపు మణికంఠ, శీలం వంశీ, డేవిడ్ రాజు, కట్ట రామకృష్ణ, పిట్టల కళ్యాణ్, కొప్పుల నిర్మల, విజయలక్ష్మి, పూలరావు, అనుముల నరేష్, బాలరాజు, ఉపేందర్, రాకేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- భూ భారతి విజయవంతమైన అమలుకు భూ రీ-సర్వేనే కీలకం
- మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలి
- రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.60 చెల్లింపు
- సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రెండు పడక గదుల ఇళ్ల పంపిణీని వేగవంతం చేయాలి
- భూ రీ-సర్వే, సాదాబైనామా దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రి



**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి 11 జులై.**భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ, తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగామెదక్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ నగేష్ , ఏడి ల్యాండ్ సర్వే కిషన్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు.ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు.ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యలను పరిష్కరించినప్పటికీ, అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం (లేదా) రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు.శుక్రవారం, ముఖ్యమంత్రి ఆయా గ్రామాల రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు.రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకొని, అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ. 50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జూలై 28లోపు విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. వారికి బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు.ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి, నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు.పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు అనంతరం నిధులు విడుదల చేయాలని ఆదేశించారు.నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని స్పష్టం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండో విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ క్రమంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్‌లోపు పూర్తి చేయాలని, రెండో విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి 2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు.అదే విధంగా తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ విపి గౌతమ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో సుమారు 41 వేల గుడిసెలను గుర్తించామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న రెండు పడక గదుల ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు.అలాగే సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల ఏకరూప దుస్తులన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో పాల్గొన్న

- కాంగ్రెస్ యువ నాయకుడు తాళ్ల కళ్యాణ్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 11:**భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ యువ నాయకుడు తాళ్ల కళ్యాణ్ శనివారం పోలింగ్ బూత్ నంబర్--47ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల, రెవెన్యూ సిబ్బందిని కలిసి తన ఓటరు నమోదు దరఖాస్తు ఫారాన్ని సమర్పించారు. అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియపై అక్కడి ఓటర్లతో మాట్లాడి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తాళ్ల కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి అత్యంత విలువైన హక్కు అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు లేదా మార్పులు అవసరమైతే వెంటనే సంబంధిత బీఎల్ఓలు లేదా ఎన్నికల సిబ్బందిని సంప్రదించి సరిచేసుకోవాలని సూచించారు.భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ నమోదు ఫారాలు అందజేస్తున్న ఎన్నికల సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), ప్రజాప్రతినిధులకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హుడూ ఓటు హక్కు కలిగి ఉండటంతో పాటు ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గంగుల సంధ్యారాణి, గంగుల సతీష్, బీఎల్ఓ రాజేశ్వరి, ఎన్నికల సిబ్బంది, స్థానిక ఓటర్లు పాల్గొన్నారు.

# మంజూరి అయిన CMRF 32 చెక్కులను గడపగడపకు వెళ్లి పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





ప్రజా నాయకుడు మెదక్ MLA మైనంపల్లి రోహిత్ గారు మంజూరు చేయించిన చెక్కులను98. 00500( 98 లక్షల 500 రూపాయలు )MLA మైనంపల్లి రోహిత్ గారు మరియు రాష్ట్ర నాయకులు మెదక్ మాజీ శాసనసభ్యులు గౌరవనీయులు మైనంపల్లి హనుమంతరావు గారి ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. పేద వర్గాలు ప్రైవేట్ దవాఖానాలలో చికిత్స చేయించుకుని బిల్లులు తడిసి మోపెడై బాధపడుతున్న వారికి చేయూతగా CMRF చెక్కులను మంజూరు చేయించి నేరుగా లబ్ధిదారుల ఇంటి దగ్గరికి వెళ్లి చెక్కులను అందిస్తున్నందుకు లబ్ధిదారులు హర్షం ప్రకటిస్తున్నారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్. దొంతి నరేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. మందు గుల. గంగాధర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బొజ్జ పవన్, కానుగు భూపతి రాజు, మేడి మధుసూదన్ రావు, చింతల నరసింహులు, వస్త్ర గల్లా బాలరాజ్, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్. ఓమర్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు

# తాళం వేసిన ఇంట్లో చోరీ.





**కోటగిరి/ప్రజావాణి:-**కోటగిరి మండల కేంద్రంలో తాళం వేసిన ఇంట్లో దుండగులు చోరీకి పాల్పడ్డాడు.ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.కోటగిరి మండల కేంద్రానికి చెందిన దొప్పలపూడి చందన తండ్రి శ్రీధర్ వయస్సు 34 సం.లు.ఆమె తేదీ 01.06.2026 సాయంత్రం 16:30 గంటలకు ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్ళింది.తేదీ 11.07.2026 ఉదయం 08:00 గంటలకు ఇంటికి వచ్చి చూసే సరికి వారి ఇంటి తాళం పగులకొట్టబడి ఉంది. గుర్తు తెలియని దొంగలు వారి ఇంటి లోని బీరువా తాళం పగులకొట్టి అందులో ఉన్న 2 తులాల బంగారు గొలుసు,కొంత నగదును దొంగిలించారు. దొంగిలించబడిన ఆస్తి విలువ సుమారు రూ.40,000 ఉంటుందన్నారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# SIR ప్రక్రియను వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి జులై :11**సంగారెడ్డి: ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియపై కోఆర్డినేటర్లు, మండల పార్టీ అధ్యక్షులు, బూత్ లెవల్ ఏజెంట్లతో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో SIR ప్రక్రియకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు.ఎన్యుమరేషన్ ఫారాలు అందుకున్న ప్రజలు వాటిని పూర్తి వివరాలతో భర్తీ చేసి సమర్పించేలా BLOలు సహాయం చేయాలని సూచించారు. ఈ ప్రక్రియలో BLOలకు బూత్ లెవల్ ఏజెంట్లు (BLAలు) పూర్తి సహకారం అందించాలని తెలిపారు.దీూాలు ఒకే చోట కూర్చొని విధులు నిర్వహించడం కాకుండా తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లాలని స్పష్టం చేశారు. దీూాలు ఒక ప్రాంతంలో మాత్రమే అందుబాటులో ఉంటే ఆ విషయం ప్రజలందరికీ ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. మ్యాపింగ్ ప్రకారం పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలకు సంబంధించి BLOలు, BLAల సహకారంతో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు SIRపై అవగాహన కల్పించి, ఫారాలను భర్తీ చేయించి తిరిగి స్వీకరించాలని సూచించారు.దేశవ్యాప్తంగా గతంలోనూ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం డిజిటలైజేషన్ ప్రక్రియ నిన్నటి వరకు కేవలం 12 శాతం మాత్రమే పూర్తయిందని, ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.SIR ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సూచించారు.కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు

# లేబర్ కోడులు, వి బి జి రామ్ జి పథకం, నూతన విత్తన చట్టాలను రద్దు చేయాలి

- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య.



**రాయపోల్/సిద్దిపేట్/జూలై 11(ప్రజావాణి)** కార్మికులను బానిసలుగా మార్చి మోసానికి గురిచేసే లేబర్ కోడులను రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయవద్దని, రాష్ట్రంలో కనీస వేతనం రూ.26 వేలు పెంచాలని, విబిజి రామ్ జి, నూతన విత్తన చట్టాలను రద్దు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగం కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నూతన చట్టాలను,పథకాలు రూపొందించడం జరిగిందని వాటికి వ్యతిరేకంగా కార్మికులు రైతాంగం ఉపాధి హామీ కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మికులకు సంక్షేమ పథకాలు నిర్వీర్యం చేశారని, కార్మిక శాఖ యజమాని మార్పులు చేశారన్నారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం ప్రజలకు ఉపాధి లభిస్తే వివిజి రాంజీ పథకంలో అనేక అడ్డంకులు సృష్టించి ఫోటోలు రావడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఖర్చు చేస్తేనే ఉపాధి హామీ నడిపిస్తామని చెప్పడం, అనేక పనులను ఉపాధి హామీ పథకం నుంచి తొలగించడంతో ప్రజలకు ఉపాధి హామీ పథకం దూరమైందన్నారు. మార్కెట్లో అనేక రకాల పత్తి నకిలీ విత్తనాలు అమ్ముతున్నారని నూతన విత్తన చట్టం వారికి బాసటగా నిలిచి రైతుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. యూరియా యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్ కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కనీస మద్దతు ధరా, స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వామి, సిఐటియు మండల నాయకులు నాగరాజు, రైతు సంఘం జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి,సిఐటియు నాయకులు నర్సింలు, బాబు, బాలరాజు, ప్రవీణ్, ప్రశాంత్, భరత్, బాలమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

● ఎంపీడీవో చందర్ నాయక్.



**కోటగిరి/ప్రజావాణి:-**ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పొతంగల్ మండల ఎంపీడీవో చందర్ నాయక్ పేర్కొన్నారు. శనివారం పోతంగల్ మండలం లోని కోడిచర్ల గ్రామంలో కొనసాగుతున్న సర్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చందర్ నాయక్ మాట్లాడుతూ. సమగ్ర ఓటర్ సవరణపై ప్రజలు ఆందోళన చెందవద్దని. నిజమైన ఓట్లను తొలగించే ఆస్కారం ఉండదని. 2002లో జరిగిన ఓటర్ సవరణ మరల ఇప్పుడు జరుగుతుందని అన్నారు. ఈ ఓటర్ సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెండే కవిత, గ్రామ కార్యదర్శి, బిఎల్వోలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా నూతనకార్యదర్శిగా మాదాసు వెంకట్ గౌడ్ నియామకం



**రాయపోల్ జూలై 11.(ప్రజావాణి):**భారతీయ జనతా పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యవర్గాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ ప్రకటించారు. దానిలో భాగంగానే మాదాసు వెంకట్ గౌడ్‌ను సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు శుక్రవారం అధికారిక ప్రకటన విడుదలైంది. జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి మాదాసు వెంకట్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు మాదాసు వెంకట్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో పార్టీకి మరింత బలం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సామాన్యుడికి అందని గుడ్డు.. కొండెక్కిన కోడిగుడ్డు ధరలు



**మంథని నియోజక వర్గం, జూలై 11, ప్రజావాణి:**కోడిగుడ్డు ధరలు రోజురోజుకూ పెరుగుతూ సామాన్యుడిపై అదనపు భారం మోపుతున్నాయి. ఒకప్పుడు పేదల నాన్‌వెజ్‌గా పేరొందిన గుడ్డు ప్రస్తుతం సామాన్యుడు కొనలేని స్థితికి చేరింది. బహిరంగ మార్కెట్లో ఒక్క కోడిగుడ్డు ధర రూ. 9కు చేరడంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరల పెరుగుదలతో మధ్యతరగతి, పేద కుటుంబాలు గుడ్ల వినియోగాన్ని తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా పిల్లలు, విద్యార్థులు, వృద్ధులకు అవసరమైన పోషకాహారం అయిన గుడ్డు అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. పెరుగుతున్న ధరలను నియంత్రించి, సామాన్యులకు అందుబాటు ధరల్లో కోడిగుడ్లు లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి.

● ఎమ్మార్వో గంగాధర్. ● ఎంపీడీవో విష్ణు.

● సర్ ప్రక్రియలో గ్రామస్థాయి ఆయా శాఖల సిబ్బంది భాగస్వామ్యం కావాలి.



**కోటగిరి/ప్రజావాణి:-**ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలనీ బిఎల్వోలకు కోటగిరి మండల ఎమ్మార్వో గంగాధర్ ఆదేశించారు. గ్రామస్థాయిలో ఉన్నటువంటి ఆయా శాఖల సిబ్బంది సర్ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని కోటగిరి మండల ఎంపీడీవో విష్ణు పేర్కొన్నారు. శనివారం కోటగిరి మండలంలోని ఆయా గ్రామాలలో కోటగిరి మండల ఎమ్మార్వో, ఎంపీడీవో ఇరువు కలిసి విస్తృతంగా పర్యటించి సర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో గంగాధర్, ఎంపీడీవో విష్ణు మాట్లాడుతూ. సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు సరైన అవగాహన కల్పించాలని. నిరక్షరాసులకు సిబ్బంది ఎన్యుమరేషన్ ఫారాలను పూరించాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలలో తప్పులు దొర్లకుండ ప్రక్రియను సజావుగా కొనసాగించాలని సూపర్వైజర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల సర్పంచుల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోలు, ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చొప్పరి సదానందం కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**ముత్తారం, మన సమగ్ర ప్రజావాణి జులై 11**ముత్తారం మండలం మాజీ జెడ్పీటీసీ, జిల్లాకాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం కుటుంబ సభ్యులను రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పరామర్శించారు. చొప్పరి సదానందం తండ్రి నిన్న అనారోగ్య కారణంతో మృతి చెందడంతో, వారి కుటుంబ సభ్యులను రామగుండం నియోజకవర్గ శాసనసభ్యుడు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్, రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, శనివారం ప్రత్యక్షంగా కలిసి పరామర్శించారు. వారి నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే, మేయర్ లతో కలిసి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం వైస్ చైర్మన్ పాతిపల్లి ఎల్లయ్య, మాజీ ఎంపీపీ మల్హార్ రావు, కార్పొరేటర్ మారెల్లి సుశీల, రాజిరెడ్డి, కార్పొరేటర్ డీటీ బాలరాజు, తాడ్చర్ల ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు, సీనియర్ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# భావితరాలకు ఓటు హక్కును అందించాల్సిన బాధ్యత మనపై ఉంది

■ భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో బిజెపి ప్రభుత్వం.

■ బిజెపి కుట్లను తిప్పి కొట్టడానికి యువత చైతన్యం కావాలి.

■ మండలంలో ఎస్ ఐ ఆర్ సమగ్ర ప్రక్రియ పరిశీలిన.

■ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్పర్సన్ జి వెన్నెల గద్దర్



**రాయపోల్ జూలై 11.,( ప్రజావాణి.)** ఎస్ ఐ ఆర్ సమగ్ర ప్రక్రియలో యువత, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొని భావితరాలకు ఓటు హక్కును అందించే బాధ్యత మనందరి పై ఉందని, నిర్లక్ష్యం చేస్తే కేంద్ర బిజెపి ప్రభుత్వం ఓట్లను తొలగించే అవకాశం ఉందని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్పర్సన్ గుమ్మడి వెన్నెల గద్దర్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం తిమ్మక్ పల్లి, రాయపోల్ గ్రామాలలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి పౌరునికి ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం ద్వారా బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించారని, అర్హులైన వారి ఓట్లు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఎలాంటి తప్పులు లేకుండా బిఎల్ఏలు దగ్గరుండి దరఖాస్తు ఫారాలు నింపి బిఎల్ఓ లకు అందించేలా చూడాలన్నారు. గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికీ నేరుగా అందేటట్లు చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించుకుంటూ గ్రామాలలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. భారత రాజ్యాంగం దేశ పౌరులందరికీ సమానమైన హక్కులను కల్పించిందని, ముఖ్యంగా మహిళలను చైతన్యం చేయడానికి అనేక హక్కులు కల్పించినప్పటికీ మనువాద బిజెపి పార్టీ రాజ్యాంగాన్ని తొలగించి మహిళలను వంటింటికే పరిమితం చేయాలని, మనుషులను మనిషిగా చూడని అసమానత రాజ్యాన్ని స్థాపించాలని చూస్తుందన్నారు. మనువాదుల కుట్రలను తిప్పి కొట్టి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజా యుద్ధనౌక గద్దర్ జీవితాంతం పోరాటం చేశారని ఆమె గుర్తు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను ఈనెల 24 లోపు పూర్తయ్యేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, రాష్ట్ర నాయకులు మద్దుల గాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పల్పనూరి ప్రభాకర్ రెడ్డి, పడాల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి పంచమి గణేష్, మండల అధ్యక్షులు జాల దుర్గాప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, సర్పంచులు రాజు, అశోక్ రెడ్డి, స్వామి, నాయకులు కిష్టారెడ్డి, పాల రామగౌడ్, కృష్ణ గౌడ్, గుంటి నర్సింలు, పుర్ర నర్సింలు, అనిల్ గౌడ్, కొంగరి దయాకర్, మాజీ ఎంపిటిసి స్వామి, దుర్గాప్రసాద్, స్వామి, నర్సింగరావు, యూసఫ్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా కోదాడ బస్టాండ్ నిర్మాణం..

● ఐదున్నర ఎకరాల స్థలంలో రూ 16.92 కోట్లతో నిర్మాణ పనులకు శంకుస్థాపన..

● రాష్ట్ర రవాణా, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి





**కోదాడ, జూలై 11/ ప్రజావాణి** కోదాడ నూతన బస్టాండ్ నిర్మాణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా, రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రవాణా, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి లు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ఐదున్నర ఎకరాల స్థలంలో రూ. 16.92 కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రయాణికుల సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వాణిజ్య సముదాయాలు, షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసేలా రూపుదిద్దుకోనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్టీసీ అభివృద్ధిలో డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రజలు సైతం ఆర్టీసీని తమ సొంత సంస్థగా భావించి ఆదరించాలని, ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కృషితో చిరస్థాయిలో గుర్తుండేలా నూతన బస్టాండ్ కు కృషి చేశారని అన్నారు. కోదాడ బస్ డిపో పరిధిలో 700 బస్సులు రోజుకు 30 వేల మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల మంది ప్రయాణికులలో 30 లక్షల మంది రూ. 11,400 కోట్ల విలువైన మహిళలు ఉచితంగా ప్రయాణించారని తెలిపారు. అలాగే దేశంలోనే మొదటిసారిగా మహిళా సమాఖ్యలకు బస్సులు ఇచ్చి వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నామన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మంత్రి పొన్నం ప్రభాకర్ నేడు రవాణా శాఖను సమర్థవం తంగా నడిపిస్తూ ఆర్టీసీని లాభాల బాట పట్టిస్తున్నట్లు కొనియాడారు. రాష్ట్రంలోనే ఎక్కడా ఇవ్వని నిధులను కోదాడ బస్టాండ్ కు ఇచ్చారని అన్నారు. మూడున్నర దశాబ్దాల కోదాడ నియోజకవర్గంలో తన అనుబంధం బలమైనదని వందల కోట్ల నిధులను వెచ్చించి నియోజకవర్గానికి తాగు సాగునీరు, వంద పడకల ఆసుపత్రి, జవహర్ నవోదయ స్కూల్, ఇంటిగ్రేటెడ్ స్కూల్, కొన్ని వేల ఎకరాలు నీరు అందించడానికి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలంగాణకు ముఖద్వారం అయిన కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొన సాగుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఇవ్వని నిధులను కోదాడ బస్టాండ్ కు ఇచ్చినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిధులతో కోదాడ బస్టాండ్ ను ఆధునిక ప్లాట్ ఫామ్ లతో ఎయిర్ పోర్ట్ ను తలపించేలా ఉంటుందని అన్ని వర్గాల ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు నిర్మాణం జరుగుతుందన్నారు. అనంతరం కోదాడ నుంచి వయా నరసింహుల గూడెం, మోతె ప్రయాణించే బస్సును వారు జెండా ఊపి ప్రారంభించి బస్సులో ప్రయాణించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ తిరుపతమ్మ, మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్టీసీ డీఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ దొడ్డ నారాయణరావు ప్రథమ వర్ధంతి

● ఉత్తమ కమ్యూనిస్టులుగా జీవితం గడిపిన దొడ్డ సోదరులు ఆదర్శప్రాయులు

● సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు





**చిలుకూరు జూలై 11(ప్రజావాణి):**తమ యావత్ జీవితాన్ని ఆదర్శ జీవితం గా గడిపినదొడ్డ నరసయ్య దొడ్డ నారాయణరావు ఆదర్శప్రాయులని వారి ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు, శనివారం సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో జరిగిన స్వాతంత్ర సమరయోధుడు ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శి మాజీ ఎంపీపీ దొడ్డ నారాయణరావు ప్రధమ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ దొడ్డా సోదరుల త్యాగం నిబద్ధత వల్ల చిలుకూరు గ్రామానికి ప్రతిష్ట పెరిగిందని వయస్సు పెరిగినప్పటికీ అన్ని ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని ఇవాళ్ళ ప్రపంచం యావత్తు కమ్యూనిస్టు పార్టీ వైపు చూస్తున్నదని ఇటీవల కాలంలో శ్రీలంకలో అధికారంలోకి వచ్చిందని అనేక దేశాలలో ముఖ్యంగా ప్రపంచంలోని 160 దేశాలలో ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అది ట్రంప్ కూడా కమ్యూనిస్టులు అంటే భయపడుతున్నాడని ఇటీవల కాలంలో అమెరికా నగరంలోని మేయర్ పదవిని కూడా కమ్యూనిస్టులు గెలుచుకున్నారని వారు ఈ సందర్భంగా ఉదాహరించారు. దోపిడీ లేని స్వార్ధం లేని ఒక నూతన సమాజం నిర్మించాలంటే అది కమ్యూనిస్టు పార్టీ వలనే సాధ్యమవుతుందని ఈ దేశంలో కమ్యూనిజం లేకుండా చేస్తామని గత 100 సంవత్సరాలుగా అనేకమంది అనేక ప్రయత్నాలు చేశారని వారంతా కాలగర్భంలో కలిసిపోయారని నేడు మోడీ కూడా కాలగర్భంలో కలిసేందుకు అన్ని రకాల గోతులు తవ్వుకొని సిద్ధం గా ఉన్నాడని వారి ఎద్దేవా చేశారు దొడ్డ నారాయణరావు ఒక ఆదర్శ నాయకుడిగా మచ్చలేని ప్రజా నాయకుడిగా పని చేశారని రాజకీయాలకు అతీతంగా కృషి చేసే వారని ప్రజా ఉద్యమాలలో కీలకపాత్ర పోషించారని ఏ పార్టీ నాయకులైనా నారాయణరావు గౌరవించారు ఈ దేశంలో ఈ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ కృషి గొప్పదని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల వద్దకు తీసుకొని పోవలసిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నిలబెట్టుకొని అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి పై ఉన్నదని వారు అన్నారు .జిల్లా సిపిఐ కార్యదర్శి స్వాగతం ఉపన్యాసం చేయగా మండల సిపిఐ కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించిన ఈ సభకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ గాని ప్రభాకర్ గన్నా చంద్రశేఖర్ యల్లావుల రావు కంబాల శ్రీనివాస్ సాహెబ్ అలీ బద్దం కృష్ణారెడ్డి నంద్యాల రామిరెడ్డి దేవరశీ మల్లేశ్వరి బత్తినేని హనుమంతరావు డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు బూర వెంకటేశ్వర్లు చేపూరి కొండలు దొడ్డ నారాయణరావు కుమారుడు దొడ్డ రమేష్ బాబు దొడ్డ శ్రీధర్ దొడ్డ ఝాన్సీ డాక్టర్ అందే సత్యం డాక్టర్ జాస్తి సుబ్బారావు రావెళ్ల సీతారామయ్య సిపిఐ సర్పంచులు మండవ జయమ్మ గుగులోతు లలిత కడియాల పద్మ వాడ కొప్పుల ఉమా పోతురాజు సత్యనారాయణ మున్సిపల్ కౌన్సిలర్ కాటంరాజు చిలువేరు ఆంజనేయులు మరియు దొడ్డ నారాయణ రావు గారి కుటుంబ సభ్యులు పార్టీ ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు కొండ కోటయ్య దొడ్డ వెంకటయ్య రెమిడల రాజు పిల్లుట్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు,

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- మంథని మార్కెట్ ఏరియా, ప్రభుత్వ ఆసుపత్రి, సమీకృత కార్యాలయాల సముదాయం, రావులచెరువు ద అభివృద్ధి పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్






**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 11, ప్రజావాణి:** మంథని పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మంథని పట్టణంలో నిర్మించనున్న మార్కెట్ ఏరియాను, సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయాన్ని, నూతనంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని, రావులచెరువు పునరుద్ధరణ పనులను, రావులచెరువు సమీపంలో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లాలోని సుమారు 40 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం, భోజనం అందించేందుకు ఏర్పాటు చేస్తున్న హరే కృష్ణ గోదాముల ఏర్పాటును పరిశీలించి అధికారులతో పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని, ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని అన్ని పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా నిర్ణీత గడువులోపు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంథనిలో నిర్మిస్తున్న మార్కెట్ ఏరియా, సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం, మార్కెట్ ఏరియాలో 100 ఫీట్ల రోడ్డు పనులను పరిశీలించి తరగతి గతిన పూర్తి చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. రావులచెరువు పునరుద్ధరణ పనులను నాణ్యతతో పూర్తి చేసి చెరువును సంరక్షించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా డ్రైనేజీ నీరు ఎట్టి పరిస్థితుల్లోనూ రావులచెరువులోకి చేరకుండా శాశ్వత ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం హరే కృష్ణ గోదాముల ఏర్పాటును పరిశీలించిన కలెక్టర్, జిల్లాలోని సుమారు 40 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం, భోజనం అందించే కార్యక్రమానికి అవసరమైన మౌలిక వసతులు, నిల్వ సదుపాయాలు, పంపిణీ ఏర్పాట్లు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనులను వేగంగా పూర్తి చేసి కార్యక్రమాన్ని సకాలంలో ప్రారంభించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పరిశీలనలో మంథని మున్సిపల్ చైర్మన్ వి. శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, కౌన్సిలర్ పెంటరాజు, ఆర్డీవో సురేష్, తహసిల్దార్ ఆరిఫుద్దీన్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# షాబాద్‌లో విషాద ఘటన.. ఆరుగురు మృతి

- పోక్సో కేసు నేపథ్యంలో చోటుచేసుకున్న సంఘటనపై ముమ్మర దర్యాప్తు






**షాబాద్, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో చోటుచేసుకున్న విషాద ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఒకే ఘటనలో ఆరుగురు మృతి చెందిన సంఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు గురిచేసింది. మృతుల్లో చిట్యాల రుక్కమ్మ (65), చిట్యాల లక్ష్మీ (45), 17 ఏళ్ల మైనర్ బాలిక, పార్వతి సరిత (30), పరీక్షిత్ (3), దైవిక్షిత్ (2) ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి రాజు కుమార్ (28) అనే వ్యక్తిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తుండగా, అతని కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడిపై గతంలో పోక్సో కేసు నమోదైనట్లు సమాచారం. పోలీసుల వివరాల ప్రకారం, మే 16న బాలిక తల్లి చిట్యాల లక్ష్మీ ఫిర్యాదు చేయగా, అదే రోజు కేసు నమోదు చేశారు. అనంతరం జూన్ 12న నిందితుడికి బెయిల్ మంజూరైంది. జూన్ 16న అతడు షాబాద్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయినట్లు తెలుస్తుండగా, జూన్ 17న అతనికి కౌన్సెలింగ్ నిర్వహించినట్లు సమాచారం. ఘటన విషయం తెలిసిన వెంటనే సీపీ తరుణ్ జోషి, డీసీపీ యోగేష్ గౌతమ్‌తో పాటు పోలీసు ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు నిర్వహించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు గల కారణాలపై కుటుంబ విభేదాలు, పాత కక్షలు లేదా ఇతర అంశాల కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఒకే ఘటనలో ఆరుగురు మృతి చెందడం షాబాద్ ప్రాంతాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు.

# ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయండి:

- మున్సిపల్ కౌన్సిలర్ ఈర్ల స్వరూప--సురేందర్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 11** 7వ వార్డులో ముమ్మరంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)–2026 కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా 7వ వార్డులో ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను అధికారులు, ప్రజాప్రతినిధులు వేగవంతం చేశారు. మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప--సురేందర్ గత వారం రోజులుగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు)తో కలిసి వార్డులో ఇంటింటికీ పర్యటిస్తూ సర్వే నిర్వహిస్తున్నారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, ఇతర సవరణలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తూ, దరఖాస్తు ఫారాలు నింపడంలో ప్రత్యక్షంగా సహకరిస్తున్నారు. ఈ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించేందుకు శనివారం పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, తహసీల్దార్ రాజయ్య 7వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఈర్ల స్వరూప--సురేందర్ అధికారులను శాలువాతో సత్కరించారు. అనంతరం వారితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఓటరు నమోదు ప్రక్రియలో ప్రజలు ఎదుర్కొంటున్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఈర్ల స్వరూప మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని అన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)–2026లో భాగంగా ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రతి అర్హుడైన పౌరుడు సద్వినియోగం చేసుకుని, తమ వివరాలను నమోదు లేదా సరిచేసుకోవాలని కోరారు. ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు జూలై 24 చివరి తేదీగా నిర్ణయించారని, గడువులోగా ప్రతి ఒక్కరూ తమ దరఖాస్తులను సమర్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు రజిత, ఉమారాణి, వార్డు ఆఫీసర్ అశ్విత, వార్డు నాయకులు కట్ల అన్వేష్, అనాజ్ ఈశ్వర్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెర్ల కోల్ బ్లాక్-2ను సందర్శించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ




**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 11, ప్రజావాణి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తాడిచెర్ల కోల్ బ్లాక్–2 మైన్ ప్రాజెక్టును పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సింగరేణి అధికారులతో కలిసి శనివారం సందర్శించారు. ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించిన ఆయన, ఎన్ని గ్రామాలు ప్రభావితమవుతున్నాయి, ఎంత మంది భూములు కోల్పోతున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, తాడిచెర్ల కోల్ బ్లాక్–2కు అవసరమైన పర్యావరణ అనుమతులను కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన మంజూరు చేసి, మూడు నెలల్లో మైన్ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. తాడిచెర్ల మైన్ పేరుతో రాజకీయాలు చేయకుండా ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ మైన్ ప్రారంభమైతే ప్రాంతీయ అభివృద్ధితో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, సింగరేణి టర్నోవర్ సుమారు రూ. 50 వేల కోట్ల మేర పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే తాడిచెర్ల మైన్ ప్రారంభాన్ని పురస్కరించుకుని సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపుపై కేంద్ర మంత్రి హామీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పెద్దపల్లి జిల్లాకు స్వాగతం పలుకుతూ, సింగరేణి కార్మికులకు కేంద్రం ప్రత్యేక కానుక ప్రకటించాలని ఎంపీ కోరారు.

# అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్స్‌లో మూడు రోజుల ఉచిత ప్రత్యేక మహిళా గైనకాలజీ ఆరోగ్య శిబిరం

- ప్రముఖ ప్రసూతి స్త్రీ వ్యాధుల నిపుణురాలు డా. రమ్య దాస్యం (ఎం బి బి ఎస్. డి జి ఓ)




**జమ్మికుంట జూలై 11 (ప్రజావాణి)** మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యానికి పునాది ఈ లక్ష్యంతో అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్స్, వరంగల్ ఆధ్వర్యంలో జూలై 13, 14, 15 తేదీలలో మూడు రోజుల పాటు ఉచిత ప్రత్యేక మహిళా గైనకాలజీ ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించిందిఈ శిబిరంలో ప్రముఖ ప్రసూతి స్త్రీ వ్యాధుల నిపుణురాలు డా. రమ్య దాస్యం (ఎం బి బి ఎస్ డి జి ఓ) ఫెల్లో ఇన్ ఇన్ ఫర్టిలిటీ ఫెల్లో ఇన్ డైగోనొస్టిక్ ఆపరేటివ్ హైడ్రోస్ట్రోపీ పాల్గొని మహిళలకు సమగ్ర వైద్య సేవలు అందించనున్నారుఈ సందర్భంగా పీసీఓడీ పీరియడ్స్ సమస్యలు సంతానలేమి వైట్ డిశ్చార్జ్ ఫైబ్రాయిడ్స్ గర్భాశయ సంబంధిత వ్యాధులు మెనోపాజ్ సమస్యలు వంటి మహిళల్లో తరచుగా కనిపించే అనారోగ్య సమస్యలకు నిపుణుల సలహాలు అవసరమైన చికిత్సలుఅందించబడతాయిఅలాగే శిబిరానికి హాజరయ్యే మహిళలకు హిమోగ్లోబిన్ పరీక్ష రాండమ్ బ్లడ్ షుగర్ పరీక్ష అవసరమైతే వైద్యుల సూచన మేరకు అల్ట్రాసౌండ్ పెల్విస్ స్కాన్ ఉచితంగా నిర్వహించబడుతుంది శిబిరం ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ కొత్తపేట క్రాస్ రోడ్ వరంగల్‌లో నిర్వహించబడుతుంది మహిళలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది శిబిరంలో పాల్గొనదలిచిన వారు ముందస్తు నమోదు కోసం 9459875555 నంబర్‌ను సంప్రదించవచ్చుఅపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్స్

# మంథని 10, 11వ వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ పర్యటన




**మంథని నియోజకవర్గం, జూలై 11, ప్రజావాణి:** మంథని మున్సిపాలిటీ పరిధిలోని 10వ, 11వ వార్డుల్లో శనివారం మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ వార్డు సందర్శన నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. వార్డుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇంటి చెత్తను రోడ్లపై లేదా బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి అందజేసి సహకరించాలని సూచించారు. పరిశుభ్రమైన పట్టణ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, యెల్లంకి వంశీధర్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఎరుకల రమేష్, జంభోజు సమ్మయ్య, సానిటేషన్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని

- కీసర ఆర్డీఓ నల్లా వెంకట్ రెడ్డి,డిప్యూటీ కమిషనర్ శైలజతో కలిసి డిజిటైజేషన్ పర్యవేక్షణ




**మేడిపల్లి జూలై 11(మన ప్రజావాణి)** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్ర మంలో భాగంగా జరుగు తున్న డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కీసర ఆర్డీఓ నల్లా వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఆయన డిప్యూటీ కమిషనర్ శైలజ,అధికారులతో కలిసి డిజిటైజేషన్ పర్యవే క్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల జాబితాలో ఈ నెల 24 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని అన్నారు. ఇంటింటి సర్వే,బూత్ స్థాయి అధికారుల పనితీరు,పేర్ల నమోదు,తొలగింపు,సవరణ ప్రక్రియలను ఖచ్చితంగా నిర్వహించాలనిసూచించారు. మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని త్వరితగతిన పూర్తి చేసి ఈ నెల 24 నాటికి డిజిటైజేషన్ 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఏ ఒక్క అర్హుడు ఓటు హక్కు కోల్పోకుండా,అనర్హులు జాబితాలో చేరకుండా అధికారులు కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఎన్యు మరేషన్ ఫారం అందజేసిన వారందరినీ ముసాయిదా జాబితాలో చేరుస్తామని, విచారణ లేకుండా ఎవరి పేరునూ తొలగించబోమని స్పష్టం చేశారు. తుది జాబితాపై అసంతృప్తి ఉంటే జిల్లా మేజిస్ట్రేట్ కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణలో భాగంగా ఏ కేంద్రంలో 200 మందికి మించి ఓటర్లు ఉండక వాడదని ఆదేశించారు. డిప్యూటి కమిషనర్ మాట్లాడుతూ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఎన్యుమరేషన్ ఫారాల డిజివైజేషన్ శాతం పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన ఫారాలు ఈరోజేపంపిణీ పూర్తి చేసి డిజిటైజేషన్ వేగవంతంచేస్తామన్నారు. ఈసీ ఆదేశాల ప్రకారం ఎలాంటి పొరపాట్లు లేకుండా కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని,మ్యాపింగ్ డేటా ఆధారంగా ఫారాలను సరిచూసి డిజిటైజేషన్ వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ వెంకటేశ్వర్లు,అధికారులు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి తహసిల్దార్ ధ్రువ కుమార్



**చిలుకూరు జూలై 11: (ప్రజావాణి):** అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు ఎస్ఐఆర్ ద్వారా నమోదు చేసుకోవాలని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ కార్యక్రమాన్ని తప్పు లేకుండా నిర్వహించాలని, తహసిల్దార్ ధ్రువ కుమార్ అన్నారు. శనివారం స్థానికంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటు నమోదు కార్యక్రమాన్ని బిఎల్ వో లు ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ,మండలంలో ఇప్పటికే 11 వేలకు పైగా ఆన్లైన్లో చేసినట్లు తెలిపారు,ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఈనెల 24తో ముగియనుందని అర్హులైన ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని సూచించి నమోదు ప్రక్రియను బి ఎల్ వో లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్వేత బి ఎల్ వో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల బస్టాండ్
# డ్రైనేజీ పనుల్లో వివక్ష?..

- అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం..
- సమాచారం ఇవ్వకుండా పనుల ప్రారంభం..
- ఒకచోట కార్మికులు, మరోచోట జేసీబీతో తవ్వకాలు.






**రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి**

జిల్లా కేంద్రంలోని బస్టాండ్ పరిసరాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు అధికారులు పనులు ప్రారంభించారు. అయితే స్థానిక నివాసులు, దుకాణదారులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే పనులు చేపట్టడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది.

వర్షాకాలంలో డ్రైనేజీల్లో నీరు నిలిచి రోడ్డుపైకి రావడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పనులు చేపట్టడం స్వాగతించదగ్గ విషయమేనని స్థానికులు చెబుతున్నారు. అయితే పనుల నిర్వహణలో సమానత్వం పాటించడం లేదని ఆరోపిస్తున్నారు. పక్కన ఫుట్‌పాత్ వద్ద ఎలాంటి డామేజ్ జరగకుండా కార్మికులతో జాగ్రత్తగా పనులు నిర్వహిస్తుండగా, పక్కనే ఉన్న ఇతర దుకాణాల ముందు భారీ జేసీబీతో తవ్వకాలు చేపడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. జేసీబీతో తవ్వడం వల్ల దుకాణాల ముందు ఉన్న నిర్మాణాలు, ఫుట్‌పాత్‌లు దెబ్బతినే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఒకే పనికి ఒకచోట కార్మికులను, మరోచోట జేసీబీని ఉపయోగించడం ఎందుకని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కొందరి ఆస్తులకు ఎలాంటి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, మరికొందరి వద్ద అలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని వారు అంటున్నారు.

డ్రైనేజీ పనులు చేపట్టే ముందు ప్రజలకు సమాచారం ఇవ్వాలని, అందరినీ ఒకే కోణంలో చూసి సమన్యాయంతో వ్యవహరించాలని, ఎవరికి నష్టం కలగకుండా పనులు పూర్తి చేయాలని స్థానిక నివాసులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## ముందస్తు సమాచారం ఇవ్వలేదు



"బస్టాండ్‌లో దుకాణాల తొలగింపు పనులను స్థానికులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ప్రారంభించడం సరైంది కాదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జేసీబీతో తొలగింపు పనులు చేపట్టడం వల్ల కొందరి దుకాణాలకు నష్టం జరుగుతుండగా, మరికొందరి విష యంలో మాత్రం జాగ్రత్తలు తీసుకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు. అధికారులు అందరికీ ఒకే విధంగా న్యాయం జరిగేలా, ఎలాంటి వివక్ష లేకుండా సమన్వయంతో వ్యవహరించి పనులు కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు."

స్థానికుడు,సిరిసిల్ల

# అభిషేకం చేస్తే నీలిరంగులో మారే పాలు- రాహు దోషాలను తొలగించే నవగ్రహ క్షేత్రం- నాగనాథ స్వామి విశేషాలివే!





తమిళనాడులో నవగ్రహాలకు ప్రత్యేకంగా ఆలయాలు ఉన్న విషయం తెలిసిందే! నవగ్రహాల క్షేత్రాల దర్శనం వల్ల కొన్ని వేల జన్మల నుంచి పీడిస్తున్న గ్రహదోషాలు తొలగుతాయని పురాణాలు చెబుతున్నాయి. ఎందరో పురాణ పురుషులు ఈ నవగ్రహాల క్షేత్రాలను సందర్శించి గ్రహదోషాలు నుంచి విముక్తి పొందిన కథలు ఆధ్యాత్మిక గ్రంథాలలో కోకొల్లలుగా ఉన్నాయి.

**శాస్త్రీయ విజ్ఞానానికి అందని రహస్యాలు**

హిందూ సంప్రదాయం దేవీదేవతలతో పాటు నాగపాములకు కూడా ప్రత్యేక స్థానం ఉంటుంది. మన పురాణాల్లో కూడా నాగలోకం, నాగినీలు నాగదేవలు, నాగమణి ప్రస్తావన వినిపిస్తూనే ఉంటుంది. అయితే అవన్నీ ఒట్టి అభూతకల్పనలే అని కొట్టిపడేసే హేతువాదులు కూడా ఉన్నారు. అయితే శాస్త్రీయ విజ్ఞానానికి అందని వింతలు, శాస్త్రజ్ఞులు చెందించని రహస్యాలు ఉన్న దేవాలయాలు భారతదేశంలో ఎన్నో ఉన్నాయి.

**సైన్స్ కు అందని అద్భుతాలు మన ఆలయాలు**

ఎందరో శాస్త్రజ్ఞులు, ఎన్నో పరిశోధనలు చేసి కొన్ని ఆలయాలు సైన్స్ కు అందని అద్భుతాలు అని తేల్చి చెప్పిన విషయాన్ని ఇక్కడ గుర్తుంచుకోవాలి. అలాంటి ఆలయాల్లో ఒకటి రాహువు ఆలయం. రాహువుకు చెందిన ఈ ఆలయం నాగనాథస్వామి ఆలయంగా ప్రసిద్ధి చెందింది. తమిళనాడులోని తొమ్మిది నవగ్రహ ఆలయాలలో ఒకటైన ఈ ఆలయం కుంభకోణం నగరం నుంచి తూర్పు దిక్కున 7 దూరంలో ఉన్న తిరునగేశ్వరంలో ఉంది.

**తిరునగేశ్వరం నాగనాథ ఆలయ విశేషాలు**

తిరునగేశ్వరం నాగనాథస్వామి ఆలయంలో పరమేశ్వరుడు నాగనాథస్వామిగా తన సతి గిరిగుజాంబికతో కలిసి వెలసి ఉన్నాడు. ఈ క్షేత్రంలో ప్రధాన దైవమైన నాగనాథస్వామికి ఇరువైపులా సరస్వతి, లక్ష్మీదేవి వెలసి విశేషం.

**భార్యలతో వెలసిన రాహువు**

తిరునగేశ్వరం నాగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక మందిరంలో వెలసిన రాహు భగవానుని దర్శించుకోవచ్చు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఇక్కడ రాహువు ఇద్దరు భార్యలు నాగకన్ని, నాగవల్లితో కలిసి దర్శనమిస్తాడు. రాహువు ఒక శాపం నుంచి విముక్తి పొందటానికి ఈ ఆలయంలో శివుని పూజించాడని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. సాధారణంగా ఇతర నవగ్రహ దేవాలయాలలో రాహువు సర్ప ముఖంతో దర్శనమిస్తే, నాగనాథ్ స్వామి ఆలయంలో మాత్రం రాహువు మానవ ముఖాన్ని కలిగి ఉండటం విశేషం. జ్యోతిష్య శాస్త్రం రాకారం నాగ దోష పరిహారం చేసే ఒకే ఒక్క ఆలయంగా ఈ ఆలయం ప్రసిద్ధి చెందింది.


**ఆకట్టుకునే చోళుల నిర్మాణ శైలి!**

ఈ ఆలయంలో రాహుభగవానుని విగ్రహం నైరుతి మూలలో ఉంది. ఆలయ ప్రాంగణంలో కొన్ని మండపాలు, బురుజుల గోపురాలు, ఎత్తైన ప్రాకారాలు ఉన్నాయి. చూడటానికి కోట గోడల్లా ఉండి, బయటి ప్రాకారాలతో కలసి ఉన్న 4 ప్రవేశ బురుజులను చూడవచ్చు. దక్షిణం వైపున 4 మండపాలతో కూడి చుట్టూ రథం రూపంలో 100 స్థూపాల మండపం ఉన్న ఒక చెరువును చూడవచ్చు. ఈ ఆలయ నిర్మాణం చోళుల శైలిని పోలి ఉంటుంది.

**నీలిరంగులో మారే పాలు**

ఈ ఆలయంలో ప్రధానంగా పూజలందుకుంటున్నది రాహువు. నాగదోషంతో బాధపడేవారు రాహుకాలంలో రాహువు విగ్రహం మీద పాలు పోస్తే, అవి నీలి రంగులోకి మారి, కిందకు జారి పడిన తర్వాత మళ్ళీ తెల్లని పాల రంగులోకి మారతాయి. రాహు దోషం ఉన్నవారు, నాగ దోషం ఉన్నవారు ఈ ఆలయంలో రాహుకాలంలో రాహుభగవాన్ కి పాలాభిషేకం చేస్తున్నప్పుడు ఆ పాలు కంఠం నుంచి దిగగానే, గొంతు వద్ద నీలం రంగు గా మారుతుంది. అనంతరం ఆ పాలు నేలపై పడినప్పుడు తెల్లగా కావడం విశేషం. ఈ వింతను చూడడానికి రాహుకాలంలో భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారు. రాహువు విగ్రహంపై పోసిన పాలు నీలిరంగులోకి మారి ప్రతి ఒక్కరికి కనబడటం ఈ ఆలయం లోని ఒక ముఖ్య విశేషం.నాగమణినే కారణమా?ఇలా పాలు నీలి రంగులోకి మారడానికి నాగమణినే కారణమని పురాణాల కథనం. విష్ణు పురాణం, గరుడ పురాణంలో కూడా ఈ నాగమణి ప్రస్తావన ఉంది.ఎలా చేరుకోవాలి?ఎంతో మహిమాన్విత మైన ఆలయాన్ని దర్శించుకోవడానికి వెళ్లాలంటే శనివారం ఉదయం 9 గంటల నుంచి 10:30 లోపు కానీ, ఆదివారం సాయంత్రం 4 గంటల నుంచి 6:30 మధ్యలో కానీ వెళ్లాలి. కుంభకోణం వరకు దేశంలో అన్ని ప్రాంతాల నుంచి రైలు సౌకర్యాలున్నాయి. అక్కడ నుంచి 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరునగేశ్వరం ఆలయానికి సులభంగా చేరుకోవచ్చు.మనం కూడా తిరునగేశ్వరం ఆలయాన్ని సందర్శించి సకల గ్రహ దోషాలు నుంచి విముక్తి పొందుదాం.ఓం రాహవే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే

# "మైక్రో హ్యాబిట్స్" ట్రై చేస్తారా? - ఆరోగ్యకరమైన జీవనశైలికి హెల్ప్? అవుతాయట!



మనం ఒకే రోజులో కొండను తవ్వలేం కానీ, రోజూ ఒక చిన్న రాయిని తీసి పక్కన పడేయవచ్చు కదా. మైక్రో హ్యాబిట్స్ కూడా సరిగ్గా ఇదే చేస్తాయి. దీనివల్ల వచ్చే ఫలితాలు కూడా అలాగే ఉంటాయట. ఈ చిన్న అలవాట్లే భవిష్యత్తులో పెద్ద లక్ష్యాలను సాధించడానికి తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి, దీర్ఘకాలిక లక్ష్య సాధనకు ఇవి ప్రేరణగా నిలుస్తాయట. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!

ఉదయం నిద్రలేవగానే బెడ్ సర్దుకోవడం : చాలామంది దీనిని ఒక చిన్న పనిగా భావిస్తారు. కానీ, ఇది మెదడుపై గొప్ప ప్రభావాన్ని చూపిస్తుందంటున్నారు నిపుణులు. నిద్ర లేచిన వెంటనే బెడ్?ను నీట్?గా సర్దడం వల్ల, రోజు ప్రారంభంలోనే ఒక పనిని విజయవంతంగా పూర్తి చేశారనే భావన కలుగుతుందని చెబుతున్నారు. ఇది మెదడుకు ఒక పాజిటివ్ సిగ్నల్?ను పంపి, రోజంతా మిగిలిన పనులను కూడా క్రమశిక్షణతో పూర్తి చేయడానికి ఉత్సాహాన్ని ఇస్తుందని పేర్కొంటున్నారు.


కళ్ల కింద డార్క్ సర్కిల్స్ వచ్చాయా – ఈ టిప్స్ పాటిస్తే బెటర్ అంటున్న ఎక్స్‌పర్ట్స్?!

వ్యాయామం : పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా ఎవరికైనా ఆరోగ్యం ఎంతో అవసరం. కొందరైతే గంట వ్యాయామం చేయాలని తీర్మానించుకుంటారు. కానీ, రెండు రోజులు చేసి మూడో రోజు ఆపేస్తారు. ఇలాంటప్పుడు తక్కువ సమయంలో 10 నిమిషాల పాటు నడవడం అలవాటు చేసుకోవాలంటున్నారు నిపుణులు. ఆ తర్వాత మెల్లగా సమయాన్ని పెంచుకుంటూ వెళ్లొచ్చని సూచిస్తున్నారు.

మంచినీళ్లు : మనలో చాలా మంది మంచినీళు తాగడాన్నీ నిర్లక్ష్యం చేస్తుంటారు. కాస్త ఆకలిగా అనిపించగానే ఏదైనా తినాలని అనుకుంటారు. కానీ, నీళ్లు తాగాలని మాత్రం ఆలోచించరు. అలాగే, కాఫీ/టీ, కూల్?డ్రింకులు తాగాలనిపించినప్పుడు నీళ్లు తాగుతుండాలని నిపుణులు సూచిస్తున్నారు. దీంతో మిగతా పానీయాలను నియంత్రించడంతో పాటు సరిపడినన్ని నీళ్లు తీసుకోవచ్చని సలహా ఇస్తున్నారు. అలాగే ఏకాగ్రత కుదరనప్పుడు, అలసటగా, చిరాగ్గా అనిపించినప్పుడు కాసిన్ని నీళ్లు తాగితే మంచిదని పేర్కొంటున్నారు.

ఎక్కువసేపు కూర్చుని పనిచేసేటప్పుడు : ఆఫీస్ పనిలో లేదా చదువులో పడి గంటల తరబడి ఒకే చోట కూర్చోవడం వల్ల వెన్నునొప్పి, మెడనొప్పి, బద్ధకం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే గంటకు ఒకసారి కాసేపు నడవడం మంచిదని సూచిస్తున్నారు. లేకుంటే చేతులను పైకి చాచడం, మెడను తిప్పడం లేదా కాస్త ముందుకు వంగడం వంటి సాధారణ స్ట్రెచింగ్స్ చేయాలని సలహా పెంచి, అలసటను దూరం చేస్తుందంటున్నారు. తెలియజేస్తున్నారురాత్రి పడుకునే ముందు : చాలామంది ఉదయం లేవగానే ఈ రోజు ఏం చేయాలి అని ఆలోచిస్తూ, సమయాన్ని వృథా చేస్తుంటారు. అందుకే, పడుకునే ముందు ఒక రాయాలంటున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల మెదడులోని ఒత్తిడి తగ్గి, రాత్రి ప్రశాంతంగా నిద్ర పడుతుందని చెబుతున్నారు. మరుసటి రోజు ఉదయం ఏం చేయాలనే స్పష్టత ఉంటుందని సూచిస్తున్నారు

# జుట్టు ఎక్కువగా రాలిపోతోందా - ఈ ఆయుర్వేద చిట్కాలు మేలు చేస్తాయట!



కేవలం అనారోగ్య సమస్యలకు పరిష్కారాలు మాత్రమే కాదు, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలనే విషయాన్ని కూలంకశంగా పేర్కొంది ఆయుర్వేద శాస్త్రం. కేవలం ఆరోగ్య పరంగా మాత్రమే కాదు జుట్టు సమస్యలకు ఆయుర్వేదంలో చికిత్సలు ఉన్నాయి. ఈ క్రమంలోనే జుట్టు రాలడం తగ్గి, ఒత్తుగా, పొడవుగా పెరగడానికి ఉపయోగపడే కొన్ని ముఖ్యమైన ఆయుర్వేద చిట్కాలు గురించి ఇప్పుడు తెలుసుకుందాం!నూనెతో మసాజ్ : క్రమం తప్పకుండా తలను నూనెతో మసాజ్ చేయడం అనేది ఆయుర్వేదంలో అత్యంత ఉత్తమమైన అలవాటు. దీని వల్ల జుట్టుకే కాకుండా మొత్తం శరీరానికి, మనస్సుకు ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు చేకూరుతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొబ్బరి, నువ్వులు లేదా బాదం నూనెతో మసాజ్ చేయడం వల్ల తలలో రక్త ప్రసరణ మెరుగవుతుందని చెబుతున్నారు. ఫలితంగా, కుదుళ్లకు అవసరమైన పోషకాలు అంది, జుట్టు రాలడం తగ్గిపోతుందని పేర్కొంటున్నారు. అలాగే, జుట్టు పొడిబారడం, చిట్లిపోవడం లాంటి సమస్యలు తగ్గుతాయని తెలియజేస్తున్నారు. కొబ్బరి నూనె వెంట్రుకలపై ఒక రక్షణ పొరను ఏర్పరిచి, క్యూటికల్ (వెంట్రుక పైపొర)ను మూసివేయడం ద్వారా హెర్బల్ హెయిర్ రిన్స్ : తలస్నానానికి శీకాకాయ్, కుంకుడుకాయలు, ఉసిరికాయ వంటి సహజ పదార్థాలను ఉపయోగించడం వల్ల స్కాల్ప్ ఆరోగ్యంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇవి స్కాల్ప్ జూఎ స్థాయిని సమతుల్యం చేయడానికి, చుండ్రును నియంత్రించడానికి సహాయపడతాయని అంటున్నారు. అంతేకాదు, కురులను సహజంగా మృదువుగా, ఆరోగ్యంగా ఉంచుతాయట.సమతులాహారం, నీరు : విటమిన్లు, ఖనిజాలు, ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడంతో పాటు తగినంత నీరు తాగడం వల్ల జుట్టుకు లోపలి నుంచి పోషణ అందుతుందని నిపుణులు చెబుతున్నారు. గింజలు, విత్తనాలు, ఆకుకూరలు, పండ్ల వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల జుట్టు దృఢంగా ఉంటుందని అంటున్నారు. అలాగే, చిన్నవయసులోనే జుట్టు తెల్లబడకుండా ఉంటుందని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల జుట్టు మందం, స్థితిస్థాపకతకు తోడ్పడుతుందని వివరిస్తున్నారు.డ్రైయర్ వద్దు : హీట్ స్టైలింగ్ పరికరాలు జుట్టును తాత్కాలికంగా అందంగా మార్చినప్పటికీ, తీవ్రచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, మైన వేడివల్ల జుట్టులోని సహజ తేమ, కెరాటిన్ ప్రొటీన్ దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల జుట్టు పొడిబారడం, చిట్లిపోవడం, విపరీతంగా రాలిపోతుందని హెచ్చరిస్తున్నారు. అందుకే, తలస్నానం చేసిన తర్వాత జుట్టును ఫ్యాన్‌చెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, ? గాలికే ఆరనివ్వాలని సూచిస్తున్నారు. హెయిర్ డ్రయర్ వాడడం హెయిర్ స్టైల్స్ : జుట్టును బిగుతుగా లాగి వివిధ హెయిర్? స్టైల్స్ వేసుకోవడం వల్ల కుదుళ్లు బలహీనపడతాయ ట. దీంతో జుట్టు ఎక్కువగా రాలిపోయే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. అందుకే, ఇంట్లో ఉన్నప్పుడు లేదా రాత్రి పడుకునే ముందు జుట్టును లూజ్?గా జడ వేసుకోవడం చాలా మంచిదని అంటున్నారు. ఇది జుట్టు చిక్కుబడకుండా, రాలిపోకుండా చేస్తుందని తెలియజేస్తున్నారు.తగినంత నిద్ర, ఒత్తిడి నిర్వహణ : నిద్ర, మానసిక ప్రశాంతత అనేవి కేవలం ఆరోగ్యానికే కాదు, ఒత్తుగా పెరిగే జుట్టుకు కూడా అత్యంత ముఖ్యమంటున్నారు నిపుణులు . మానసిక ఒత్తిడి పెరిగినప్పుడు శరీరంలో కార్టిసాల్ స్థాయిలు పెరుగుతాయట. ఇవి జుట్టు కుదుళ్లను బలహీనపరచడం, జుట్టు రాలడానికి, తెల్లబడటానికి కారణమవుతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, లోతైన శ్వాస వంటి పద్ధతులు ఒత్తిడి వల్ల జుట్టు రాలిపోవడాన్ని తగ్గిస్తాయని సూచిస్తున్నారు. అలాగే, సాధారణ ఆరోగ్యాన్ని మెరుగుపరుసాయని సలహా ఇస్తున్నారు.సూర్యరశ్మి నుంచి రక్షణ : సూర్యుడి నుంచి చ్చే అతినీలలోహిత కిరణాలు జుట్టులోచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, ని కెరాటిన్ ప్రొటీన్?ను దెబ్బతీస్తాయంటున్నారు నిపుణులు. దీంతో జుట్టు పొడిబారడం, రంగు మారిపోవడం, చిట్లిపోతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో జుట్టుకు నూనెను రాసుకోవడం, టోపీలు లేదా స్కార్ఫ్?లు ధరించడం వల్ల కురులకు యూవీ కిరణాల నుంచి రక్షణ లభిస్తుందని సూచిస్తున్నారు. తద్వారా జుట్టు రంగు మారకుండా ఉంటుందని ఎచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, లహా ఇస్తున్నారు.చీుజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## 100 మీటర్లు 10.14 సెకన్లలో.. తొలి భారతీయుడిగా అనిమేశ్ రికార్డు..!




భారత ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో ఆశాకిరణంగా అవతరించిన అనిమేశ్ కుజుర్ (Animesh Kujur) మరోసారి వార్తల్లో నిలిచాడు. ఇండియన్ ఉసేన్ బోల్ట్‌గా పేరొందిన ఈ కుర్రాడు విదేశీ గడ్డపై 10.14 సెకన్లలోనే 100 మీటర్ల పరుగును పూర్తి చేశాడు. జర్మనీ వేదికగా జరిగిన పుమా ఫాస్ట్ ఆర్ఫ్ లెగ్స్ 2026 మీట్‌లో సత్తా చాటిన అనిమేశ్ భారత్ అవతల ఇంత వేగంతో వంద మీటర్లు పరుగెత్తిన తొలి అథ్లెట్‌గా రికార్డు నెలకొల్పాడు.ట్రాక్ మీద బుల్లెట్ వేగంతో దౌడు తీస్తూ జాతీయ స్థాయిలో రికార్డులు బద్ధలు కొడుతున్న అనిమేశ్ కుజుర్ మళ్లీ మెరిశాడు. టోక్యోలో జరుగబోయే వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిక్స్ మీద గురి పెట్టిన అతడు పుమా పాస్ట్ ఆర్ఫ్ లెగ్స్ 2006 మీట్‌లో చిరుతలా పరుగుతీశాడు. 10.14 సెకన్లలోనే 100 మీటర్ల పరుగును పూర్తి చేసి ఔరా అనిపించాడు. తొలుత 10.19 సెకన్లకు పరిమితమైన అనిమేశ్ ఫైనల్లో తన వేగాన్ని మరింత మెరుగుపరుచుకున్నాడు. అయితే.. అత్యంత వేగంగా 100 మీటర్ల పరుగుతో రికార్డు సాధించిన గురిందెర్వీర్ సింగ్(10.09 సెకన్లు)ను మాత్రం అందుకోలేకపోయాడీ రన్నర్.

# క్రాంతికి మూడు వికెట్లు.. పోరాడుతున్న ఇంగ్లండ్ కెప్టెన్..!

లార్డ్స్ టెస్టులో భారత జట్టు పట్టుబిగిస్తోంది. తొలిరోజే ఆలౌటైన టీమిండియా.. రెండో రోజు ఇంగ్లండ్‌ను వణికించింది. మొదటి సెషన్‌లోనే పేసర్ క్రాంతి గౌడ్(3-25) వికెట్ల వేట కొనసాగించగా.. ఆతిథ్య జట్టు బెంబేలెత్తిపోయింది. మరో ఎండ్‌లో సయాలీ సత్ఘరే(1-36), స్నేహ్ రాణా(1-35) రెచ్చిపోగా సగం మంది పెవిలియన్ చేరారు. అర్ధ శతకం బాదిన అమీ జోన్స్ (52) వెనుదిరిగినా.. పట్టువదలకుండా క్రీజునంటుకున్న కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్(39 నాటౌట్) పోరాడుతోంది. లంచ్ సమయానికి ఇంగ్లండ్ 150 కూడా కొట్టలేకపోయింది.స్వదేశంలో చెలరేగాలనుకున్న ఇంగ్లండ్ బ్యాటర్లకు భారత పేసర్లు చుక్కలు చూపిస్తున్నారు. లార్డ్స్ టెస్టులో క్రాంతి గౌడ్(3-25) నిప్పులు చెరగడంతో తొలి రోజే ఓపెనర్ టమ్మీ బ్యూమంట్(2)ను కోల్పోయిన ఆతిథ్య జట్టు.. రెండో రోజు తొలి సెషన్‌లోనూ మరో రెండు వికెట్లు నష్టపోయింది. ఓపెనర్ మియా బౌచిర్(23)ను పెవిలియన్ చేర్చిన స్పీడ్‌స్టర్.. బౌండరీలతో చెలరేగుతున్న అలిసే క్యాప్సే(9)ను స్వింగ్‌తో వెనక్కి పంపింది.



## మెస్సీకి 'పెనాల్టీ' షాక్ ఇస్తారా.. అర్జెంటీనా మేనేజర్ సమాధానమిదే..!



ఫిఫా వరల్డ్‌కప్‌లో నాకౌట్‌కు దూసుకెళ్లిన అర్జెంటీనా క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌కు వేళైంది. కొలంబియాకు చెక్ పెట్టిన స్విట్జర్లాండ్‌ను లియోనల్ మెస్సీ సేన ఢీకొట్టనుంది. కీలకమైన మ్యాచ్ కావడంతో ఏ చిన్న పొరపాటు చేయొద్దని ఇరుజట్లు భావిస్తున్నాయి. అయితే.. ఫామ్‌లో ఉన్న మెస్సీ పెనాల్టీలను గోల్‌గా మలచలేకపోవడం డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాను వేధిస్తోంది. ఈ నేపథ్యంలో స్విస్ మ్యాచ్‌కు ముందు అర్జెంటీనా మేనేజర్ లియోనల్ స్కలోని మీడియాతో మాట్లాడుతూ పెనాల్టీ అవకాశం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో ఆడుతున్న అర్జెంటీనాకు నాకౌట్‌లో సవాళ్లు ఎదురవుతున్నాయి. కార్పో వెర్డే, ఈజిప్ట్ చేతిలో అతికష్టమ్మీద గట్టెక్కిన మెస్సీ సేన.. క్వార్టర్ ఫైనల్లో స్విట్జర్లాండ్‌తో అమీతుమీకి సిద్ధమైంది. ఆదివారం ఉదయం 6 గంటలకు మ్యాచ్ ఉన్నందున మేనేజర్ లియోనల్ స్కలోని మీడియాతో మాట్లాడాడు. ఈ ఎడిషన్‌లో రెండు పెనాల్టీలను గోల్ పోస్ట్‌లోకి పంపని మెస్సీకి మరో అవకాశం ఇస్తారా లేదా అనే ప్రశ్నకు అతడు అవును అనిగానీ, కాదు అనిగానీ చెప్పలేదు.

## వింబుల్డన్‌కు క్రికెట్ కళ.. రాయల్ బాక్స్‌లో గిల్, సచిన్..!



ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న వింబుల్డన్ టోర్నీకి క్రికెట్ కళొచ్చింది. టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ గ్యాలరీలో సచిన్ టెండూల్కర్, వెస్టిండీస్ లెజెండ్ బ్రియాన్ లారా, భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తళుక్కుమన్నారు. రాయల్ బాక్స్‌లో రాయల్ లుక్‌తో గిల్ ప్రత్యేక ఆకర్షణగా నిలవగా.. సతీమణి అంజలి సమేతంగా సచిన్ హాజరయ్యాడు. విరామంలో వీరితో టెన్నిస్ గ్రేట్ రోజర్ ఫెదరర్ కలవడంతో కెమెరా కళ్లన్నీ వీరివైపే తిరిగాయి.వన్డే సిరీస్‌కు ముందే ఇంగ్లండ్ చేరుకున్న భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బిజీగా గడుపుతున్నాడు. పాప్ సింగర్లను కలిసి.. మెర్సిడెజ్ బెంజ్ గ్యారేజ్‌లో ఫార్ములా వన్ రేసర్ ఆంటినెల్లాతో కలిసి కారిడార్ క్రికెట్ ఆడిన గిల్ ఈసారి వింబుల్డన్‌లో మెరిశాడు. భారత దిగ్గజం సచిన్ టెండూల్కర్ సతీసమేతంగా మ్యాచ్ చూసేందుకు రాగా.. రాయల్ బాక్స్‌లో వారి పక్కనే కూర్చున్నాడు టీమిండియా కెప్టెన్. మ్యాచ్ చూసేందుకు వచ్చిన వెస్టిండీస్ వెటరన్ బ్రియాన్ లారా, టెన్నిస్ లెజెండ్ రోజర్ ఫెదరర్‌తో కాసేపు ముచ్చటించాడు గిల్. జకోవిచ్, సినర్ మధ్య జరిగిన సెమీఫైనల్ మ్యాచ్ వీక్షించారు వీరంతా.

## నేడు ఐదో టీ20.. సంజూ శాంసన్‌కు ఛాన్స్

హైదరాబాద్ : ఇంగ్లండ్‌తో ఐదో టీ20 మ్యాచ్ కోసం టీమిండియా సిద్ధమైంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే మూడు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైన భారత్, కనీసం ఈ మ్యాచ్‌నైనా గెలిచి క్లీన్ స్వీప్ కాకుండా గౌరవాన్ని కాపాడుకోవాలని భావిస్తోంది. జోఫ్రా ఆర్చర్, సామ్ కరన్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో భారత బ్యాటర్లు ఇబ్బంది పడుతున్నారు. అయితే ఫామ్‌లో లేని తిలక్ వర్మ స్థానంలో సంజూ శాంసన్‌కు అవకాశం ఇవ్వాలని అభిమానులు కోరుతున్నారు. బ్యాటింగ్ ఆర్డర్ దెబ్బతింటుందని హెడ్ కోచ్ గంభీర్ భావిస్తున్నాడు. మరి ఛాన్స్ ఇస్తారా లేదా చూడాలి.




# స్మృతి మంధాన అరుదైన ఘనత




హైదరాబాద్: భారత మహిళల క్రికెట్ జట్టు స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఇంగ్లాండ్‌తో లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఏకైక మహిళల టెస్టు తొలి రోజున ఆమె తన కెరీర్‌లో 300వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడింది. దీంతో భారత్ తరఫున 300 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన అతి పిన్న వయస్కురాలైన మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. 29 సంవత్సరాల 357 రోజుల వయస్సులో ఈ మైలురాయిని అందుకుంది.స్మృతి మంధాన అంతర్జాతీయ కెరీర్ 2013 ఏప్రిల్ 5న బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌తో ప్రారంభమైంది. అప్పటి నుంచి మూడు ఫార్మాట్లలోనూ నిలకడగా రాణిస్తూ భారత మహిళల క్రికెట్‌లో అత్యంత విజయవంతమైన బ్యాటర్లలో ఒకరిగా గుర్తింపు పొందింది. ఇప్పటివరకు టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 4,538 పరుగులు, వన్డేల్లో 5,411 పరుగులు చేసింది. టెస్టు క్రికెట్‌లో తొమ్మిది మ్యాచ్‌ల్లో 718 పరుగులు నమోదు చేసిన ఆమె రెండు సెంచరీలు, నాలుగు అర్ధశతకాలు సాధించింది. లార్డ్స్ టెస్టులో చేసిన పరుగులతో మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, శుభాంగి కులకర్ణిలను అధిగమించి భారత మహిళల తరఫున టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన మూడో బ్యాటర్‌గా నిలిచింది. **భారత్‌కు ఆధిక్యం.. ఇంగ్లాండ్‌కు తొలి షాక్ ...** మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లాండ్ కెప్టెన్ నాట్ సైవర్-బ్రంట్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ఆరంభంలోనే షఫాలీ వర్మ డకౌట్ అయినా, మంధాన బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకుంది. అనంతరం హర్మన్‌ప్రీత్ కౌర్, దీప్తి శర్మ అర్ధశతకాలతో రాణించడంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 285 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్‌కు భారత బౌలర్లు శుభారంభం అందించారు. క్రాంతి గౌడ్ బౌలింగ్‌లో టామీ బ్యూమాంట్ కేవలం రెండు పరుగులకే ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ ఒక వికెట్ నష్టానికి 21 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంకా 264 పరుగుల వెనుకబడి ఉండటంతో రెండో రోజు ఆటపై ఆసక్తి నెలకొంది.

# చెన్నైలో బిగ్‌బాష్ లీగ్



### ఆరంభ మ్యాచ్‌కు చెపాక్ ఆతిథ్యం

### భారత్, ఆసీస్ ప్రధానుల సమక్షంలో ప్రకటన

మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా), భారత్, ఆస్ట్రేలియా ద్వైపాక్షిక క్రికెట్ సంబంధాల్లో అతిపెద్ద అడుగు పడింది. ఇప్పటికే కబడ్డీ, క్రికెట్ లీగ్‌లలో ఎంపిక చేసిన మ్యాచ్‌లను ఆస్ట్రేలియాలో నిర్వహించే ఆలోచనలకు పదునెక్కుతుండగా.. తాజాగా బిగ్‌బాష్ లీగ్ 2026-27 సీజన్ ఆరంభ మ్యాచ్‌ను భారత్‌లో నిర్వహించనున్నారు. భారత ప్రధాని నరెంద్ర మోడి ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది. సెంటర్ ఆఫ్ ఆస్ట్రేలియా-భారత్ రిలేషన్స్ సంస్థ దీనికి ఆర్థికంగా మద్దతు ఇవ్వనుంది. క్రికెట్ ఆస్ట్రేలియా సైతం నిదులు సమకూర్చనుంది. భారత ప్రధాన మోడి, ఆసీస్ ప్రధాని ఆల్బనీస్ సమక్షంలో క్రికెట్ ఆస్ట్రేలియా శుక్రవారం మెల్‌బోర్న్‌లో ఈ ప్రకటన చేసింది. భారత్ సైతం ఐపీఎల్ మ్యాచ్‌లను ఆస్ట్రేలియాలో నిర్వహించే ఆలోచన చేస్తుందని సీఏ ఆశాభావం వ్యక్తం చేసింది.డిసెంబర్ 12న చెన్నైలో ఆరంభ మ్యాచ్ :బిగ్‌బాష్ లీగ్ 2026-27 సీజన్ షెడ్యూల్‌ను ఇంకా ఖరారు చేయలేదు. కానీ భారత్‌లో ఆరంభ మ్యాచ్ ప్రకటన కోసం తొలి మ్యాచ్ తేదిని వెల్లడించారు. డిసెంబర్ 12న ఆరంభ మ్యాచ్ చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరుగనుంది. డిఫెండింగ్ చాంపియన్స్ పెర్త్ స్కార్చర్స్‌తో మెల్‌బోర్న్ రెనెగెడ్స్ తలపడుతుంది. డిసెంబర్ 6న షెఫల్డ్ షీల్డ్ దేశవాళీ టోర్నీ ముగియనుండగా.. ఈ రెండు జట్ల ఆటగాళ్లు నేరుగా చెన్నైకి చేరుకోనున్నారు. చెపాక్‌లో మెల్‌బోర్న్, పెర్త్ జట్ల ఆటగాళ్లు మ్యాచ్ ముంగిట నాలుగు రోజుల పాటు సాధన చేయనున్నారు. బిగ్‌బాష్ లీగ్ మిగతా మ్యాచ్‌లన్నీ ఆస్ట్రేలియాలో జరుగుతాయి. దీంతో ఈ రెండు జట్లకు రెండో మ్యాచ్‌కు కనీసం ఓ పది రోజుల విరామం లభించేలా షెడ్యూల్ రూపొందించనున్నారు. బిగ్‌బాష్ లీగ్‌ను ఐపీఎల్ తరహాలో ప్రయివేటీకరణ చేసేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా ఆలోచన చేస్తుండగా... మెల్‌బోర్న్, పెర్త్ జట్ల యాజమాన్యాలు (రాష్ట్ర క్రికెట్ సంఘాలు) క్రికెట్ విక్టోరియా, వెస్టర్న్ ఆస్ట్రేలియాలు అందుకు సుముఖంగా ఉన్న సంగతి తెలిసిందే. చెన్నైలో ఆడేందుకు పలు క్లబ్‌లు ఆసక్తి చూపించాయని.. ఆరంభ మ్యాచ్‌కు స్టేడియం అభిమానులతో నిండుతుందని సీఏ దీమా వ్యక్తం చేసింది. క్రికెట్ ఆస్ట్రేలియాతో జత కట్టి.. బిగ్‌బాష్ లీగ్ ఆరంభ మ్యాచ్‌కు ఆతిథ్యం అందించటం గౌరవంగా భావిస్తున్నామని తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ (టిఎన్‌సీఏ) ప్రెసిడెంట్ టిజె శ్రీనివాసరాజ్ అన్నారు.

# మురుగన్ నేపథ్యంలో చిత్రాలు

## తెలుగు, తమిళంలో కార్తికేయుడి నేపథ్యంలో సినిమాలు







దక్షిణాది సినీ పరిశ్రమలో దైవిక, పురాణ గాథల నేపథ్యానికి నయా క్రేజ్ మొదలైంది. ఒకప్పుడు పౌరాణిక కథలకు కేరాఫ్ అడ్రస్‌గా కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలు మళ్లీ అదే బాట పట్టినట్లు తెలుస్తున్నాయి. ప్రస్తుతం తమిళ, తెలుగు సినీ రంగాలలో లార్డ్ మురుగన్ (సుబ్రమణ్య స్వామి) కాన్సెప్ట్ ఒకవైపు భారీ ట్రెండ్‌గా మారుతోంది. టాలీవుడ్, కోలీవుడ్ ప్రముఖ దర్శకులు, అగ్ర హీరోలు మురుగన్ బ్యాక్‌డ్రాప్‌లో
ప్రతిష్టాత్మక చిత్రాలను ప్రకటించడం సోషల్ మీడియా వ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ ట్రెండ్‌ను మొదటిగా కోలీవుడ్ హీరో శివకార్తికేయన్ ప్రారంభించాడు అని చెప్పవచ్చు. శివకార్తికేయన్ పుట్టినరోజు పురస్కరించుకుని విడుదలైన ఒక గ్లింప్స్ ఇటీవలే అందరి దృష్టిని ఆకర్షించింది. శివకార్తికేయన్ ప్రధాన పాత్రలో లోకనాయకుడు కమల్ హాసన్ భారీ నిర్మాణంలో, శివకుమార్ మురుగేశన్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'సేయోన్' అనే చిత్రం ఈ మురుగన్ సెంటిమెంట్‌కు పునాది వేసింది. తమిళ ప్రాచీన సంస్కృతి, సాహిత్యంలో కార్తికేయుడిని 'సేయోన్' అని పిలుస్తారు. ఈ చిత్ర గ్లింప్స్‌లో శివకార్తికేయన్ విరుమాండి స్వామి పూనకం వచ్చినట్లుగా, అత్యంత ఊరమాస్ లుక్‌లో పల్లెటూరి జాతర నేపథ్యంలో కనిపించి అభిమానులను అలరించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ యాక్షన్ డ్రామాను అక్టోబర్ లో గ్రాండ్‌గా విడుదల చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ మరియు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఒక భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ అనౌన్స్ అయింది. ఈ చిత్రానికి 'గాడ్ ఆఫ్ వార్' అనే టైటిల్ విస్తృతంగా ప్రచారంలో ఉంది. దీంతో ఈ ప్రాజెక్ట్ కూడా మురుగన్ జీవితంపై రాబోతుండడంతో టాలీవుడ్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు ఈ సినిమా ప్రకటన సమయంలో నిర్మాత నాగవంశీ సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్ తీవ్ర వివాదానికి దారితీసింది. మురుగన్ స్వామి 'ఉత్తరాదిన జన్మించాడు.. దక్షిణాదిన పూజించబడుతున్నాడు' అంటూ ఆయన పేర్కొన్న వ్యాఖ్యలపై తమిళనాడులో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. తమిళులు తమ ప్రాచీన దేవుడైన 'తమిళ్ కడవుల్' (తమిళ దేవుడు) మురుగన్‌ను ఉత్తరాది మూలాలతో ముడిపెట్టడంపై తీవ్రంగా మండిపడ్డారు. ఎన్టీఆర్ సినిమాపై ఈ రకమైన రాజకీయ, ప్రాంతీయ దుమారం రేగుతున్న తరుణంలోనే, ధనుష్ మరియు వెట్రిమారన్ కాంబినేషన్‌లో 'తమిళ్ మురుగన్' ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్‌లో ధనుష్ ఒక భారీ ఏనుగుపై గంభీరంగా కూర్చొని, చేతిలో మురుగన్ స్వామి యొక్క శక్తివంతమైన ఆయుధం 'వేల్' (ఈటె) పట్టుకుని, ఒక భారీ సైన్యం ముందు తమిళ ప్రజలకు, ఆ నేలకూ రక్షకుడిగా కనిపించారు. అయితే ఒకప్పుడు భక్తిరస చిత్రాలుగా వచ్చిన దేవుళ్ల కథలు, ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీలో భారీ బ్జడెట్ యాక్షన్ డ్రామాలుగా, అలాగే ప్రాంతీయ అస్తిత్వానికి ప్రతీకలుగా మారుతున్నాయి.

# అఖిల్‌కు హిట్ ఇమ్మని శ్రీవారిని కోరుకున్నా

## లెనిన్ సక్సెస్ మీట్‌లో నాగార్జున




తిరుమల శ్రీవారి దర్శనానికి ఎప్పుడెళ్లినా తాను ఏం కోరుకోనని.. కానీ, ఇటీవల వెళ్లినప్పుడు మాత్రం అఖిల్‌కు మంచి హిట్ ఇవ్వమని కోరుకున్నట్లు నాగార్జున తెలిపారు. అఖిల్ హీరోగా మురళీ కిషోర్ అబ్బూరి తెరకెక్కించిన 'లెనిన్' తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నాగార్జున మాట్లాడుతూ.. అఖిల్‌కు విజయాన్ని ఇవ్వాలనే ఏకైక లక్ష్యంతో టీమ్ అంతా కలిసి కట్టుగా వర్క్ చేసిందన్నారు. సినిమాకు అడగ్గానే వాయిస్ ఓవర్ ఇచ్చిన మా పెద్దబ్బాయ్ తారక్‌కు ధన్యవాదాలు. సరిగ్గా ఏడాది క్రితం 'తండేల్' సక్సెస్‌మీట్‌కు వచ్చాను. ఇప్పుడు 'లెనిన్' ఈవెంట్.. నాగచైతన్య, అఖిల్ ఇద్దరూ నాకు రెండు కళ్లు. 'లెనిన్' దర్శకుడు మురళీ కిషోర్, ఎడిటర్ నవీన్ ఇద్దరూ పనిరాక్షసులు. భాగ్యశ్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. ఈ చిత్రాన్ని అంగీకరించినందుకు ఆ అమ్మాయికి థాంక్స్ చెప్పాలి. సినిమా విడుదలకు ముందు రోజు రాత్రి భాగ్యశ్రీ ఫోన్ చేసి టెన్షన్ పడింది. తాను ఎంతో కష్టపడుతున్నాననీ కానీ, సరైన గుర్తింపు రావట్లేదని బాధపడింది. 'కష్టానికి తగిన ప్రతిఫలం కచ్చితంగా వస్తుందని చెప్పా. అదే నిజమైంది. ఈ సినిమా విజయంలో నాగవంశీ ముఖ్యపాత్ర పోషించారని టీమ్‌కు థాంక్స్ చెప్పారు. ఇక అఖిల్ గురించి మాట్లాడుతూ.. ఏది అనుకున్నా దాన్ని కచ్చితంగా సాధించాలనే తపన చిన్నప్పటి నుంచి ఉంది. ఎంతో ఎనర్జిటిక్‌గా ఉంటాడు. ఇప్పటి వరకూ ప్రతి సినిమాకు వందశాతం న్యాయం చేశాడు. కానీ, హిట్ కొట్టలేకపోయాడు. 'లెనిన్'తో సరైన హిట్ పడింది. ఈ సినిమాకు ముందు ఒక ప్రమాదంలో అఖిల్ చేతికి దెబ్బతగిలింది. చాలా రోజులు చేయి పనిచేయలేదు. మళ్లీ మాములుగా వస్తుందా లేదా అని అందరం టెన్షన్ పడ్డాం. ఆ సమయంలో అఖిల్‌లో చాలా మార్పు వచ్చింది. దేని గురించైనా నిదానంగా ఆలోచించడం నేర్చుకున్నాడు. అదే సమయంలో పెళ్లి అయింది. వాడికంటూ ఓ తోడు వచ్చింది. గుడ్ టైం ప్రారంభమైందనిపించిందని చెప్పారు. అక్కినేని అభిమానులకు నాగార్జున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భాగ్యశ్రీ ..భావోద్వేగం

'లెనిన్'లో అఖిల్‌కు జోడీగా భారతి పాత్రలో నటించి ఆకట్టుకున్నారు నటి భాగ్యశ్రీ బోర్సే. ఈ సినిమా కోసం టీమ్ ఎంతో కష్టపడిందని ఆమె తెలిపారు. తాజాగా ఈ చిత్రం సక్సెస్‌మీట్‌లో భాగ్యశ్రీ మాట్లాడుతూ.. తన అభిమానులు తనను నిరంతరం ప్రోత్సహిస్తూనే ఉన్నారని ఈ చిత్రబృందంతో పాటు వాళ్లందరి వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. హైదరాబాద్ తనకు కర్మభూమి అని చెప్పారు.

# ఓ సుకుమారి ట్రైలర్ విడుదల

'మసూద', 'పరేషాన్' చిత్రాలతో వైవిధ్యమైన నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న తిరువీర్, టాలెంటెడ్ బ్యూటీ ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ 'ఓ సుకుమారి'. భరత్ దర్శన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫీల్ గుడ్ మ్యూజికల్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అధికారిక ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఒక అందమైన గ్రామీణ నేపథ్యంలో సాగే స్వచ్ఛమైన ప్రేమకథ, ఆ తర్వాత వారి జీవితాల్లో వచ్చే మలుపుల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. తిరువీర్ తన మార్క్ సహజ నటనతో ఆకట్టుకోగా, ఐశ్వర్య రాజేష్ మరోసారి నటన ప్రాధాన్యమున్న పాత్రలో మెరిశారు. భరత్ మంచిరాజు అందించిన స్వరాలు, నేపథ్య సంగీతం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. సున్నితమైన భావోద్వేగాలు, చక్కటి వినోదంతో



# షూటింగ్ లో గాయపడ్డ రాశి ఖన్నా

బిజీ కథానాయిక రాశి ఖన్నా షూటింగ్ సెట్‌లో గాయపడ్డారు. ప్రస్తుతం టాలీవుడ్ కంటే తమిళ్, హిందీ ప్రాజెక్టులపైనే ఎక్కువగా ఫోకస్ పెట్టిన ఈ బ్యూటీ.. బాలీవుడ్‌లో అక్షయ్ కుమార్, విద్యా బాలన్ ప్రధాన పాత్రల్లో అనీస్ బజ్మీ తెరకెక్కిస్తున్న ఓ భారీ చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఒక కీలకమైన యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్న సమయంలో రాశి ఖన్నాకు గాయాలయ్యాయి. ఈ విషయాన్ని ఆమె స్వయంగా సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. యాక్షన్ సీన్స్ చేస్తున్నప్పుడు దెబ్బలు తగిలినప్పటికీ, రాశి ఖన్నా ఎక్కడా బ్రేక్ తీసుకోలేదు. తన వల్ల షూటింగ్‌కు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో గాయంతోనే ఆ షెడ్యూల్‌ను పూర్తి చేశారు. ఒక ఫీమేల్ యాక్టరై ఉండి కూడా డూప్ లేకుండా క్లిష్టమైన స్టంట్స్ చేయడం, గాయపడినా వెనకడుగు వేయకపోవడంతో ఆమె అంకితభావాన్ని చూసి నెటిజన్లు, అభిమానులు సెల్యూట్ చేస్తున్నారు.ఇక తెలుగు సినిమాల విషయానికి వస్తే.. రాశి ఖన్నా ఇటీవల నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మ్యాజిక్ చేయలేకపోయింది. కమర్షియల్‌గా ఈ సినిమా నిరాశపరచడంతో పాటు, ఇందులో ఆమె పోషించిన క్యారెక్టర్‌కు కూడా పెద్దగా స్కోప్ లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం ఈమె ఆశలన్నీ బాలీవుడ్ ప్రాజెక్టులపైనే ఉన్నాయి.






# 'తక్షకుడు' షూటింగ్ పూర్తి చేసిన ఆనంద్ దేవరకొండ..

ఆనంద్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న 'తక్షకుడు' సినిమా షూటింగ్ పూర్తైంది. ఈ విషయాన్ని ఆయన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు. నటుడిగా తనకు అత్యంత సంతృప్తినిచ్చిన చిత్రాల్లో ఇదొకటని చెప్పారు. 'మిడిల్ క్లాస్ మెలోడీస్' తర్వాత దర్శకుడు వినోద్ అనంతోజుతో మళ్లీ పని చేయడం ఆనందంగా ఉందన్నారు. కథను, నటుడిని విభిన్నంగా చూసే దర్శకుడు ఆయన అని ప్రశంసించారు. తెలుగు ఫోక్‌లోర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ అంధుడి పాత్రలో కనిపించనున్నారు. గ్రామస్థుల మరణాలకు కారణమైన వారిపై తన పెంపుడు కుక్కతో కలిసి ప్రతీకారం తీర్చుకునే వ్యక్తిగా నటిస్తున్నారు. ఈ పాత్ర తనకు సవాల్‌గా అనిపించిందని, అదే సమయంలో ఎంతో ఆసక్తికరంగా కూడా ఉందని తెలిపారు. లుక్ టెస్ట్ స్కెచ్‌లు, షూటింగ్ సమయంలో తీసిన ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు.సినిమాలో తనతో కలిసి నటించిన 'బెర్లిన్' అనే కుక్కతో మంచి అనుబంధం ఏర్పడిందని ఆనంద్ తెలిపారు. దర్శకుడు భావోద్వేగాలకు తగ్గట్టుగా సహజమైన యాక్షన్ చేయించారని వెల్లడించారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిందని, త్వరలో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలయ్యే 'తక్షకుడు' ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 24న రామాయణ ట్రైలర్ విడుదల




భారతీయ చిత్ర పరిశ్రమ చరిత్రలోనే భారీ స్థాయిలో తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ'. విడుదలకు ముందే ఈ సినిమాపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఇదీ ఒకటి. ఈ మూవీలో రాముడిగా బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. తాజాగా చిత్రబృందం ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని ప్రకటించింది. జులై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ఇన్‌స్టా వేదికగా వెల్లడించింది. కొన్ని వేల సంవత్సరాలుగా ధర్మం, మర్యాద, ధైర్యం, కరుణ అనే ఆదర్శాలతో 'రామాయణం' ఎన్నో తరాలకు స్ఫూర్తినిచ్చింది. మన నాగరికతకు అద్దం పట్టే ఈ గొప్ప ఇతిహాసాన్ని ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేయబోతున్నాం అని ఇన్‌స్టాలో చిత్రబృందం పోస్ట్ చేసింది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవితో పాటు పలువురు అగ్ర తారలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తీస్తున్నట్లు నిర్మాత నమిత్ మల్హోత్రా తెలిపారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com